సంపుటము - III
నెం. 1

2 ఏప్రిల్, 1998
గురువారము,
(శక సం. 1920,
చైత్రం - 12)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయసూచిక

పేజి. నెం.

| | | |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమము: వాయిదా తీర్మానముల అనుమతి గురించి. | 1 |
| 2. | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు. | 2 |
| 3. | సభా కార్యక్రమము. | 28 |
| 4. | జీరో అవర్. | 47 |
| 5. | సాంఘిక సంక్షేమ శాఖమంత్రి స్టేట్‌మెంటు: రాష్ట్రంలో 1998 ఇంటర్‌మీడియేట్ పరీక్షల నిర్వహణ గురించి. | 63 |
| 6. | ముఖ్యమంత్రి స్టేట్‌మెంటు: నీటిపారుదల సంఘాల పని తీరుపై | 74 |
| 7. | ప్రకటన: లేబర్ పద్దుల చర్చ గురించి. | 94 |
| 8. | సభా సమక్షములో పెట్టిన పత్రములు. | 95 |

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే
శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1998.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | |
|---|---|
| సభాపతి | : శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉపసభాపతి | : శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : శ్రీ పి. చంద్రశేఖర్ |
| | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| | శ్రీ కర్రా సుబ్బారెడ్డి |
| | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : శ్రీ సి. వెంకటేశన్ |
| కార్యదర్శి | : శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| సంయుక్త కార్యదర్శులు | : శ్రీ బి.వి. శర్మ |
| | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |
| ఉప కార్యదర్శులు | : శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | శ్రీ అహమద్ అతావుల్లా |
| | శ్రీమతి టి. అంజనీబాయి |
| | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | శ్రీ ఖాజామొయినుద్దీన్ |
| | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | శ్రీ షైకూర్ రెహమాన్ అన్సారి |
| సహాయ కార్యదర్శులు | : శ్రీ ఆర్. అంజయ్య |
| | శ్రీ సయ్యద్ అహమద్ |
| | శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| | శ్రీమతి వి. జయకుమారి |
| | శ్రీమతి ఇందిరాగాంధి |
| | శ్రీ పి. కాశిరాజు |
| | శ్రీ కె. హరినారాయణరావు |
| | శ్రీ పి. వెంకటరామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(పదమూడవ సమావేశము : పదమూడవ రోజు)

---

గురువారం, ఏప్రిల్ 2, 1998.

---

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

### సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల అనుమతి గురించి

Smt. N. Lakshmi Parvathi:- Sir,....

(Interruptions)

Mr. Speaker:- I have received three adjournment motions. The adjournment motion given notice of by Smt. N. Lakshmi-parvathi, sri H. Appaiah Dora and Sri T.S.L. Naickar with regard to the molestation of a Girijan girl in Cuddapah district wherein Sarpanch and the police are trying to suppress the case, has been disallowed. The members may come in another form.

The second adjourment motion given notice of by Sri P. Janardhan Reddy, Sri M. Kodanda Reddy, Sri Gade Venkat Reddy, Sri Kanna Lakshminarayana, Dr. D.L. Ravindra Reddy, Sri D.S. Redya Nayak, Sri K.R. Suresh Reddy, Sri D. Nagender, Sri K. Ram Bhupal Reddy, Sri J.C. Diwakar Reddy, Sri Somepalli Sambaiah, Sri C.K. Jayachandra Reddy, Sri M.Sikhamani, Sri T. Jeevan Reddy, Sri N. Venkata Rama Raju, Sri Gudibandi Venkat Reddy, Sri N. Varadarajulu Reddy, Sri K. Yanadi Reddy, Sri R. Damodar Reddy, Sri Devineni Rajasekhar, Sri G. Muddu Krishnama Naidu, Sri Gade Lingappa, Sri M. Narsimhulu, Sri Kothakota Prakasha Reddy, Dr. P.V. Ranga Rao, Sri E. Prathapa Reddy and Sri M. Sashidhar Reddy with regard to harassment of the students appearing for Intermediate Examination in the State in the issue of hall tickets and allotment of examination

centres, has been disallowed. If the members want to do so, they may raise it in Zero Hour, or they may come in another form.

The third adjournment motion given notice of by Sri P. Nageswara Rao, Sri K. Subba Raju, Sri Ch. Rajeswara Rao, Sri Vanka Satyanarayana, Sri K. Ramakrishna, Sri Ch.Vittal Reddy, Sri D. China Mallaiah, Sri M. Anjaneyulu, Sri G. Demudu, Sri G. Yadagiri Reddy anα Sri U. Narayana Rao with regard to the cutting of forest plants in hundreds of acres of land in Rangapuram of Krishna district and its illegal transportation with the conniivance of forest officials, has been disallowed The members may come in another form.

(Interruptions)

If you want I will ask the Government to say something after the Question Hour. I will permit you. Please take your seats.

(Interruptions)

Finance Minister, be prepared so far as the Intermediate examinations are concerned. After Question Hour you may have to say something on that.

Sri P. Ashok Gajapathi Raju:- Yes, Sir.

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### మార్కెట్‌లో ఆటోమెటిక్ తూనిక యంత్రాలను ప్రవేశపెట్టుట

131-

*7001-సర్వశ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి), పి. సారయ్య (పర్కాల్), కె. సుబ్బరాజు (విజయవాడ), వి. నారాయణ రావు (మునుగోడ్), ఎం. ఆంజనేయులు (పెందుర్తి), వి. అబ్బయ్య (ఇల్లందు):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు మార్కెట్‌లోని అన్ని సరుకుల వ్యాపారస్థులు, చౌకధరల దుకాణదారులు పెద్దఎత్తున తక్కువగా తూకాలు వేయుటకు పాల్పడుతున్న విషయం వాస్తవమేనా

(ఆ) దీన్ని నిరోధించుటకు ఆటోమెటిక్ తూనిక యంత్రాలను ప్రవేశపెట్టుటకు ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఇ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలు ఏవి?

ముఖ్యమంత్రిగారి తరఫున వైద్య, ఆరోగ్య శాఖమంత్రి (డా. ఎన్. జనార్ధన్‌రెడ్డి):– (అ) లేదండీ.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ డి. చిన మల్లయ్య (ఇందుర్తి):– అధ్యక్షా, ఈ ఆన్సర్స్ విన్న తరువాత పేద ప్రజలం మీద జరుగుతున్న దోపిడీపై ప్రభుత్వానికి ఏ విధంగా అవగాహన ఉందో తెలుస్తుంది మంత్రిగారు లేదండీ, కాదండీ అని సమాధానాలు ఇచ్చారు. అధ్యక్షా, పోనీ ప్రశ్న వేసిన తరువాతనైనా స్పందించారా అంటే అదీ లేదు. తూనికలు, కొలతల శాఖ నిర్వహిస్తున్న పని గురించి సర్వవిదితమే. హైదరాబాదు సిటీలోనే కాదు మొత్తం ఆంధ్రప్రదేశ్‌లోనే వ్యాపారస్థులు ఎక్కువ ధరలు వసూలు చేస్తూ ప్రజలకు తక్కువ తూనికలు, కొలతలతో సప్లయ్ చేసే విధానం కొనసాగుతోంది. దానిని అరికట్టడానికి సరియైన యంత్రాంగం కూడా మన దగ్గర లేదు. బియ్యం, పప్పులు లాంటి ధాన్యాలే కాదు, ఆలుగడ్డలు, ఉల్లిగడ్డలు, ఎల్లిగడ్డలు లాంటి కూరగాయలే కాదు చివరికి చిత్తు కాగితాల తూనికలలో కూడా దోపిడీకి గురవుతున్నారంటే ప్రజలు ఏమనుకుంటారు? వీటిని అరికట్టడానికి సరియైన యంత్రాంగం లేదు. నిర్లిప్తంగా వ్యవహరిస్తున్న తూనికలు, కొలతల శాఖ మీద సరియైన చర్యలు తీసుకోవడం లేదు. కాబట్టి దీనిని పరిశీలన చేసి ప్రజలు దోపిడీకి గురి కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, హైదరాబాదు సిటీకి సంబంధించి షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్లను రెగ్యులర్‌గా చెక్ చేయడం జరుగుతోంది. రాష్ట్రంలో దాదాపు 146 మంది ఇన్‌స్పెక్టింగ్ స్టాఫ్ పనిచేస్తున్నారు. సిటీలో కూడా ఫెయిర్ ప్రయిస్ షాప్స్ గాని ఇతరత్రా గాని 27 వేల షాప్స్ ఉన్నాయి. వాటిని కూడా రెగ్యులర్‌గా చెక్ చేయడం జరుగుతోంది. ఈ సంవత్సరం మెజర్స్‌ను వెరిఫై చేసిన సంఖ్య 3,69,300., వెయింగ్ మెషీన్లను వెరిఫై చేసిన సంఖ్య 1,26,725. పెట్రోల్ పంపులు వెరిఫై చేసిన సంఖ్య 515., ఇన్‌స్ట్రుమెంట్స్ వెరిఫై చేసిన సంఖ్య 1,06,918., మెజరింగ్ ఇన్‌స్ట్రుమెంట్స్ వెరిఫై చేసిన సంఖ్య 14,005. ఈ విధంగా ఇక్కడున్న అన్ని షాప్స్ రెగ్యులర్‌గా చెక్ చేయడం జరుగు తోంది. చాల కేసులు కూడా బుక్ చేయం జరిగింది. రాష్ట్రంలో రూ. 6.58 కోట్లు పెనాల్టీగా వసూలు చేయడం జరిగింది.

9·10 ఉ· శ్రీ కె· సుబ్బరాజు (విజయవాడ–పశ్చిమ):– అధ్యక్షా, ఈ ప్రశ్నకు యిచ్చినటు వంటి సమాధానం చూస్తుంటే, ఈ రోజు ప్రాక్టికల్‌గా రాష్ట్ర వ్యాప్తంగా వున్నటు వంటి లక్షలాది మంది వినియోగదారులు ప్రత్యక్షంగా ఈ అక్రమ కొలతల కారణంగా నష్టపోతున్నారనే మాట వాస్తవం కాదని చెప్పడం సర్యైనది కాదు, అది అవాస్తవం· జరుగు తున్నటువంటి అక్రమ కొలతల పద్ధతిని నివారించడం కోసం ఆటోమేటిక్ యంత్రాలను పెట్టే అవకాశం ఏమయినా వుందా? ఈ విధంగా పెడితే కొంత మేరకు వినియోగదారులు దోపిడీకి గురికాకుండా వుండే అవకాశం వుంటుంది· ఈ నిత్యావసర వస్తువులే కాకుండా, కిరోసిన్‌కు సంబంధించి కూడా దాదాపు పావు లీటరు వరకు దోపిడీ అవుతోంది· పెట్రోలుకు సంబంధించి తప్పుడు కొలతల కారణంగా వినియోగదారులు పెద్ద ఎత్తున నష్టపోతున్న పరిస్థితి ఈనాడు వున్నది· అయితే ప్రశ్నకు సమాధానం యిస్తూ 'లేదు' అని చెప్పారు· మరోప్రక్క ఎన్నో కేసులను బుక్ చేస్తున్నామని చెబుతున్నారు· ఇది పరస్పర విరుద్ధమయిన పద్ధతిలో వుంది· ఇప్పటికైనా ఖచ్చితమయిన చర్యలు తీసుకొని వినియోగదారులను కాపాడవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను·

శ్రీ ఎన్· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, కిరోసిన్‌కు సంబంధించి యిప్పటివరకు 79 కేసులను బుక్ చేయడం జరిగింది· సాధ్యమయినంతవరకు వున్నటువంటి ఫెయిర్ ప్రైస్ షాప్స్ గాని, ఎస్టాబ్లిష్‌మెంట్స్‌గాని, పెట్రోలు పంపులు గాని రెగ్యులర్‌గా యిన్‌స్పెక్ట్ చేయడం జరుగుతోంది· గౌరవసభ్యులు చెప్పినట్లు స్టాఫ్ తక్కువగా వున్నప్పటికీ, వున్న వారితోటే సర్యైన విధానంలో పని చేయించి రెగ్యులర్‌గా యిన్‌స్పెక్షన్స్‌ను చేయిస్తున్నాము·

శ్రీ ఎం· ఆంజనేయులు:– అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని అడిగేదమంటే, హైదరాబాదు మార్కెట్లో అసలు రిటైల్ పర్చేజెస్ ఎంతమేరకు జరుగుతున్నాయి, రిటైల్ ట్రేడ్ ఎంత జరుగుతోంది అనే విషయంపై ఈ మధ్యన ఏమయినా సర్వే చేయించారా? 30 సంవత్సరాల క్రితం భారతదేశం అంతటా ఒకసారి సర్వే నిర్వహించడం జరిగింది· సర్వేలో ఒక శాతం తేడా వచ్చినా కొన్ని కోట్లు పోతాయని చెప్పడం జరిగింది· హైదరాబాదులో గాని, ఆంధ్రప్రదేశ్‌లోగాని మన రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేయించి, ఇదిగో వినియోగదారులు ఈ విధంగా నష్టపోతున్నారని అంచనా ఏమయినా వేసిందా? భారతదేశంలో మన రాష్ట్రం కూడా ఒక భాగమే· మన రాష్ట్రానికి సంబంధించి సర్వేలో అయిదు శాతం వేరియేషన్ రావడం వల్ల వినియోగదారులు దాదాపు రూ· 7500 కోట్లను నష్టపోయారని 'మైత్రా కమిటీ' రిపోర్టులో వెల్లడించడం జరిగింది· మన రాష్ట్రంలో ఈ మధ్యకాలంలో మీరేమయినా సర్వే చేయించారా? లేకపోతే సైంటిఫిక్ సర్వే చేయించడానికి, దానికి తీసుకోవలసిన చర్యలు ఏమయినా చేపడుతున్నారా? ఆటోమేటిక్ యంత్రాలను పెట్టడానికి మీకేదయినా ప్రత్యేక పథకం వున్నదా? అని మంత్రిగారిని అడుగుతున్నాను·

శ్రీ ఎన్· జనార్ధన్‌రెడ్డి:– ఈ రాష్ట్రంలో వున్నటువంటి వ్యాపారస్తులందరూ కూడా ప్రతి సంవత్సరం తూనికలు, కొలతలను సంబంధించి స్టాంపింగ్ చేయించుకోవాలి· అధికారులు ఈ విషయంలో అన్ని చర్యలు తీసుకుంటున్నారు· స్టాంపింగ్ చేయించుకోని వారిపై కేసులు బుక్ చేయడం జరుగుతోంది· మినిమమ్ రిటైల్ ప్రైస్‌ను, మాక్సిమమ్

రిటైల్ ప్రైస్‌ను నోటిఫై చేసుకోవలసిన అవసరం వున్నది. ఉత్పత్తిదారుల విషయంలో, ఫుడ్ ఐటెమ్ అయితే డేట్ ఆఫ్ ఎక్స్‌పైరీ కూడా ప్రింట్ చేసుకోవలసిన అవసరం వుంది. బ్యాలెన్స్‌కు సంబంధించి it should be hooked to a base. చేయితో పట్టుకుంటే కొలతలోగాని, తూకంలోగాని అవకతవకలు జరగడానికి అవకాశం వుంటుంది కాబట్టి హుక్కు హ్యాంగ్ చేసి తూకం చేయాలని స్పష్టంగా ఆదేశాలు యివ్వడం జరిగింది. ఎక్కడయినా అవకతవకలు జరిగినట్లు ప్రభుత్వ దృష్టికి తీసుకవచ్చినట్లయితే, తక్షణమే చర్యలు తీసుకొంటాం. అధికారులు రెగ్యులర్‌గా యిన్స్‌పెక్షన్స్ చేస్తున్నారు. దుకాణాలను విజిట్ చేస్తున్నారు. ఈ రోజు దాదాపు 10 శాతం ఎస్టాబ్లిష్‌మెంట్స్‌పై కేసులను బుక్ చేసి పెనాల్టీని వసూలు చేయడం జరిగిందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

(శ్రీమతి కె. ప్రతిభా భారతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్):- అధ్యక్షా, మంత్రిగారు తూకం ఎక్కువగా వున్నారు కాబట్టి యింక తూకాలు ఎందుకులే అని అనుకుంటున్నారేమో. ఎందుకంటే మీ వెనకాల కూర్చున్న మార్కెటింగ్ శాఖామంత్రిని అడగండి చెబుతారు. పండ్ల మార్కెట్‌కు పోతే ఒక లారీకి రెండు టన్నులు తక్కువ చేస్తున్నారు. మంత్రిగారిని తీసుకెళ్లి చూపించాము, అయినా ఎవరూ పట్టించుకోలేదు. ఈ విషయానికి సంబంధించి ఒక సబ్ కమిటీలాంటిది వేయండి, మార్కెట్‌లో వున్నటువంటి ప్రతి వస్తువును చూద్దాం, వాస్తవం ఏమిటో మీ దృష్టికి వస్తుంది. ఎన్ని వందల కోట్ల రూపాయలను వినియోగదారులు నష్టపోతున్నారో ఆ విషయాన్ని మీ దృష్టికి తీసుకురావడానికి మేము సిద్ధంగా వున్నాము. మంత్రిగారితో సహా, ఈ నాయకులతో ఒక సబ్‌కమిటీ వేయండి, విషయం ఏమిటో మంత్రిగారికి కూడా బోధపడుతుంది. తూకాలు సరిగా వుంటున్నాయని మంత్రిగారు చెబుతున్నారు, పది రూపాయలు యిచ్చి ప్రభుత్వం దగ్గర స్టాంపింగ్ వేయించుకపోతే, అది సరిగా తూకం చేస్తున్నట్టా? అసలు యిది ఏమిటో నాకు అర్థం కావడంలేదు. కనీసం మంత్రిగారు సర్వే చేద్దామని కూడా చెప్పడం లేదు. నాకు బాధ కలుగుతోంది.

శ్రీ ఎన్. జనార్థన్‌రెడ్డి:- తూకం వేసిన తర్వాత సరిగా వుంటేనే స్టాంప్ వేయడం జరుగుతుంది. పాల ప్యాకెట్ల విషయంలో అయితే 'ఫ్లో మీటర్' లో చూసి సరిగా వుంటే అమ్మడానికి అనుమతించడం జరుగుతోంది. వినియోగదారులకు సరైన నాణ్యతతో, కొలతలతో వస్తువులు లభించడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకొంటోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- సభలో ఎన్ని పార్టీలున్నాయో, అన్ని పార్టీల నుంచి ఒక్కొక్కరిని తీసుకొని ఒక సబ్‌కమిటీని వేయండి, కమిటీలో మంత్రిగారు కూడా వుండాలి. జంటనగరాల్లో రెండు రోజులు తిరుగుదాం, విషయం తెలుస్తుంది, మీ తనిఖీ అధికారులు ఏ విధంగా పని చేస్తున్నారో అర్థం అవుతోంది.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- రెండు రోజులు తిరుగుదామంటే నాకు అభ్యంతరం లేదు. కాని యిది రెండు రోజుల్లో అయ్యే పని కాదు. There are Inspectors. They will conduct inspections.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మేడమ్ స్పీకర్, రాఘవరెడ్డిగారు మాట్లాడుతూ, ఈ తూనికల విషయంలో ఆటోమేటిక్ యంత్రాలు లేకపోవడం వల్ల వినియోగదారులు నష్టపోతున్నారు కాబట్టి ఈ సభలోని ప్రతిపక్ష సభ్యులతోగాని, లేదా ప్రతి పార్టీ నుంచి ఒక సభ్యుని తీసుకొని సబ్‌కమిటీని గనుక ఏర్పాటు చేసినట్లయితే, రెండు రోజులు తిరిగి జరుగుతున్న అక్రమాలను రుజువు చేస్తాం, మీరు వస్తారా అని అడిగారు. అధికారులున్నారు కదా ఎందుకు వెళ్లడం అని అంటున్నారు. మీరైనా చెప్పండి మేడమ్. అధికారుల మీద ఆధారపడినందుకే కదా ఈ విధంగా జరుగుతోంది. వాళ్లు సరిగా పనిచేస్తే ఈ విధంగా ఎందుకుంటుంది?

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- మేము రావడానికి సిద్ధంగా వున్నాం.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి (జనగామ):- అధ్యక్షా, నేను మంత్రిగారికి మనవి చేసేదేమంటే, శ్రీహరిగారు మంత్రిగా వున్నప్పుడు, పోయినసారి జరిగిన అసెంబ్లీలో "ఈ విషయంలో అవకతవకలు జరుగుతున్న మాట వాస్తవమే." అని చెప్పారు. ఆటోమేటిక్ మిషన్లు ప్రవేశపెడుతామని చెప్పారు. మార్కెట్లలో ఏ విదంగా దోపిడీ జరుగుతోందో నేను యిపుడు చెబుతాను. మార్కెట్లో ఒక సిస్టం వుంది. పేద రైతాంగం మార్కెట్లోకి రాగానే, కొంతమంది ఏమి చేస్తున్నారంటే, అరే, స్కూటరు మీద రారా అంటే, రెండు కిలోలు కొట్టమని అర్థం, ఆటోమీద రారా అంటే మూడు కిలోలు దోపిడీ చేయమని, అదేవిధంగా లారీ మీద రమ్మంటే నాలుగు కిలోలు కొట్టమని అర్థం. ఈ విధంగా డైరెక్ట్‌గా కోడ్ పద్ధతిలో రైతులను దోపిడి చేస్తున్నారనే విషయం రుజువు అయింది. వరంగల్ మార్కెట్‌లో తొలిసారిగా ఆటోమేటిక్ మిషన్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎక్కడా అవకతవకలు జరుగడం లేదని చెబుతున్నారు, అది సరైనది కాదు. పేద రైతాంగాన్ని ఆదుకోవడానికి మీరు తక్షణం చర్యలు తీసుకోవాలి. ఎలక్ట్రానిక్ యంత్రాలు పెడుతామని మీరు కమిట్ అయ్యారు. అయితే అది క్వశ్చన్‌లో లేదని అన్నారు. అది చాలా విరుద్ధం. తప్పనిసరిగా మార్కెట్లలో ఎలక్ట్రానిక్ యంత్రాలను పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మేడమ్ స్పీకర్, రాఘవరెడ్డిగారు మాట్లాడుతూ, ఈ తూనికలు, కొలతల విషయంలో మోసం జరుగుతోంది, సామాన్య ప్రజానీకం చాలా బాధపడుతున్నది కాబట్టి ఈ విషయాన్ని పరిశీలించడానికి ప్రతిపార్టీ నుంచి ఒక్కరిని తీసుకొని సబ్ కమిటీని వేయాలని అడిగారు. అదేవిధంగా చాలా మంది ఈ విషయం గురించి అడిగారు. పార్టీ సభ్యులతో సబ్ కమిటీ వేయడానికి నాకు అభ్యంతరం లేదు, మీరు వెళ్లి చూసి వచ్చిన తరువాత కాంక్రీట్ సజెషన్స్ యిస్తే వాటిని తప్పకుండా నేను స్వీకరిస్తాను. ఈ రెండు నగరాలే కాకుండా వేరే ప్రాంతాలకు వెళ్లి కూడా చూసి రండి, ఆ తర్వాత హౌస్‌కు రిపోర్టును సబ్‌మిట్ చేయండి, అయితే యిప్పుడున్నటువంటి కమిటీల్లాగా కాకుండా,

నాలుగైదు సంవత్సరాలు సమయం తీసుకోకుండా, 15 రోజుల్లో రిపోర్టును సబ్‌మిట్ చేయాలి. ఆ విషయాన్ని అసెంబ్లీలో చెప్పాలి. ఏడు రోజులు సెలవులున్నాయి కాబట్టి రాష్ట్ర మంతటా తిరగండి, అక్రమాలను ఐడెంటిఫై చేయండి, డిపార్ట్‌మెంట్‌ను యింటరాగేట్ చేయండి. అన్ని విషయాలను తెలుసుకొని మీరు రిపోర్టు యిస్తే, నేను తప్పకుండా చర్యలు తీసుకుంటాను. I am very happy for this suggestion. మినిస్టర్ గారిని కూడా మీతోబాటు పంపిస్తాను, ఆల్ ఫ్లోర్ లీడర్స్ తిరిగి ఈ పనిని చేయమని కోరుతున్నాను. ఈ కమిటీ పర్మనెంట్‌గా వుండి ఆకస్మిక తణిఖీలు చేస్తామంటే నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. I will be very happy for that.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మమ్ములను బయటకు పంపించాలని చూస్తున్నారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మిమ్ములను బయటకు పంపించాలని నాకు ఉద్దేశ్యం లేదు కానీ, బయట పనులు ఏ విధంగా జరుగుతున్నాయో మీరు తెలుసుకుంటే, యిక్కడ కూడా మీరు బాధ్యతగా మాట్లాడుతారు. ఫీల్డ్‌లోకి పోయినప్పుడు అక్కడ ఎటువంటి యిబ్బందులు ఎదరవుతాయి, ఎన్ని బాధలుంటాయో, ఏ విధంగా అడ్మినిస్ట్రేటివ్ కంట్రోలు చేయాలో, పనులను ఏ విధంగా చేయించాలో, నిధులు యివ్వడమే కాదు వాటిని ఏ విధంగా సద్వినియోగం చేయాలో మొదలైన విషయాలు తిరిగితే మీకు అర్థం అవుతుంది. దానివల్ల మీరు మంచి అపోజిషన్‌గా తయారవుతారన్నది నా భావన.

### నల్గొండజిల్లాలో సిమెంట్ కర్మాగారాల కారణంగా కాలుష్యం

132-

*4848-సర్వశ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగూడ), ఎన్. నర్సింహారెడ్డి (నల్గొండ) ఎన్. రాఘవరెడ్డి, శ్రీమతి పి. భారతి (సత్తెనపల్లి), సర్వశ్రీ శ్రీ ఎన్. రాంమోహన్‌రావు (మంగళగిరి), ఎస్. వెంకటవీరయ్య (పాలేరు), సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్), జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట), వి. నారాయణ రావు, కె. రాములు (ఇబ్రహీంపట్నం) సిహెచ్. రాజిరెడ్డి:- అడవులు, పర్యావరణ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నల్గొండ జిల్లాలోని సిమెంట్ కర్మాగారాల కారణంగా పర్యావరణం కలుషిత మౌతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా;

(ఆ) అయినచో, పర్యావరణ కాలుష్యం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురౌవుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా;

(ఇ) కాలుష్యాన్ని నివారించుటకు ఈ కర్మాగారాల వారు తీసుకొంటున్న చర్యలేవి?

అటవీ,పర్యావరణ శాఖామంత్రి (శ్రీ ఎన్. రామకిషన్‌రావు):- (అ) అవునండీ.

(ఆ) లేదండీ.

(ఇ) ధూళిని అదుపు చేయడానికై, నల్గొండ జిల్లాలోని అన్ని సిమెంటు ప్లాంట్లకు, ఎలక్ట్రో స్టాటిక్ ప్రెసిపిటేటర్లు (ఇ.ఎస్.పి.లు), బ్యాగ్ ఫిల్టర్లు, మల్టీకోన్లు, వాటర్ స్ప్రింకర్లు మొదలైన గాలి కాలుష్య నియంత్రణ పరికరాలను సమకూర్చడమయింది. అయినప్పటికి నాణ్యత తక్కువగా ఉన్న బొగ్గు మరియు విద్యుత్ కోత కారణంగా, బట్టీలకు అమర్చిన ఇ.ఎస్.పి లు తరచుగా చెడిపోయి, ఆ ప్రాంతంలో ధూళి కాలుష్యాన్ని కలుగజేస్తున్నాయి. అందువల్ల, భారీ సిమెంటు ప్లాంట్లు, విద్యుత్ సరఫరాలలోని అంతరాయాలను అధిగమించడానికై, ఇటీవలనే బట్టీలను, బట్టీకి అమర్చిన ఇ.ఎస్.పి.లను, డి.జి.సెట్లతో నడిపే ఏర్పాట్లు చేసుకున్నాయి. అందువల్ల విద్యుత్తు లేని కారణంగా ఇ.ఎస్.పి.లు చెడిపోవడం తగ్గింది పాడైపోయిన ఎలక్ట్రోడులను మార్చి వేయడం ద్వారా సిమెంటు ఫ్యాక్టరీలలోని ఇ.ఎస్ పి. లను సక్రమంగా నిర్వహించడమవు తున్నది. చెడిపోయిన బ్యాగ్‌లను మార్చివేయడం ద్వారా బ్యాగ్ ఫిల్టర్లను సక్రమంగా నిర్వహించడమవుతున్నది. కాలుష్య నియంత్రణ సామగ్రిని అన్ని యూనిట్లు నిరంతరాయం గానూ, సమర్థవంతంగానూ ఉపయోగించేలా చూడడానికై, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి అన్ని సిమెంటు ప్లాంట్లను సక్రమంగా పర్యవేక్షిస్తున్నది.

9.20 ఉ. శ్రీ జె. రంగారెడ్డి:– మేడమ్ స్పీకర్, మన రాష్ట్రంలోని నల్గొండ జిల్లాలో కోదాడ, చెలకుర్తి, మిర్యాల గూడెం, కృష్ణపట్నం మొదలైన ప్రాంతాలలో సుమారు 14 సిమెంటు ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఈ ఫ్యాక్టరీలు రాకముందు ఆ ప్రాంతాలలో మిర్చి, పత్తి, వేరుశనగ, వరి పంటలు విపరీతంగా పండి, మంచి దిగుబడి వచ్చేది. ఈ ఫ్యాక్టరీలు వచ్చిన తరువాత ఇఎస్‌పి యంత్రాలు ఉపయోగించకపోవడం వల్ల దుమ్ము ధూళి ఆ పంటల మీద పడి దిగుబడి పూర్తిగా తగ్గిపోయి, రైతులు పెద్ద యెత్తున నష్ట పోవడం జరుగుతున్నది. దీని మీద ఎలాంటి చర్య తీసుకుంటారు అని అడుగగా మంత్రిగారి నుండి సరైన సమాధానం రాలేదు. ఆ ప్రాంతాలలోని మనుష్యులు పశువులు అనారోగ్యానికి గురై చాలామంది చనిపోవడం జరుగుతుంది. ఆ డస్టు వల్ల ఆ ప్రాంతాలలోని వారు చాలా నష్టపోతున్నారు. ఈ విషయం మీ దృష్టికి వచ్చిందా? వాటిని కంట్రోలు చేయడానికి మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారు? అలాగే విపరీతంగా ఇళ్ళు ధ్వంసం అవుతున్నాయి. అక్కడ ఫ్యాక్టరీల వారు హెవీ బ్లాస్టింగు ఉపయోగించడం వల్ల చుట్టుప్రక్కల ప్రాంతాలలో ఉన్న ఇళ్ళు, గోడలు డామేజ్ అయి, ఇళ్ళ కూలిపోయే పరిస్థితి ఉంది. పంటలు పెద్ద యెత్తున పాడౌతున్నాయి. ఫ్యాక్టరీల వారు ఆ యంత్రాలను మంత్రులు వెళ్లినప్పుడ, హౌస్ కమిటీ వారు, అధికారులు వెళ్లినప్పుడు మాత్రమే ఉపయోగిస్తున్నారు. మిగతా సమయాలలో ఆ యంత్రాలను ఉపయోగించడం లేదు. దీని విషయంలో ఆ యంత్రాలను రెగ్యులర్‌గా ఫ్యాక్టరీల వారు వాడడానికి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. దానికి మంత్రిగారు సరిగా సమాధానం ఇవ్వడం లేదు. దీని విషయం ఏమి చేస్తారు?

శ్రీ ఎన్. రామకిషన్‌రావు:– అధ్యక్షా, రైతులకు నష్టం కలిగినట్లు మాకు కంప్లైంట్లు రాలేదు. దీని గురించి కలెక్టర్ దగ్గర నుండి కూడా మేము ఇన్‌ఫర్‌మేషన్ తీసుకున్నాము. వారు అందరు కూడా వాటి మీద కంప్లైంట్లు, రాలేదని చెప్పారు.

1989లో హౌస్ కమిటీ వేశారు. 1990లో దాని రిపోర్టు కూడా వచ్చింది. వారు కొన్ని సూచనలు చేస్తే, వాటిని రెక్టిఫై చేశాము. 1995లో అస్యూరెన్సు కమిటీ వారు కూడా వెళ్ళడం జరిగింది. ఆ కమిటీ వారు కూడా సక్రమంగానే పనిచేస్తున్నాయని చెప్పారు. స్పెసిఫిక్‌గా పనిచేయని వాటిని ఎప్పటికప్పుడు నియంత్రణ బోర్డు వారు చూస్తున్నారు. వారు ఎప్పటికప్పుడు ఫ్యాక్టరీలు సరిగా పనిచేస్తున్నాయా లేదా అని చూస్తున్నారు. మెడికల్ హెల్త్ రిపోర్టు కూడా వచ్చింది. ఊపిరితిత్తులకు సంబంధించిన, క్యాన్సర్ లాంటి రోగాలు లేవని డిఎమ్ అండ్ హెచ్‌ఓ కూడా వ్రాసి ఇచ్చారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– మంత్రిగారు హౌస్ కమిటీ వేశారని అన్నారు. వారి రిపోర్టు ఆధారంగా ఎన్ని చర్యలు తీసుకున్నారు? ఎన్ని చర్యలు తీసుకోలేదు. భూముల మీద దుమ్ము ధూళి, సిమెంటు పడి గట్టిగా అయి, పైరు ఎదగకుండా అయిపోతుంది. మంత్రిగారు కూడా రైతులే, పంటలు అలా ఎదగకుండా పోవడాన్ని మరకట్టి పోయింది అని అంటాము. దాని వల్ల రైత నష్టపోతున్న మాట వాస్తవము. కనుక ఇటువంటి పరిస్థితిని నివారించడానికి, దాని మీద అదనంగా టాక్సు వేసి, నష్టాన్ని చెల్లించడానికి ప్రభుత్వం ఏమి ప్రయత్నం చేస్తున్నది? మీరు చెప్పిన ప్రకారం అప్పుడప్పుడు ఇవి పాడై పోతున్నాయని, విద్యుత్ లేక ఆగిపోతున్నాయని, అందువల్ల కాలుష్యం వస్తుందని అంగీకరిస్తున్నారు. ఒక వైపు కొత్త నమూనా పెట్టామని, డీజిల్‌తో పనిచేసేది పెట్టామని అంటున్నారు. అవి నడవకుండా ఆగిపోతున్నాయి. డీజిలింగు పూర్తిగా ఫ్యాక్టరీల చేతులలోకి పోయింది. అందుకని ఇలాంటి వాటిని అదుపులో పెట్టడానికి, తరచుగా కాలుష్య నియంత్రణ బోర్డు వారు ఆకస్మిక తనిఖీలు చేయాలి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, అమర్చిన యంత్రాలు సక్రమంగా పనిచేయడం లేదు. దాని పర్యవసానంగా పంటలకు తీవ్రంగా నష్టం జరుగుతుంది. గతంలో దీని మీద హౌస్ కమిటీ వేయడం జరిగింది. వారు విచారణ చేసి ఇచ్చిన రిపోర్టు కూడ మీ దగ్గర ఉంది. ఎవరు ఆ యంత్రాలను సక్రమంగా ఉపయోగించడంలేదో, ఆ పరిశ్రమలను రద్దు చేయడానికి ప్రభుత్వం వెంటనే పూనుకుంటే, రైతుల పంటలకు రక్షణ ఏర్పడుతుంది. రైతుల పంటల నష్టానికి పరిహారం ఇస్తారా?

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి:– అధ్యక్షా, నల్గొండ జిల్లాలో సిమెంటు ఫ్యాక్టరీల కారణంగా పర్యావరణం కాలుష్యమై పోతున్నదన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా అంటే అవునండీ అని, అయితే పర్యావరణ కాలుష్యం కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారా? ఆ విషయం మీ దృష్టికి వచ్చిందా అంటే లేదండీ అని మంత్రిగారు సమాధానం ఇచ్చారు. అక్కడ అందరికీ ఊపిరితిత్తుల వ్యాధులు వస్తున్నాయి. పైర్ల మీద సిమెంటు పడి చెట్లు పైకి రాకుండా, పూవులు, కాయలు రాని పరిస్థితి ఉంది. కమిటీ వారు రికమెండ్ చేశారు. భారీపరిశ్రమలు ఇఎస్‌పిలు వాడుతున్నాయని కమిటీ వారు చెప్పారు. ఎవరైనా కమిటీ వారు వస్తున్నారన్నా, అధికారులు ఇన్‌స్పెక్షన్‌కు వస్తున్నారన్నప్పుడు ఇఎస్‌పి ఆన్ చేస్తున్నారు. మిగిలిన సమయంలో వాటిని వాడడం లేదు. అందువల్ల కాలుష్యం ఎక్కువై, ఉన్న భూములు సేద్యంలో లేక రైతులు చాలా అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా?

శ్రీమతి పి. భారతి:— అధ్యక్షా, కాలుష్యం వల్ల జబ్బులు రావడం లేదని, అది వాస్తవం కాదని మంత్రిగారు చెబుతున్నారు. ధూళి కాలుష్యం వల్ల శ్వాసకోశ వ్యాధులు వస్తాయని మనందరికి తెలుసు. చుట్టుప్రక్కల వందలాది ఎకరాల పంటలు పాడైపోతున్నాయి గౌరవ సభ్యులు చెప్పిన విధంగా మొక్కలు పెరగకపోవడం వల్ల, పంటలకు నష్టం జరుగు తుంది. భూములు బీడుభూములుగా మారిపోతున్నాయి. అందువల్ల సిమెంటు పేరుకుపోయి భూసారం పనిచేయడం లేదు. మేట వేస్తున్నాయి. ఒకసారి మంత్రివర్యులు వెళ్ళి చూస్తే అర్థమౌతుంది.

9.30 ఉ. బస్సులలో వెడుతుంటే మనం చూస్తే అర్థమౌతుంది, ఇళ్ళు కనిపించవు. మంచుతో కప్పబడినట్టుగా ఇళ్ళన్నీ ధూళితో కప్పబడి వుంటాయి. ఫ్యాక్టరీల వారు యంత్రాలను ఉపయోగించడంలేదన్న వాస్తవాన్ని మీరు అంగీకరించడం మొదటిది. ఇక రెండవది ఏమిటంటే అక్కడ నివసిస్తున్న పేద ప్రజానీకానికి జబ్బులు రావడం లేదని చెప్పడం కూడా అవాస్తవమేనని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):— అధ్యక్షా, మంత్రిగారు చాలా సాహసవంత మైన స్టేట్‌మెంట్ ఇచ్చారు. కాలుష్యం వుంది కాని జబ్బులు రావడం లేదని స్టేట్‌మెంట్ ఇచ్చారు. అంటే కాలుష్యానికి, జబ్బులకీ సంబంధం లేదన్నమాట. ఇంకోసారి ఎంక్వయిర్ చేయించండి. చాలామందికి జబ్బులు వస్తున్నాయి. ఇకపోతే ధూళి వల్ల పంటలకు నష్టం జరుగుతోందన్న మాట వాస్తవం. ఎగ్రికల్చరల్ డిపార్ట్‌మెంట్ వారితో కూడా ఎంక్వయిర్ జరిపించండి, దిగుబడి ఎంత తక్కువ వచ్చిందో తెలుస్తుంది. ఆ జిల్లాలో పెస్టిసైడ్స్ వాడుతున్నా కూడా గతంలో ఒకటే దిగుబడి బాగా తగ్గిపోయింది. అందుకు కారణం ధూళివల్లే మొక్కలు సరిగా పెరగడం లేదు. అన్ని పంటలలో కూడా దిగుబడి బాగా తగ్గిపోయింది. అలాంటప్పుడు ఫ్యాక్టరీల యాజమాన్యాల ద్వారా రైతులకు కాంపెన్సేషన్ ఇప్పిస్తారా? ఫ్యాక్టరీల యజమానులు బాగా డబ్బున్నవారు, వారిని డిపార్ట్‌మెంట్‌వారు కంట్రోల్ చేయలేరు. అలాంటప్పుడు సామాన్య రైతులకు నష్టం రాకుండా వుండేందుకు ప్రభుత్వం తీసుకోబోతున్న చర్యలేమిటి?

శ్రీ ఎస్. రామకిషన్ రావు:— అధ్యక్షా, 1989లో హాక్ కమిటీని నియమిస్తే ఆ కమిటీ కొన్ని సూచనలు చేసింది. ప్రిసిపిటేటర్స్‌ను, పొల్యూషన్ కంట్రోల్ ఎక్విప్‌మెంట్‌ను మూడు నెలలలోగా ఏర్పాటు చేయాలన్నారు. అలగే క్రషర్స్ వున్నందున డస్ట్‌ను కంట్రోల్ చేయడానికి మల్టీక్లోన్స్, వాటర్ స్ప్రింక్లర్స్, కూలర్స్ మొదలైనవి ఏర్పాటు చేయాలని వారికి సూచించడం జరిగింది. We also instructed the authorites concerned to supervise the installation of these machines effectively. It was instructed that the factories in which these machines were found defective should rectify and intimate the same withn three months. అన్నారు. ఇవన్నీ అమర్చాలని, వాటిని అమర్చని

వార్పై చర్య తీసుకోవాలని చెప్పడం జరిగింది. సబ్‌సీక్వెంట్‌గా ఎస్యూరెన్స్ కమిటీ కూడా అక్కడికి వెళ్లి ఇన్‌స్పెక్షన్ చేయడం జరిగింది. అయితే ఎప్పుడైతే ఎలక్ట్రిసిటీ ట్రిప్ అవుతుందో అప్పుడు మాత్రం స్ప్రింక్లర్స్ ఆగిపోయి ధూళి లేస్తున్న మాట వాస్తవం. మేము దానిని ఒప్పుకొంటున్నాం. ఎలక్ట్రోస్టాటిక్ ప్రిసిపిటేటర్స్ నడపడం వల్ల వారికి కరెంట్ బిల్లు ఎక్కువ అవుతుందన్నది వాస్తవం. అయితే వాటిని అమర్చినప్పుడు అవి ధూళిని లాక్కోవడం, అలా లాక్కొన్న ధూళిని కలక్ట్ చేయడంవల్ల వారు ప్రిసిపిటేటర్స్‌ను నడిపేందుకు ఖర్చయ్యే డబ్బు వస్తుంది. అందువల్ల వారు వాటిని ఆపరేట్ చేస్తుంటారు, ఆపరేట్ చేయరు అనే పరిస్థితి వుండదు. ఇకపోతే రైతులకు కంపెన్సేషన్ చెల్లించాలని చెప్పారు. ఏ ఫ్యాక్టరీవారు వారి ఫ్యాక్టరీ ప్రాంతంలో వున్నటువంటి నష్టపోయిన రైతులకు కాంపెన్సేషన్ ఇచ్చే పద్ధతి ఉంది. కాబట్టి అలాంటివి మా దృష్టికి తెస్తే నష్టపరిహారం ఇప్పిస్తాము. అదేవిధంగా హెల్త్ పాయింట్ ఆఫ్ వ్యూలో డి.ఎం. అండ్ హెచ్.ఓ. గారు కూడా కర్మాగారాల పరిసరాలలో ఆరోగ్య సర్వే నిర్వహించారు. సర్వేలో ఊపిరితిత్తులకు సంబంధించిగాని, క్రానిక్ వ్యాధుల గాని లేవని నిర్ధారించడం జరిగింది.

శ్రీమతి పి. భారతి:– వెళ్లినవారు డాక్టర్లు అయి వుండరు. ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్నవారు చాలా మంది వున్నారు.

శ్రీ పి. చందర్‌రావు:– అధ్యక్షా, నల్లగొండ జిల్లాలో మేళ్లచెరువు, మేళ్లచెరువు మండలాలు కోదాడ నియోజకవర్గంలో ఉన్నాయి. ఆ రెండు మండలాల్లో సిమెంట్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. మంత్రిగారు చెప్పినట్లు అన్ని ఫ్యాక్టరీలకు ఈ పరికరాలు ఉన్న మాట వాస్తవం. కాని పై అధికారులు వచ్చినప్పుడు గాని, లేక కమిటీ వచ్చినప్పుడు గాని ఆ పరికరాలు నడిచేటట్లు ఏర్పాటు చేశారు. తరువాత ఆ ఫ్యాక్టరీల యజమానులు కరెంటు ఖర్చు తగ్గించుకోవాలన్న ఉద్దేశ్యంతో ఆ పరికరాలను తీసివేయడం వల్ల ఆ రెండు మండలాలలో అధికంగా పండే ప్రత్తి, మిర్చి పంటలు దెబ్బతిన్నాయి. అంతేకాకుండా పది కిలోమీటర్ల వరకు దుమ్ము, ధూళి రావడంతో చెరువులలో కూడా దుమ్ము, ధూళి పేరుకుపోయి ఆ నీళ్ళు త్రాగలేక పశువులు చచ్చిపోతున్నాయి. ఆ ఫ్యాక్టరీ యజమానులకు ఎన్నిమార్లు చెప్పినా మాకు కమిటీలు వస్తున్నాయి, అధికారులు వస్తున్నారు, అన్ని పరికరాలు వున్నాయని చెపుతున్నారే తప్ప ఫ్యాక్టరీలకు నష్టం వస్తుందన్న ఉద్దేశంతో కేవలం పేరుకు మాత్రమే పరికరాలు ఉన్నాయి. వాటిని ఉపయోగించడం లేదు. పంటలు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇస్తామని మంత్రిగారు అంటున్నారు. దయచేసి దీనికొరకు ప్రత్యేకంగా ఒక కమిటీని వేసి ఎక్కడెక్కడ పంట నష్టమవుతుందని రైతుల అప్లికేషన్స్ పెట్టుకొంటారో వారికి నష్టపరిహారం ఇప్పించేట్లు ప్రభుత్వం చర్య తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి (ప్రొద్దుటూరు):– అధ్యక్షా, రాష్ట్ర వ్యాపితంగా సిమెంట్ ఫ్యాక్టరీలు వున్న అన్ని చోట్ల ఇదే సమస్య ఉంది. చాలా మంది సభ్యులు అడిగారు, అయితే మంత్రిగారు ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదు. ప్రజలు అనారోగ్యంతో బాధపడుతున్నారు. భూములన్నింటిలో సిమెంట్ డస్ట్ నిండిపోయి పైర్లు దెబ్బతింటున్నాయి. రాష్ట్రం మొత్తం మీద ఈ సమస్య ఉంది. ఈ సమస్య శాశ్వత

పరిష్కారానికి నివారణ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. కాబట్టి ముఖ్యమంత్రిగారు దీనిమీద స్పందిస్తే బాగుంటుంది. మంత్రిగారి సమాధానం తృప్తికరంగా లేదు, మేమేదో అడిగామని తృప్తి చెందడం తప్ప సమస్య పరిష్కారానికి మార్గం కనుక్కోలేని పరిస్థితి వుంది. ఇంతమంది సభ్యులు చర్చించిన తరువాత కూడా సమాధానం లేకుంటే, సిమెంట్ డస్ట్ కాలుష్యాన్ని నివారించే చర్యలు తీసుకోకపోతే ఉపయోగం ఏమిటి? ఈ కాలుష్యాన్ని రాష్ట్ర వ్యాపితంగా అన్ని చోట్లా నివారించడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. అందువల్ల ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు సమాధానం చెపితే బాగుంటుంది.

శ్రీ ఎన్. రామకిషన్‌రావు:– అధ్యక్షా, ఏ సిమెంట్ ఫ్యాక్టరీ కాలుష్య నివారణ కొరకు చర్యలు తీసుకోలేదో మా దృష్టికి తెస్తే సడన్‌గా ఇన్‌స్పెక్ట్ చేస్తాం. అట్లాగే నష్ట పరిహారం కూడా .....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– చందర్‌రావుగారు చెప్పింది స్పెసిఫిక్‌కాదు, మేము చెప్పింది స్పెసిఫిక్ కాదు అంటే ఏది స్పెసిఫిక్ అవుతుంది. చందర్‌రావుగారు రెండు మండలాలలో ఫ్యాక్టరీల గురించి చెప్పారు, వరదరాజులు రెడ్డిగారు చెప్పారు, నేను చెప్పాను, ఇంకా స్పెసిఫిక్ ఏమిటి? .....

శ్రీ ఎన్. రామకిషన్‌రావు:– రైతులు నష్టపోయింది వుంటే మా దృష్టికి తీసుకు రండి, వారితో కంపెన్సేషన్ ఇప్పించడం జరుగుతుంది ....

(ఈ సందర్భంలో శ్రీమతి పి. భారతి, శ్రీ ఎన్. రాఘవరెడ్డి, శ్రీ జె. రంగారెడ్డి, శ్రీ ఎన్. నరసింహారెడ్డి, శ్రీ ఎం.టి. చౌహాన్, శ్రీ కె. బొజ్జి తదితర గౌరవ సభ్యులు ఒక్కొమ్మడిగా లేచి నిలుచున్నారు)

శ్రీ జె. రంగారెడ్డి:– అధ్యక్షా, ఇళ్ళు కూలిపోతున్నాయి, పంటలు నష్టమౌతున్నాయి.

ఛైర్ పర్సన్:– ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్ ....

శ్రీ ఎం.టి. చౌహాన్:– అధ్యక్షా, ఇళ్ళు కూలిపోతున్నాయి. పంటలు నాశనం అవుతున్నాయి.....

ఛైర్‌పర్సన్:– వినండి, స్పెసిఫిక్‌గా చెప్పాలంటే లెటర్ పంపించండి, వి విల్ టేక్ నెససరీ స్టెప్స్.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:– అధ్యక్షా, మా జిల్లాకు సంబంధించిన శాసనసభ్యుల మందరం మాట్లాడాం. అక్కడ ప్రాక్టికల్‌గా ఇ.ఎస్.పి.లు పనిచేయడం లేదు. ఇన్‌స్పెక్షన్ చేసినప్పుడు మాత్రం నడుస్తున్నాయి. సిమెంట్ డస్ట్ వల్ల పంటలు నష్టమౌతున్నాయి, ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నారని మేము చెపితే వారు తప్పుడు సమాచారం సభలో

చెపితే ఎట్లా? అక్కడ ప్రజలకు న్యాయం జరగడంలేదు, వారికి న్యాయం జరగాలన్న ఉద్దేశంతో మేం చెపితే సమస్యను అణచివేసే రీతిలో జవాబు చెపితే ఎట్లా? మీరు ఎవ్వరినైనా పంపించండి, మేము ప్రాక్టికల్‌గా అక్కడ రుజువు చేస్తాం. ఇళ్ళు కూలిపోతున్న విషయాన్ని గాని, పంట నష్టపోతున్న విషయాన్ని గాని, అనారోగ్యానికి గురౌతున్న విషయాన్ని గాని రుజువు చేస్తాం. చందర్‌రావుగారు చెప్పింది రుజువు చేస్తాం. అందువల్ల ఒక ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌ను పంపిస్తారా లేదా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. రామకిషన్‌రావు:– దానికి సిద్ధమే, ఎవరినంటే వారిని పంపిస్తాం. ఏ ఇండస్ట్రీనో చెప్పండి, ఇన్‌స్పెక్షన్ చేయిస్తాం.

## రక్తదానానికి పారితోషికం

133–

*3742–సర్వశ్రీ జి. విజయరామారావు (గజ్వేల్), సి. కృష్ణయాదవ్ (హిమాయత్ నగర్), కె. సదాశివరెడ్డి (సంగారెడ్డి), కె. విశ్వనాథం (ఉంగుటూరు), సి. ముత్యంరెడ్డి (దొమ్మాట):– వైద్య, ఆరోగ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రభుత్వ ఆసుపత్రులలో రక్తదానానికి ఇస్తున్న పారితోషికం అతిస్వల్పంగాను అరకొరగాను ఉన్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఆకర్షణీయమైన పారితోషికం ఇస్తున్న దృష్ట్యా ప్రైవేటు రక్త సేకరణ కేంద్రాలలో రక్తదానం చేసే వారి సంఖ్య ఎక్కువగా ఉన్న విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, ప్రభుత్వం తీసుకొన్న దిద్దుబాటు చర్యలేవి?

డాక్టర్ ఎన్. జనార్థన్‌రెడ్డి:– (అ) ఉపయోగిస్తున్న రక్తంలో చాలామటుకు రక్తాన్ని స్వచ్ఛంద డోనర్సునుండి లేదా రోగి బంధువులనుండి లేదా రక్తదాన శిబిరాల నుండి సేకరించడమవుతున్నది. అయినప్పటికీ, ప్రతి డోనర్‌కు సత్వర ఉపాహారం నిమిత్తం రూ.3/–ల మొత్తాన్ని కేటాయించడమయింది.

(ఆ) లేదండి.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

9.40 ఉ. డాక్టర్ జి. విజయరామారావు:– మేడమ్ ఛైర్ పర్సన్, ఈ ప్రశ్న దాదాపు సంవత్సరం ముందు ఫైల్ చేయడం జరిగింది. 1996 వరకు ఎవరు అయితే రక్తదానం చేశారో వారికి గవర్నమెంటు హాస్పిటల్స్‌లో ఇచ్చే రెమ్యునరేషన్ చాలా తక్కువగా వుంది. ఒక్కొక్కరికి 60 రూపాయలు ఇచ్చేవారు. 1996 తరువాత బ్లడ్ ఇచ్చేది పూర్తిగా

బ్యాన్ చేశారు. సుప్రీం కోర్టు జడ్జిమెంటు తరువాత పూర్తిగా బ్యాన్ చేశారు. The total estimated requirement of blood for the entire State is two lakh bottles, whereas presently we are able to get only 50,000 bottles. Hence, there is a shortfall of one and half lakhs bottles.

Secondly, the remuneration paid to the blood donors is very meagre. Now, they are paying only Rs. 3/-. I do not know as to how it would be sufficient for the refreshments. I would like to know from the Minister as to whether 50,000 bottles of blood is sufficient to meet the needs of the entire State. Further, I would like to know whether there is any proposal to enhance the amount of Rs. 3/-. The Private Hospital authorities are able to get blood donors since they are paying much when compared to the Government Hospitals. The Governmet Hospitals are facing the scarcity of donors.

Dr. N. Janardhan Reddy:- I agree with the Hon'ble Member. The payment of Rs.3/- towards refreshment charges is very meagre. This will not be sufficient for the refreshments From now onwards we decided to increase it to Rs. 15/-.

In regard to shortage of blood, during December, 1997 the Supreme Court directed that we should not encourage the professional blood donors and said that the blood should be collected from the voluntary donors or from the relatives of the patients. Keeping this in view, the Government as well as Private Hospitals are collecting blood only from the voluntary donors and the relatives of the patients.

శ్రీ సి. కృష్ణయాదవ్:- ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ఎవరు అయితే బ్లడ్ ఇస్తున్నారో వారి గ్రూప్‌లను విభజించి పెడుతున్నారా? షార్టేజ్ వున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా లేదా? ఎవరికి అయినా ఎక్సిడెంటు జరిగి హాస్పిటల్‌లో ఆపరేషన్ చేస్తున్న సందర్భంలో బ్లడ్ కావాలంటే, ప్రభుత్వ బ్లడ్ బ్యాంకులో గాని, హాస్పిటల్‌లో గాని దొరుకుతుందా అనేది మంత్రిగారు తెలియజేయాలి? వాలంటరీ ఆర్గనైజేషన్స్‌లో బ్లడ్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారు. వారికి మీరు ఎటువంటి ప్రోత్సాహకాల ఇస్తున్నారు? ఆ బ్లడ్‌ను మీరు తీసుకుని మీ యొక్క బ్లడ్ బ్యాంకులో డిపాజిట్ చేస్తున్నారా లేదాఅనే విషయాన్ని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాము.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు):– మేడమ్ స్పీకర్, వాలంటరీ ఏజన్సీస్ బ్లడ్‌ను సేకరిస్తున్నారు. వారికి – డోనర్స్‌కు ఏమైనా రెమ్యునరేషన్ ఇస్తున్నారా? సేకరించే బ్లడ్‌ను హెచ్ఐవి పాజిటివ్, నెగెటివ్ పరీక్ష చేస్తున్నారా? హెపటైటిస్ టెస్టు చేస్తున్నారా?

శ్రీ కె. సుబ్బరాజు:– రక్తదానం చేయడానికి వచ్చే వారికి మూడు రూపాయల నుండి 15 రూపాయల వరకు రెమ్యూనరేషన్ పెంచడం సంతోషదాయకమైన విషయం. ఇదే సందర్భంలో రక్తదానం కోసం వచ్చే వారినుంచి రక్తం సేకరించి ప్రిజర్వ్ చేయడానికి అనేక గవర్నమెంటు హాస్పిటల్స్‌లో సఫిషియెంటు ఎక్విప్‌మెంటు లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్న విషయం వాస్తవమేనా? అలాగే, పేదవారికి బ్లడ్ అవసరం అయితే ప్రభుత్వ హాస్పిటల్స్‌లో బ్లడ్ లేదు బయట తెచ్చుకోవాలని ఇబ్బందులు పెడుతున్న విషయం వాస్తవమేనా?

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి):– మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను – పేద వారు ఆపరేషన్‌కు వెళితే బ్లడ్ అవసరం అయినా కాకపోయినా మూడు బాటిల్స్ బ్లడ్ కావాలని, తీసుకురండని చెపుతున్నారు. నిజంగా అవసరం అయితే పర్వాలేదు. కాని ఏ గ్రూపు అయినా పట్టుకు రండి అంటున్నారు. ఇలా విశాఖపట్నంలో జరుగుతున్నది. దయచేసి, మంత్రిగారికి మనవిచేస్తున్నాను. నిర్బంధ రక్తదానం ఆపాలి. డబ్బు వున్నవార, అవకాశం వున్నవారు తీసుకువస్తారు కానీ, అవకాశం లేని పేదవారిని తెమ్మంటున్నారు. బ్లడ్ ఇస్తేనే ఆపరేషన్ చేస్తాము అని అంతవరకు ఆపరేషన్ చేయకుండా వరండాలో పెడుతున్నారు.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి):– మేడమ్, రక్తదానం అంటున్నారు. ఏక్చ్యుయల్‌గా హాస్పిటల్స్ దగ్గర బయట డబ్బు కొరకు బ్లడ్ ఇస్తున్నారు. గతంలో మూడు రూపాయలు ఇచ్చేది. దానిని 15 రూపాయలకు పెంచింది. కానీ, అతనికి ఆ రోజు అంతా పోతుంది; వేరే పని చేయలేదు; ఆరోగ్యం గాని, ఆహార రీత్యాగాని 15 రూపాయలు రెమ్యూనరేషన్ సరిపోదు, ఇంకా పెంచవలసిన అవసరం వున్నది. జిల్లా స్థాయి హాస్పిటల్స్‌లో బ్లడ్ అవైలిబిలిటీ లేకుండా వుండడం వల్ల పేద వారు ఇబ్బందులకు గురి అవుతున్నారు. కాబట్టి, యీ జిల్లా కేంద్రాలలో బ్లడ్‌ను నిలువ వుంచడానికి, సేకరించ డానికి ఎక్కువ శ్రద్ధ తీసుకోవలసిన అవసరం వున్నదని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– సిటీలో రద్దీ పెరుగుతున్నది. ట్రాఫిక్ వల్ల ఏక్సిడెంట్లు జరుగుతున్నాయి. ఏక్సిడెంట్లు జరిగిన పేషంటుకు ఇమ్మిడియేట్‌గా ఎవరూ వెంట వుండరు. కుటుంబ సభ్యులు రక్తం ఇస్తే గాని ఆపరేషను చేయడం జరగదంటారు. కొంతమంది పేదవారి వెంట ఎవరూ వుండరు. రక్తం ఇవ్వని పరిస్థితి వుంటుంది. హైదరాబాదు సిటీలో కొన్ని స్వచ్ఛంధ సంస్థలు ముందుకు వచ్చి రక్తాన్ని సేకరిస్తే, మీ దగ్గర ప్రిజర్వు చేసుకోడానికి చోటు లేదంటున్నారు. అటువంటి స్వచ్ఛంధ సంస్థలు ఇచ్చే రక్తాన్ని తీసుకోలేని అసమర్థతకు దిగిపోతున్నారు ఎందుకు? దీని గురించి ఆల్టర్‌నేటివ్ ఆలోచన వుందా లేదా? ఎందుకంటే, రక్తం ఎంతో అవసరం వుంది. ఈనాడు రక్తం ఇచ్చేవారు

ముందుకు వస్తే వారిని ప్రోత్సహించడానికి ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవలసిన అవసరం వున్నది. ఈ శ్రద్ధ తీసుకోకపోవడం వల్ల మనకు చాలా రక్తం తక్కువ అవుతోంది. దీని గురించి ప్రభుత్వం ఏమైనా ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తుందా లేదాయని మీ ద్వారా అడుగుతున్నాను.

డాక్టర్ అబ్దుల్ రెహమాన్, ఎస్. (విశాఖపట్నం–I):– విశాఖపట్నంలో ప్రైవేటు ఆర్గనైజేషన్స్ కొన్ని బ్లడ్‌ను వ్యాపారంగా చేస్తున్న విషయం మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను ఒక ప్రక్క గవర్నమెంటు హాస్పిటల్స్‌లో కావలసిన బ్లడ్ లేకపోవడం వల్ల ప్రజలు బాధపడుతుండగా వీరు దానిని వ్యాపారంగా చేస్తున్నారు. వారిని నివారించడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా? కె.జి.హెచ్. లాంటి పెద్ద హాస్పిటల్స్‌లో బ్లడ్ బ్యాంకులో ఎజిటెటర్ అనే చిన్న పరికరం – 50 వేలు కూడా కాదు, అటువంటిది లేకపోవడం వల్ల బ్లడ్ బ్యాంకులో మూడు సంవత్సరాల నుంచి బ్లడ్‌ను సేకరించడం లేదని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

9.50 ఉ. శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్):– మేడం స్పీకర్, ఈ గవర్నమెంట్ హాస్పిటల్స్ ప్రత్యేకంగా మా నియోజకవర్గంలో నిలోఫర్ హాస్పిటల్, నాంపల్లి హాస్పటల్ అలాగే ఇతర హాస్పటల్స్ వున్నాయి. గతంలో ఎన్నోసార్లు మంత్రిగారి దృష్టికి తీసుకవచ్చాను. ఇక్కడ హాస్పటల్‌లో వున్న కొంతమంది అధికారులు దుర్వినియోగం చేస్తున్నారు. పేద కుటుంబాలకు చెందిన వారు ప్రభుత్వ ఆసుపత్రులకు ట్రీట్‌మెంట్ గురించి వస్తూ వుంటారు. వారికి సరైన ట్రీట్‌మెంట్ జరగడం లేదని చెప్పడం జరిగింది. షబానాబేగం భర్త నిన్న సాయంత్రం నా దగ్గరకు రావడం జరిగింది. షబానాబేగంకు నిన్న ఆపరేషన్ జరగవలసి వున్నది. హాస్పటల్ అధికారులు బ్లడ్ తీసుకరమ్మని చెప్పారు. అందుచేత అతను నా దగ్గరకు వచ్చి నేను డబ్బులు పెట్టుకోలేను, మీరు రెకమెండ్ చేయాలని అంటే అక్కడున్న నిలోఫర్ హాస్పటల్ సూపరింటెండెంట్ ఎం.ఎం.రెడ్డిగారితో నేను మాట్లాడితే వారి సమాధానం ఎలా వున్నదంటే "ఈ బ్లడ్ మా హాస్పటల్‌లో దొరకదు, బయట నుంచి మీరు బ్లడ్ పర్చేజ్ చేసి ఇస్తే మేము ఆపరేషన్ చేయగలుగుతామని". ఒక బాధ్యతగల డాక్టరు సమాధానం ఈ రకంగా వున్నది. పేద ప్రజలు ఎఫర్డ్ చేయలేరు. డబ్బులు పెట్టుకోలేని పరిస్థితిలో వున్న వారికి బ్లడ్ దొరకడం లేదు. ఇదే హాస్పటల్‌లో నేను ఎన్నో సందర్భాలలో మా కార్యకర్తలతో కలసి బ్లడ్ బ్యాంక్‌కు బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. రాజీవ్‌గాంధీ 51వ జన్మదిన సందర్భంగా మేము ఎంతో మందిమి ఆ హాస్పటల్‌లో బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది.

ఛైర్ పర్సన్:– నాగేందర్‌గారు నేను ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. క్వశ్చన్ అవర్‌లో ఇలా గంటల తరబడి స్పీచ్ యివ్వకూడదు. ప్రశ్న అడగాలి.

శ్రీ డి. నాగేందర్:– బ్లడ్ డొనేట్ చేసిన వాళ్ళకి బ్లడ్ యివ్వమని చెప్పినా కూడా యివ్వకపోతే ఏ రకంగా ప్రభుత్వం పేద ప్రజలను ఆదుకొంటుందని అడుగుతున్నాను.

ఛైర్ పర్సన్:- మీరు బ్లడ్ డొనేట్ చేశారా?

శ్రీ డి. నాగేందర్:- ఔను మేడం. మేము బ్లడ్ డొనేట్ చేశాము.

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూల్):- అధ్యక్షా, ప్రశ్న పారితోషికానికి సంబంధం అయిన విషయం అయినప్పటికీ తమ ద్వారా ప్రభుత్వానికి మనవిచేసేది ఏమిటంటే ప్రమాదాలు జరుగుతున్నాయి. అత్యవసరమయిన పరిస్థితులలో ప్రాణాలను కాపాడేందుకు బ్లడ్ అవసరం వుంటుంది. ఈ వాలంటరీ ఆర్గనైజేషన్స్‌ను ఎంకరేజ్ చేయండి. హెచ్.ఐ.వి. పాజిటివ్ వున్నదా, లేదా అనేది టెస్ట్ చేయడం కోసం స్క్రీనింగ్ చేస్తున్నారు. కానీ ఆ సెట్స్ పరిమితంగా వున్నాయి. అందుచేత వరుసగా ఆపరేషన్స్ చేయవలసిన పరిస్థితులలో ఈ రోజు టెస్టింగ్‌కు బ్లడ్ ఇస్తే మరుసటి రోజు రిజల్ట్ చెబుతాము అంటున్నారు. అక్కడ ప్రాణానికి ప్రమాదం జరిగే పరిస్థితి వున్నది. కాబట్టి ఇన్‌స్ట్రుమెంట్స్ పెంచడానికి తగిన ఆర్థిక సహాయాన్ని అందించి ప్రభుత్వ హాస్పటల్స్‌లో ఆ సౌకర్యాన్ని కల్పిస్తారా?

శ్రీ ఎ.జె.వి. బుచ్చిమహేశ్వరరావు (అల్లవరం):- అధ్యక్షా, కోస్తా ప్రాంతం నుంచి చాలా మంది పేద వారు సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్‌కు వైద్యం గురించి వస్తూ వుంటే వారిని తెల్లకార్డు మీద జాయిన్ చేసుకోవడం, వాళ్లకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న పరిస్థితులలో ఆపరేషన్ అవసరం వున్న వాళ్లను, బ్లడ్ డొనేట్ చేసేందుకు వాళ్ల స్వంత మనుషులను తెచ్చుకోమని వెనక్కు త్రిప్పిపంపిన పరిస్థితులు చాలా వున్నాయి. ప్రయివేట్ హాస్పటల్స్‌లో ఈ పరిస్థితి ఎదురుకాదు. ప్రయివేట్ ఆర్గనైజేషన్స్ దగ్గర వాళ్లకు వాళ్లే బ్లడ్ ఇస్తున్నారు. కానీ ప్రభుత్వం హాస్పటల్స్‌లో బ్లడ్ లేని పరిస్థితుల వలన పేద వారు వెనక్కు వెళ్లి మరల ఒక నెల పోయిన తరువాత వచ్చి ఆపరేషన్ చేయించుకొనే పరిస్థితులు వున్నాయి. అందుచేత ఈ ప్రభుత్వ హాస్పటల్స్‌లో మంచి బ్లడ్ బ్యాంక్స్ పెట్టడానికి అవకాశాలు వున్నాయా, లేవా? దానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- గౌరవనీయ సభ్యులు చెప్పినట్లు బ్లడ్ డోనర్స్ పేర్లు హాస్పటల్స్‌లో వున్నాయనేది వాస్తవం కాదు. గతంలో ప్రొఫెషనల్ డోనర్స్ వున్నప్పుడ వాళ్ల అడ్రసులు వుండేవి. ఇప్పుడు సుప్రీంకోర్టు ప్రొఫెషనల్ డోనర్స్‌ను పూర్తిగా బ్యాన్ చేయడం జరిగింది. మేము ప్రొఫెషనల్ డోనర్స్ నుంచి బ్లడ్ కలెక్టు చేయడం లేదు కానీ ఆర్.హెచ్. నెగెటివ్ 'ఒ' గ్రూపు రేర్‌గా వున్న సందర్భాలలో కొంతమంది వాలంటరీగా డొనేట్ చేసే వారి సమాచారం హాస్పటల్స్‌లో వుంటే వుండవచ్చు. బ్లడ్ కలెక్టు చేస్తాము. దానికి ఖచ్చితంగా హెచ్.ఐ.వి., హెపటైటిస్-బి, వి.డి.ఆర్.ఎల్., మలేరియా మరియు డయాబెటిస్ కొరకు ఖచ్చితంగా తప్పక పరీక్షలు చేయడం జరుగుతుంది. అదేవిధంగా కొంత మంది సభ్యులు యాక్సిడెంట్లు అయినప్పుడు ఎమర్జెన్సీ గురించి ఆందోళన వెలిబుచ్చారు. ప్రభుత్వ హాస్పటల్స్‌లో కూడా బ్లడ్ డొనేషన్స్ క్యాంప్స్ ఆర్గనైజ్ చేయడం జరుగుతూ వున్నది. ఇదే గాకుండా ఐ.పి.ఎం.లో స్వచ్ఛందంగా కొన్ని సంస్థలు అప్పటికప్పుడు వచ్చి బ్లడ్ డొనేట్ చేస్తూ వుంటారు. ఎమర్జెన్సీ సమయంలో రోగికి బంధువులు లేని పరిస్థితి వుంటే వారి

ప్రాణాన్ని కాపాడడం కోసం ఖచ్చితంగా బ్లడ్ మాత్రం సప్లయ్ చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. అంతేగాకుండా డబ్బు కోసం రక్తదానం అని చెబుతున్నారు. ఇది వాస్తవం కాదు. ఈ రోజు జిల్లా స్థాయిలో దాదాపు 40 బ్లడ్ బ్యాంకులు వున్నాయి. ప్రతి జిల్లా లోపల ఎలాంటి అసౌకర్యం లేకుండా బ్లడ్ కలెక్షన్ కానీ, అదేవిధంగా బ్లడ్ యివ్వడం కాని జరుగుతున్నది. అంతేగాకుండా విశాఖపట్టణంలో ఏదయినా సంస్థ దీనిని వ్యాపారంగా చేస్తూ వుంటే దాని మీద చర్య తీసుకోవడం కూడా జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. బ్లడ్ బ్యాంక్ నిబంధనలకు అనుగుణంగా పని చేయవలసిన అవసరం వున్నది. నీలోఫర్ హాస్పటల్‌లో బ్లడ్ లేదని ఇప్పుడే నాగేందర్‌గారు చెప్పారు. ఒక వేళ ఏదయినా ఆర్.హెచ్. నెగెటివ్ రేర్ కాబట్టి అది దొరకపోయిన సందర్భం వుండవచ్చు. స్వచ్ఛందంగా రోగుల యొక్క బంధువులు మరియు దాతలను మాత్రమే ప్రోత్సహించడం జరుగుతుంది. ఎప్పుడయితే ప్రొఫెషనల్ డోనర్స్‌నుంచి బ్లడ్ తీసుకోవడం బ్యాన్ చేశామో అప్పటి నుంచీ వాలంటరీగా వాళ్ల బంధువులు కానీ, డోనర్స్ కానీ రావాలి. నాగేందర్‌గారి నియోజకవర్గంలో నీలోఫర్ హాస్పటల్ వున్నది. వారికి ఎప్పుడు బ్లడ్ అవసరం వచ్చినా అరేంజ్ చేయమని నేను అక్కడి సూపరింటెండెంట్‌గారితో చెబుతాను. బ్లడ్ కూడా అరేంజ్ చేయవలసిందిగా వారికి చెబుతాను.

శ్రీ డి. నాగేందర్:- మేము బ్లడ్ ఇచ్చాము సర్.

డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఖచ్చితంగా బ్లడ్ దొరకకపోతే అరేంజ్ చేయించి ఆ పేషంట్‌కు ఆపరేషన్ చేయిస్తాను. ఒకవేళ రేర్‌గా వుంటే ఆర్.హెచ్. నెగిటివ్ అయినా తప్పక అరేంజ్ చేయిస్తాను. ప్రొఫెషనల్ డోనర్స్‌ను డిస్కరేజ్ చేస్తూ కేవలం వాలంటరీ డోనర్స్‌ని మాత్రమే ఎంకరేజ్ చేయించాలని నేను సభ్యులందరికీ అప్పీలు చేస్తున్నాను. ప్రభుత్వ ధ్యేయం ఇదే కాబట్టి నేను సభ్యులందరికి విజ్ఞప్తి చేస్తున్నాను. అంతేగాకుండా ఈ రాష్ట్రంలో వంద బ్లడ్ బ్యాంక్స్ వున్నాయి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- బ్లడ్‌ను ప్రిజర్వ్ చేసే బ్యాంక్స్ జిల్లాల్లో చెడిపోయాయి.

డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- బాల్‌రెడ్డిగారు వాస్తవాలు తెలుసుకోండి. ప్రతి బ్లడ్ బ్యాంక్ కూడా పని చేస్తూ వున్నది. మేము రెగ్యులర్‌గా మానిటర్ చేస్తున్నాము. ఈ రోజు 40 బ్లడ్ బ్యాంకులు ప్రభుత్వం తరఫున పని చేస్తున్నాయని మనవిచేస్తున్నాను ఈ రోజు రాష్ట్రం లోపల బ్లడ్‌కు కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతూ వున్నదని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

ఛైర్ పర్సన్:- ప్రశ్న 134 (6342) ను మంత్రిగారి అభ్యర్థన మేరకు వాయిదా వేస్తున్నాను.

## అబ్కారీ శాఖ స్వాధీనం చేసుకొన్న క్లెయిమ్ చేయబడని వాహనాలు

135–

*4243–సర్వశ్రీ పి. జనార్ధన్‌రెడ్డి, గాదె వెంకట రెడ్డి (పర్చూరు), ఎం. కోదండ రెడ్డి (ముషీరాబాద్), డి. యల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు), జె. పి. దివాకరరెడ్డి (తాడిపత్రి), కన్నా లక్ష్మీనారాయణ, డి. ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్), కె. ఆర్. సురేష్ రెడ్డి (బాలకొండ), ఇ. ప్రతాప రెడ్డి (ఆత్మకూరు), డి. నాగేందర్:– మద్య నిషేధ మరియు అబ్కారీ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నిషిద్ధ సరుకులను రవాణా చేస్తుండగా, ఎక్సైజు అధికారులు స్వాధీనం చేసుకొన్న రూ. 40 నుండి రూ. 50 కోట్ల విలువైన 10,000 లకు మించిన [illegible] రకాలైన వాహనాలు వివిధ జిల్లా ప్రధాన కేంద్రాలలో నిరుపయోగంగా పడి ఉన్న [illegible] వాస్తవమేనా;

(ఆ) అయినచో, జిల్లావారీగా నిరుపయోగంగా ఉంచిన వాహనాల సంఖ్య ఎంత;

(ఇ) సదరు వాహనాలను శాఖలకు అవసరమైనప్పుడల్లా కేటాయించడంతోబాటు కాలగతిలో పనికిరాకుండాపోయే ముందుగానే మిగిలిన వాటిని అమ్మివేయుటకు ప్రభుత్వం యోచిస్తుందా?

మద్యనిషేధ, అబ్కారీ శాఖామంత్రి (శ్రీ ఎస్. రఘురామ్):– (అ) లేదండి. 16–01–1995వ తేదీ నుండి 28–02–1998 తేదీ వరకు గల కాలంలో 9052 వాహనాలను స్వాధీనం చేసుకోవడమయింది.

(ఆ) ఇందుకు సంబంధించిన వివరణను సభాసమక్షంలో వుంచడమైనది.

(ఇ) లేదండి.

### స్వాధీనం చేసుకోవటం కొరకు ప్రొసీడింగులు కొనసాగుతున్నందున జిల్లాలలో ఖాళీగా పడివున్న వాహనాల సంఖ్యను సూచించే వివరణ

| వరుస సంఖ్య | జిల్లా పేరు | వాహనాల మొత్తం సంఖ్య |
|---|---|---|
| (1) | (2) | (3) |
| 1. | శ్రీకాకుళం | — |
| 2. | విజయనగరం | — |

| (1) | (2) | (3) |
|---|---|---|
| 3. | విశాఖపట్నం | — |
| 4. | తూర్పు గోదావరి | 292 |
| 5. | పశ్చిమ గోదావరి | 150 |
| 6. | కృష్ణా | 143 |
| 7. | గుంటూరు | 483 |
| 8. | ప్రకాశం | — |
| 9. | నెల్లూరు | — |
| 10. | చిత్తూరు | 119 |
| 11. | కడప | 15 |
| 12. | అనంతపూర్ | 80 |
| 13. | కర్నూలు | 24 |
| 14. | మహబూబ్‌నగర్ | — |
| 15. | నల్గొండ | 56 |
| 16. | రంగారెడ్డి | 368 |
| 17. | మెదక్ | 199 |
| 18. | నిజామాబాద్ | 157 |
| 19. | అదిలాబాద్ | 34 |
| 20. | కరీంనగర్ | 7 |
| 21. | వరంగల్ | 171 |
| 22. | ఖమ్మం | 70 |
| 23. | హైదరాబాదు | 416 |
| | మొత్తం : | 2,799 |

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు 'ఎ' ప్రశ్నకు సమాధానంగా లేదండి, 16-1-95 నుంచి 28-2-98 వరకు గల కాలంలో 9052 వాహనాలను స్వాధీనం చేసుకోవడం అయిందని చెప్పడం జరిగింది.

10.00 ఉ. ఇందుకు సంబంధించిన వివరములు సభా సమక్షంలో ఉంచడం అయిందని అన్నారు. పది వేలా అంటే లేదు అన్నారు. 9062 అని చెప్పడం జరిగింది. కాని మళ్లీ ఎనెక్చర్‌లో జిల్లాల వారిగా అని చెప్పి 2799 అని లిస్టు ఇవ్వడం జరిగింది. 9062 అని మంత్రిగారు చెప్పడం జరిగింది. లిస్టులో ఒకటి, సమాధానంలో ఒకటి జవాబు ఉంది. దీనిని బట్టి ఏమి అర్థం అవుతోందంటే ఈ ప్రశ్నకు జవాబు వ్రాసేటప్పుడు దొంగ సరుకు వచ్చిందనుకుంటా అందువల్ల మందు స్వీకరించి వ్రాయడం జరిగిందేమోనని, దాని వల్ల ఈ జవాబు ఈ విధంగా ఉందని మనవిచేస్తున్నాను. ఎన్ని వెహికల్స్ ఉన్నాయంటే 9062 అని చెప్పడం జరిగింది. వీటి విలువ రూ. 40 నుంచి 50 కోట్ల వరకూ ఉందా అంటే చెప్పలేదు.

వాహనాలు ఏమి చేయబోతున్నారంటే అది కూడా చెప్పలేదు. ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు మద్యనిషేధం పెడతామన్నారు. తరువాత మద్య నిషేధం ఎత్తి వేశారు. మద్య నిషేధం పెట్టినందుకు పశ్చాత్తాపపడుతున్నారా? ప్రజలకు రిగ్రెట్స్ తెలియజేస్తున్నారా? ఎందుకంటే మద్య నిషేధం పెడతామని పెట్టి తరువాత దానిని ఎత్తి వేశారు.

ఛైర్ పర్సన్:– ప్రశ్నకు సంబంధించి ప్రశ్న వేయండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– దొంగ సరుకు ఏదయితే దొరికిందో నిషేధించినప్పుడు వాటిని దొంగ సరుకు అన్నారు. ఇప్పుడు నిషేధం ఎత్తివేసిన తరువాత ఆ సరుకు లీగలైజ్ చేశారు. తప్పయిందని రిలీజ్ చేసి ఎవరి వెహికిల్స్ వారికి అప్పచెప్పడం జరిగిందా? సంఖ్య తప్పు చెప్పడం జరిగింది. విలువ చెప్పలేదు. ఈ వెహికిల్స్ ఎవరివి వారికి అప్పచెప్ప బోతున్నారా?

శ్రీ ఎన్. రఘురామ్:– ప్రశ్నకు జవాబు తయారు చేయడంలో మద్యం తీసుకుని తయారు చేయడం జరగలేదు. కాని సభ్యులు అర్థం చేసుకోవడంలో పొరపాటు పడుతున్నారనుకుంటున్నాను. ఇందులో స్పష్టంగా సమాధానం చెప్పడం జరిగింది. వారు వేసిన ప్రశ్న అన్‌క్లెయిమ్డ్ వాహనాలు ఎన్ని ఉన్నాయని. దానికి లేదు అని సమాధానం ఇచ్చాను. జిల్లాల్లో ఎన్ని నిరుపయోగంగా పడి ఉన్నాయని అంటే వాటికి వివరంగా జవాబు ఇచ్చాను. ఇందులో 9062 వాహనాలు ఏవయితే ఉన్నాయో అందులో దాదాపు 3251 కాన్ఫిస్కేట్ చేయబడ్డాయి. అంటే కేసు అంతా అయిపోయి, ఎంక్వయిరీ అయిపోయి చివరకు కాన్ఫిస్కేట్ చేయబడినవి 3251. ఆక్షన్ వేయబడినవి 851. సెక్యూరిటీ తీసుకుని ఇంటీరిమ్ కస్టడీలో విడుదల చేయబడిన వాహనాలు 2112. విచారించి వదిలివేయబడిన వాహనాలు 900. జిల్లాల్లో కార్యాలయాల్లో ఉన్న వాహనాలు 2799 అంటే ఇవి ఇంకా ఆక్షన్ వేయలేదు. మిగిలి ఉన్నాయి. 821 వాహనాలు వేలం వేయగా లభించిన ఆదాయం రూ. 45,42,381 లు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– నేను మంత్రిగారిని ఒక ప్రశ్న అడగడం జరిగింది. దాని విషయంలో వక్రీకరించి చెప్పడం జరిగింది. నేను మీ ద్వారా మనవిచేసేది ఏమంటే వారి జవాబులో క్లియర్‌గా ఉంది. దొంగ సరుకు రవాణా చేస్తుంటే ఆబ్కారీ అధికారులు జప్తు చేశారని. రూ. 40 నుంచి 50 కోట్ల విలువ గల 10 వేల వెహికిల్స్ అని చెప్పడం జరిగింది క్లెయిమ్ వాహనాలు వివిధ జిల్లాల్లో ప్రధాన స్థానాల్లో నిరుపయోగంగా పడి ఉన్న విషయం వాస్తవమా అంటే లేదని చెప్పడం జరిగింది. అయిన తరువాత 15.1.95 నుంచి 28.2.98 వరకు గల కాలంలో 9052 వాహనాలు స్వాధీనం చేసుకోవడం అయిందని చెప్పడం జరిగింది. ఇందకు సంబంధించిన వివరాలు సభా సమక్షమంలో ఉంచబడ్డాయి అన్నారు. 9062 అని సభా సమక్షంలో ఉంచడం అయింది. క్లెయిమ్ అయినవి., కేసుల డిస్పోజ్ చేసినవి తరువాత చెప్పడం జరిగింది. దాని వల్ల నేను చెప్పడం జరిగింది. ఈ ప్రశ్నకు సమాధానం వ్రాసేటప్పుడు ఎవరైతే ఉన్నారో ఈ దొంగ సరుకు స్వీకరించి చెప్పడం జరిగిందా అన్న మాట మీ ద్వారా అడుగుతున్నాను. వెహికిల్స్ విలువ ఎంత? మద్య నిషేధం

పెట్టినప్పుడు ఇవి పట్టుకోవడం జరిగింది. మద్య నిషేధం సమయంలో వెహికిల్స్ సీజ్ చేయడం జరిగింది. మద్య నిషేధం ఎత్తేశారు. గల్లీ గల్లీలో 10 వైన్ షాప్స్ ఉన్నాయి. ఇప్పుడు మంచినీళ్ళు దొరకడం లేదు కాని బీర్, బ్రాంది, సారా విచ్చలవిడిగా సప్లయ్ చేయడం జరుగుతోంది.

(అంతరాయం)

ఈ ప్రభుత్వం మద్య నిషేధం పేరు చెప్పి అధికారంలోకి వచ్చింది.

(ఈ సమయంలో మైకు ఆపివేయడం జరిగింది)

మైక ఇవ్వకుంటే ఎలా మేడమ్. నేను ఇంకా ప్రశ్న వేయలేదు.

ఛైర్‌పర్సన్:– మీరు ప్రశ్న అడిగారు. సేమ్ రిపీట్ చేస్తుంటే ఎలా? ప్రశ్న అడగాలి కాని, ఉపన్యాసం ఇవ్వకూడదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మంచినీళ్ళు దొరకడం లేదు కాని బీరు, బ్రాంది దొరుకుతోంది. వారు తప్పుడు సమాధానం చెబితే మేము ఏమి చేస్తాము? అందుకని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మద్య నిషేధం ఎత్తేశారు. ఎవరి వెహికిల్స్ వారికి అప్పచెబుతారా? లేదా?

శ్రీ ఎన్. రఘురామ్:– వారు ప్రశ్న వేయడం జరిగింది. దానికి నేను జవాబు చెప్పడం జరిగింది. ఈ ప్రశ్న నుంచి మళ్లీ మద్య నిషేధం పాలసీలోకి వెళుతున్నారు. సభ్యులు దానికి జవాబు కావాలంటే ఇవ్వాళ డిమాండ్ ఉంది దాని మీద మాట్లాడి సమాధానం తీసుకోవచ్చు. ప్రస్తుతానికి వెహికల్స్‌కు సంబంధించినంతవరకు కాన్ఫిస్కేట్ చేయబడిన వాహనాలు ఆక్షన్ చేసే పద్ధతి అమలులో ఉంది తప్ప వేరే పద్ధతి అమలులో లేదు.

ఛైర్ పర్సన్:– ఆల్‌రెడీ 10.5 గంటలయింది. సింగిల్ సప్లిమెంటరీ ఓన్లీ.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– మూడు సంవత్సరాల్లో 9062 వెహికిల్స్ సీజ్ చేయడం జరిగింది. దానిలో 3250 వెహికిల్స్ రిటర్న్ చేశామన్నారు. వెహికిల్స్‌కు సంబంధించినంత వరకు డ్రైవర్స్ ఉన్నారు. కంట్రాబ్యాండ్ గూడ్స్‌ని ట్రాన్స్‌పోర్ట్ చేసే పర్సన్స్ ఉన్నారు. వారిలో ఎంతమందిని అరెస్ట్ చేశారు? ఎంతమంది మీద కేసులు పెట్టారు? ఎంతమంది మీద కన్విక్షన్ వచ్చింది? ఆ విషయం కనుక చెప్పగలిగితే ఈ కంట్రాబ్యాండ్ వెహికిల్స్‌కు సంబంధించినంతవరకు మనం ఒక కన్‌క్లూజన్‌కు రావచ్చు. రెండవది, ఈ కంట్రాబ్యాండ్ గూడ్స్ ఏవయితే ఉన్నాయో, వాటిని ఏమి చేశారు? అమ్మేశారా? డిస్ట్రాయ్ చేశారా? అమ్మితే ఎంత డబ్బు వచ్చింది?

10.10 ఉ. శ్రీ ఎన్. రఘురాం:- మేడమ్ ఛైర్‌పర్సన్, కాన్ఫిస్కేట్ చేయబడిన గూడ్స్‌ను కేసు క్లియర్ అయిన తరువాత డిస్పోజ్ చేయడం జరుగుతుంది. ఎంతమంది డ్రైవర్స్ పట్టుపడ్డారని అడుగుతున్నారు. ప్రత్యేక ప్రశ్న వేస్తే జవాబు చెబుతాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఇది ప్రశ్నలో ఒక భాగం. వెహికిల్స్‌ను సీజ్ చేసినప్పుడు ఖాళీ వెహికిల్స్‌ను సీజ్ చేయరు. డ్రైవర్స్, క్లీనర్స్, ఇతరులు వుంటారు. వెహికిల్ ఏ ప్రాంతం నుండి వచ్చిందనేది కూడా వుంటుంది. నేను ఆ డిటెయిల్స్‌లోకి పోవడం లేదు. వేరియస్ స్టేట్స్ నుండి వచ్చి వుండవచ్చు. దీజ్ ఆర్ ది మ్యాటర్స్ విచ్ రిక్వయిర్ ఆన్సర్. ఏదో చెబితే సరిపోదు. సరియగు సమాధానం చెప్పమనండి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- అధ్యక్షా, తమ ద్వారా ప్రశ్నిస్తున్నాను. కాన్ఫిస్కేట్ చేయబడిన వెహికిల్స్‌లో ప్రభుత్వ వాహనాలు వున్నాయా, ప్రభుత్వ వాహనాలు పట్టుపడినట్లయితే విచారణ జరిపారా? ప్రభుత్వం నుండి జీతభత్యాలు తీసుకుంటున్నటువంటి వారు పట్టుపడ్డారా? వారిపై తీసుకున్నటువంటి చర్యలు ఏమిటి?

శ్రీ ఎన్. రఘురాం:- అధ్యక్షా, వెంకటరెడ్డిగారు అడిగినటువంటి ప్రశ్న కేవలం వాహనాలకు సంబంధించినటువంటిది. నిరుపయోగంగా వున్నాయా? లేదా అని అడిగిన దానికి జవాబు చెప్పడం జరిగింది. ఎంతమంది అరెస్టు అయ్యారు, ఏమి చేశారు అని గౌరవ సభ్యులు అడిగారు. పట్టుపడ్డ వారిలో ప్రభుత్వం నుండి జీతభత్యాలు తీసుకున్న వారు ఎంతమంది వున్నారని దివాకరరెడ్డిగారు అడిగారు. వీటన్నింటికీ ప్రత్యేక ప్రశ్న వేస్తే జవాబు చెబుతాను.

డాక్టర్. డి.యల్. రవీంద్రారెడ్డి:- మేడం ఛైర్‌పర్సన్, 16.1.95 నుండి 98 వరకు, అంటే యిప్పటివరకు 9062 వెహికిల్స్ సీజ్ చేయడం జరిగింది. స్టేట్‌మెంట్‌ను టేబుల్‌పైన పెట్టినట్లుగా మంత్రిగారు చెప్పారు. అయితే, సెక్యూరిటీ తీసుకొని ఎన్ని సీజ్ చేసిన వెహికిల్స్‌ను రిలీజ్ చేసింది, ఎన్ని డిస్పోజ్ అయింది వివరాలు అందులో యివ్వలేదు. జనరల్‌గా చెప్పారు. సెక్యూరిటీపై ఏ బేసిస్ మీద రిలీజ్ చేశారు? హైకోర్టు ఆర్డర్ మీదనా లేక ఎక్సయిజ్ డిపార్ట్‌మెంట్ ఆర్డరా, లేక ప్రభుత్వ ఆదేశాల మేరకా అనేది తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘురాం:- అధ్యక్షా, సీజ్ చేయబడిన వాహనాలు విచారణలో వున్నాయి. కొన్ని వెహికిల్స్ విషయంలో సెక్యూరిటీ తీసుకొని యింటీరియం కస్టడీకి విడుదల చేసినాము. అటువంటివి 2,112 వున్నాయి. వీటిని హైకోర్టు ఆర్డరు మీద రిలీజ్ చేయడం జరుగుతుంది. అదేవిధంగా డి.సి. ఎంక్వయిరీలో కూడా యిటువంటి వాహనాలను, కేస్ డిస్పోజ్ అయ్యేవరకు బ్యాంకు గ్యారంటీ యిస్తే విడుదల చేయడం జరుగుతుంది.

Chair Person:- Question No. 136 (3194) is postponed.

## చిత్తూరు జిల్లా, వాయల్పాడులో మార్కెట్ యార్డు నిర్మాణం

137–

*4116–శ్రీ చింతల రామచంద్రారెడ్డి (వాయల్పాడు):– మార్కెటింగు శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) చిత్తూరు జిల్లా, వాయల్పాడులో మార్కెట్ యార్డు నిర్మాణ ప్రతిపాదనలు ధీర్ఘకాలంగా పెండింగులో వున్న విషయం వాస్తవమేనా;

(ఆ) వాయల్పాడులో మార్కెట్ యార్డు నిర్మాణంలో జాప్యానికి గల కారణములేవి;

(ఇ) మార్కెట్ యార్డు నిర్మాణానికి భూమిని సేకరించారా;

(ఈ) అయినచో, ఈ విషయమై ప్రభుత్వం తీసుకొన్న చర్యఏది?

మార్కెటింగ్ శాఖామంత్రి (శ్రీ వై. ఎల్లారెడ్డి):– (అ) అవునండి.

(ఆ) భూసేకరణ ప్రొసీడింగులపై తుది నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరిగింది.

(ఇ) లేదండి.

(ఈ) భూసేకరణ పని కొనసాగుతున్నది.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, వాయల్పాడు మార్కెటింగ్ యార్డు నిర్మాణంలో యిప్పటికే ఆలస్యం జరిగింది. ఈ మార్కెటింగ్ యార్డ్ నిర్మాణం కొరకు ఎప్పటిలోగా స్థలం సమకూరుస్తారు? ఎప్పటిలోగా నిధులు సమకూరుస్తారు? మార్కెటింగ్ యార్డు నిర్మాణం ఎప్పటివరకు పూర్తి అవుతుంది?

శ్రీ వై. ఎల్లారెడ్డి:– భూసేకరణ మూడు దఫాలుగా జరిగింది. పూర్తిగా భూసేకరణ జరిగిన వెంటనే మార్కెటింగ్ యార్డ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

Chair Person:– Question No. 138 (7007) is postponed.

## గొల్కొండ ప్రాంతంలో కుళాయి నీరు కలుషితమౌట

139–

*4929–సర్వశ్రీ డి. నాగేందర్, ఎం. శశిధర రెడ్డి (సనత్‌నగర్), పి. జనార్ధన్ రెడ్డి, ఎం. కోదండరెడ్డి, డి.యల్. రవీంద్రారెడ్డి, ఇ. ప్రతాప రెడ్డి, కె. రాంభూపాల్ రెడ్డి (గిద్దలూరు):– పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలపెదరా:

(అ) హైదరాబాదు నగరంలోని గోల్కొండ ప్రాంతంలో అక్రమంగా నిర్వహించ బడుతున్న పశువధ శాలల కారణంగా, కుళాయిల ద్వారా సరఫరా అవుతున్న నీరు రక్తంతో కలిసిపోయి కలుషితమౌతున్న కారణంగా అక్కడ నివసిస్తున్న సుమారు 40 వేల మంది ఆరోగ్యానికి విపత్తు కల్గుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఈ విషయమై తీసుకొన తలపెట్టిన తక్షణ చర్య ఏది?

మునిసిపల్ పరిపాలన శాఖమంత్రి (శ్రీ టి. సత్యనారాయణ మూర్తి):– (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి. నాగేందర్:– మేడం ఛైర్‌పర్సన్, జంటనగరాలలోని పబ్లిక్ వాటర్ ట్యాప్స్ నుండి కలుషితమైన నీరు సరఫరా అవుతోంది. ముఖ్యంగా గోల్కొండ ప్రాంతంలో వాటర్ ట్యాప్స్ నుండి రక్తం రావడం జరిగిందని మంత్రిగారిని ప్రశ్నిస్తే 'లేదండి' అని జవాబు చెప్పారు. రెండవ ప్రశ్నకు జవాబుగా 'ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు'. అని అన్నారు. దీన్ని బట్టి చూస్తే మంత్రిగారు అధికారులు యిచ్చిన సమాధానాన్ని అప్రూవ్ చేసి సభముందు పెట్టడం జరిగిందనేది తెలుస్తోంది. జంటనగరాల ప్రజలు కలుషిత మంచినీటి విషయంలో ఎన్నో సందర్భాల్లో ఆవేదన తెలుపుతున్నారు. కలుషిత మంచినీటి కారణంగా అనారోగ్యానికి గురియగుచున్నారు. అసలు నీరు రావడమే గగనంగా వుంది. ఎంతో నిరీక్షణ తరువాత వచ్చే మంచినీరు కూడా కలుషితంగానో, రక్తంతో కలిసి రావడమో జరుగుతోంది. పత్రికల్లో వచ్చిన వార్తను తమ దృష్టికి తీసుకువస్తున్నాను. దీనికి సంబంధించి మంత్రిగారు ఏమి చర్య తీసకుంటారని ప్రశ్నిస్తే 'డజ్ నాట్ ఏరైజ్' అని అన్నారు. ఈ విషయాన్ని యం.డి., వాటర్‌వర్క్సుగారికి, యితర అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. ముఖ్యమంత్రిగారు ఎన్నో సర్‌ప్రైజ్ విజిట్స్ చేశారు. ఈ విషయం వారి దృష్టికి రాలేదా? జంటనగరాలకు కలుషిత మంచినీరు సరఫరా కాకుండా ఏమి చర్యలు తీసుకుంటారు? కొన్ని ప్రాంతాలలో కంటిన్యూయస్‌గా పొల్యూటెడ్ వాటర్ వస్తున్న విషయం యండి., వాటర్ వర్క్సుగారి దృష్టికి, మంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఘోషా మహల్ ప్రాంతంలోని బరాదారి, హిందీనగర్, యం.జి. నగర్, మాసాబ్ ట్యాంక్, సుందర్‌భవన్, జాంబాగ్ తోపుఖానా, సీతారాంబాగ్ పటేల్‌నగర్, మొదలగు ప్రాంతాలలో కంటిన్యుయస్‌గా పొల్యూటెడ్ వాటర్ వస్తోంది. నీరు సరిగా రాకపోవడమే కాకుండా, వచ్చే నీరు కూడా పొల్యూటెడ్‌గా రావడం జంటనగరాల ప్రజల దురదృష్టం. ముఖ్యంగా గోల్కొండ ప్రాంతంలో అక్కడ వున్న స్లాటర్ హౌస్ వల్ల ఆ రకంగా పబ్లిక్ ట్యాప్స్‌లో రక్తం వచ్చిందనే విషయం చాలామంది ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. ఇల్లీగల్‌గా నడుపుతున్న స్లాటర్ హౌస్ విషయంలో ఏమి చర్య తీసుకుంటారు? జంటనగరాల ప్రజలకు పొల్యూటెడ్ వాటర్ యివ్వవద్దని కోరుతున్నాను. అధికారులపైన ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- గోల్కొండ ఏరియాలో వాటర్ ట్యాప్స్‌లో బ్లడ్ వచ్చింది. 2.2.97 నాడు గోల్కొండ ప్రాంతంలో ఒక ప్రైవేటు ఆసామి తన ఇంటిలో రహస్యంగా పశువధ చేసి, బ్లడ్‌ను యిండివిడ్యువల్ కనెక్షన్స్ వెళ్లే ప్రాంతంలో పారబోయడం వల్ల ఏడు ఇళ్లలో ఈ విధంగా బ్లడ్‌తో కలసిన నీరు వచ్చింది. మరునాడు ఈ విషయం అన్ని పేపర్లలో వచ్చింది. సియం పేషీ నుండి క్లిప్పింగ్ వచ్చింది. సంబంధిత అధికారిని పంపి రెక్టిఫై చేశాము. స్పీకర్స్ ఛాంబర్ నుండి లేటెస్ట్ సమాచారం కావాలని అడిగారు. అది వాస్తవం కాదని, రెక్టిఫై చేశామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. మెట్రోవాటర్ వర్క్సులో 20 సంవత్సరాల నుండి 1550 కిలోమీటర్ల లైన్స్ వున్నాయి.
10.20 ఉ. అయితే మనం కొన్ని పైప్‌లైన్స్ - 4 శాతం సి.ఐ.పైప్స్, 130 కి.మీ.లను కూడా రీప్లేస్ చేశాము. మొదట వరల్డ్ బ్యాంక్ ఫేజ్‌లో ఒకసారి, రాబోయే కృష్ణా వాటర్ సెకెండ్ ఫేజ్‌లో కొన్ని ఎగ్జిస్టింగ్ పైప్స్, 20 సంవత్సరాల నుంచీ ఉన్న సి.ఐ.పైప్స్ - డిస్ట్రిబ్యూషన్ లైన్స్ కాని ఇండివిడ్యువల్ కనెక్షన్స్ కానీ ఆర్డర్ ఆఫ్ ప్రయారిటీ ప్రకారం రీప్లేస్ చేసి క్రొత్తవి వేస్తాము. గోల్కొండ విషయం అడిగారు ఛోటా బజార్ వద్ద 400 మీటర్లు - 500 మీటర్లు మొత్తం 900 మీటర్ల పైప్స్‌ను రీప్లేస్ చేయ్యడం జరిగింది.

(ఇంటరప్షన్స్)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- క్వశ్చన్ పోస్ట్‌పోన్ చెయ్యండి.

ఛైర్‌పర్సన్:- పోస్ట్‌పోన్డ్.

**IRREGULARITIES IN SMALL SAVINGS CORPORATION**

140-

*4564-Q- Sarvasri G. Veera Siva Reddy (Kondapuram) and G. Dwarakanath Reddy (Lakkireddypalli):- Will the Minister for Finance be pleased to state:

(a) the amount of income derived by the Small Savings Corporation during the last five years;

(b) whether it is a fact that the said Corporation has spent more amount on publicity and advertisements than its income;

(c) whether it is a also a fact that those advertisements are being released directly instead of through tenders;

(d) whether the Government are in receipt of complaints alleging the irregularities have taken place in the said Corporation; and

(e) if so, the steps taken by the Government after conducting an enquiry into those allegations?

Minister for Finance (Sri P. Ashok Gajapathi Raju):- (a)

| Year | Amount released by GOI as loan (Rs. in crores) |
|---|---|
| 1992-93 | 172.00 |
| 1993-94 | 337.09 |
| 1994-95 | 591.09 |
| 1995-96 | 621.38 |
| 1996-97 | 212.11 |
| 1997-98 (11/97) | 268.17 |

(b) The year-wise details of expenditure on Publicity are as follows:

| | |
|---|---|
| 1992-93 | 1,97,94,421 |
| 1993-94 | 12,70,99,780 |
| 1994-95 | 2,13,19,784 |
| 1995-96 | 44,10,903 |
| 1996-97 | 1,09,81,390 |
| 1997-98 | 1,32,60,285 |

(c) No, Sir. The release of advertisements are as per the approval of publicity Sub-Committee and the Commissioner, I & PR is one of the members.

(d & e) Having noted, the recommendations of the House Committee which was constituted in the light of the earlier proceedings of the Andhra Pradesh Legislative Assembly, Government issued appropriate orders laying down the procedures systedmatising the issue of advertisements and carrying out publicity for the Small Savings.

Sri P. Ashok Gajapathi Raju:- Madam, this is very important question because it relates to the state's finances Unfortunately no Member is asking supplementary. Therefore, I request you to postpone this question to enable some Members to ask supplementaries at a later date.

Chairperson:- Postponed ప్రతాపరెడ్డిగారూ, మాట్లాడండి·

సభా కార్యక్రమము

(ఇంటరప్షన్స్)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- బాబూఖాన్‌గారు రాజీనామా చేసినప్పుడు కొన్ని విషయాలు సి·ఎం·గారు రెయిజ చేశారు···

ఛైర్‌పర్సన్:- జనార్ధన్‌రెడ్డిగారూ, మీరు జీరో అవర్ క్రింద మాట్లాడుతున్నారా? ప్రతాపరెడ్డిగారిని మాట్లాడనివ్వండి·

(ఈ దశలో ముఖ్యమంత్రిగారు సభ నుండి నిష్క్రమిస్తూ ఉండగా)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారు వెళ్లిపోతున్నారు·

శ్రీ ఇ· ప్రతాపరెడ్డి:- ముఖ్యమంత్రిగారు వెళ్లిపోతున్నారు· వారిని చెప్పమనండి·

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవసభ్యులు వారి స్థానాలలో నిలబడి అభ్యంతరం తెలుపసాగారు)

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- మేడమ్, నేను పదేపదే విజ్ఞప్తి చేస్తున్నాను· దయచేసి సభ్యులు వినండి· దయచేసి కూర్చోవాలి· నేను విజ్ఞప్తి చేస్తున్నాను· క్వశ్చన్ అవర్‌లో తప్పకుండా ఉంటాను· మళ్లీ నేను ఒక స్టేట్‌మెంట్ ఇవ్వాలి కనుక లోపలకు వెళ్లి ఇంటర్‌మీడియెట్ ఎడ్యుకేషన్ వారితో మాట్లాడాలి· అందుకు వెళ్లి వద్దాము అనుకున్నాను· పదే పదే ఈ హౌస్‌లో కూర్చుని ఏది పడితే అది మాట్లాడుతుంటే, ప్రతి దానికి ముఖ్య మంత్రి లేరనడం, నేను బయటకు వెడుతుంటే వెళ్లిపోతున్నారని అనడం, వారు ఏది, ఎప్పుడు మాట్లాడినా ముఖ్యమంత్రి ఉండాలి అనుకోవడం సబబు కాదు· పద్ధతి కాదు· దానికి నా విచారాన్ని వ్యక్తం చేస్తూ, నేను దానిని ఖండిస్తున్నాను·

(ఇంటరప్షన్స్)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- మేడం, నాకు అవకాశం ఇవ్వండి·

Chair Person:- No, I am not allowing anybody. I have called Mr. E. Pratap Reddy to speak.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- బాబూఖాన్‌గారు రాజీనామా చేసినప్పుడు, మాట్లాడిన తరువాత అన్నారు· దమ్ముంటే, ధైర్యం ఉంటే డిస్కషన్ పెట్టండి·

Chair Person:- Mr. Pratap Reddy garu will you speak or not? Shall I give a chance to somebodyelse?

శ్రీ ఇ· ప్రతాపరెడ్డి:- సభను తప్పుదోవ పట్టిస్తున్నారు· ముఖ్యమంత్రిగారు వెళ్ళిపోతున్నారు బాబూఖాన్‌గారి విషయం రెయిజ్ చేశారు· దానికి సమాధానం చెబితే నేను నా జీరో అవర్ పాయింట్ చెబుతాను·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- బి·ఎ·సి·లో జీరో అవర్‌లో రెయిజ్ చేస్తే చెబుతామని అన్నారు· రెయిజ్ చేస్తే ముఖ్యమంత్రిగారు జవాబు ఇస్తామన్నారు· దీనిపై చర్చ జరగాలి· బి·జె·పి·కి ఏ రకంగా ముఖ్యమంత్రిగారు సపోర్ట్ చేశారు? కాంగ్రెస్ వారు మొదటి శత్రువు అని చెప్పడం జరిగింది· దీని మీద చర్చ జరగాలి·

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

Chair Person:- I have called Mr. E. Pratap Reddy to speak.

(Interruptions)

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి (పాతపట్నం):- టైం చెప్పండి·

Chair Person:- I have called Mr. E. Pratap Reddy. I will not allow except him.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- నేను బి·ఎ·సి·లో రెయిజ్ చేశాను·

శ్రీ ఇ· ప్రతాపరెడ్డి:- వారు అడిగిన దానికి సమాధానం చెప్పిన తరువాత, నేను జీరో అవర్ అవకాశాన్ని వాడుకుంటాను·

ఛైర్ పర్సన్:- జీరో అవర్ మెన్షన్ చేయ్యాలంటే చెయ్యండి· లేకపోతే నేను వేరే పార్టీ వారికి అవకాశం ఇవ్వవలసి ఉంటుంది·

(ఇంటరప్షన్స్)

నో. చౌహాన్‌గారూ మీరు చెప్పండి. జీరో అవర్ పాయింట్ చెప్పండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారు చెప్పారు. బాబూఖాన్‌గారి రాజీనామా విషయంలో చెబుతామన్నారు. ధైర్యం లేదా?

శ్రీ కె. విద్యాధరరావు:- అప్పుడు మాట్లాడతామంటే కాంగ్రెస్ వారే పారిపోయారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారే పారిపోయారు. డిస్కషన్ పెట్టమనండి.

శ్రీ కె. విద్యాధరరావు:- సబ్జెక్టు ఏమీ లేదా? ఇదేనా ఇంపార్టెంట్ సబ్జెక్టు?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇది ఇంపార్టెంట్.

Chairperson:- Please resume your seats. I am not allowing anybody.

శ్రీ ఎం.టి. చౌహాన్ (దేవరకొండ):- సభ ఆర్డర్‌లో ఉంచండి. ఆర్డర్‌లో లేకుండా ఎట్లా?

Chairperson:- Mr. Pratap Reddy garu do you want to speak? వెంకటరెడ్డిగారూ మీ మెంబర్స్‌కి సజెషన్ ఇవ్వండి. ఛైర్‌కి కోఆపరేషన్ ఇవ్వాలి. లేకపోతే ఇబ్బంది వస్తుంది. చౌహాన్‌గారూ మాట్లాడండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం.టి. చౌహాన్:- దేవరకొండ నియోజకవర్గంలో విద్యుత్‌కు సంబంధించి...

(కాంగ్రెస్ పార్టీ నుండి తీవ్ర అంతరాయం)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- మేడం, మీరు టైం అన్నా చెప్పండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. మేడం మైక్ ఇవ్వండి. చెప్పనివ్వండి.

ఛైర్ పర్సన్:- ఇది జీరో అవర్. ప్రతాపరెడ్డిగారూ మీరు మాట్లాడతారా, లేదా? చెప్పండి.

10·30 ఉ· శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– ఏమి మాట్లాడుతారండి? ఏమిటి ఇది? బషీరుద్దీన్ బాబూఖన్ రాజీనామా పెట్టినప్పుడు ఆ రోజు ముఖ్యమంత్రి చెప్పాడు· దాని మీద చర్చ జరపుతామని చెప్పడం జరిగింది· స్టేట్‌మెంట్ ఇస్తానన్నాడు· దమ్ముంటే ధైర్యం ఉంటే···

(ట్రెజరీ బెంచీల నుండి తీవ్ర అంతరాయం)

ఏమి మాట్లాడుతున్నారు? పిలవండి మీ ముఖ్యమంత్రిని, మాట్లాడతాం· పరుగెత్తుకొని పోయాడు ···

(అంతరాయం)

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– ఆ రోజు ముఖ్యమంత్రిగారు ఒప్పుకొన్నారు మేడమ్·

ఛైర్‌పర్సన్·– ప్లీజ్ కోపరేట్ చేయండి·

శ్రీ ఎం· కోదండరెడ్డి:– మేడమ్, మేము కోఆపరేట్ చేయడానికి సిద్ధంగా ఉన్నాం· కాని మాది ఒక సబ్మిషన్·

**Chair Person:- I am not allowing anybody to speak in this regard. I have called Mr. E. Pratap Reddy to speak.**

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– ముఖ్యమంత్రిగారు ఒప్పుకొన్నారు మేడమ్·

ఛైర్‌పర్సన్:– ప్రతాపరెడ్డిగారు మాట్లాడండి····

శ్రీ ఇ· ప్రతాపరెడ్డి:– మేడమ్ మాట్లాడుతాను· నేను రెయిజ్ చేయబోయేది చాల ముఖ్యమైనది· కాని హౌజ్ ఆర్డర్‌లో లేదు ····

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు తమ తమ స్థానాల వద్ద నిలబడి ఉన్నారు)

Chair Person:- Please resume your seats. దయచేసి మీ సీట్లలో మీరు కూర్చోండి· ప్రతాపరెడ్డి మాట్లాడండి·

శ్రీ ఎం· కోదండరెడ్డి:– మేడమ్ దాని కన్నా ముందు ఒక సబ్మిషన్ అమ్మా· ఈ హౌజ్‌లో ఒక సందర్భంగా ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేశారు· ఇప్పుడు మా సూచన ఏమిటంటే ·· వినండమ్మా, తరువాత మీరు నిర్ణయం తీసుకోండి· మా సబ్మిషన్ ఏదో ముందు వినండి·

ఛైర్ పర్సన్:- జీరో అవర్‌లో ఇవ్వనండి. నేను ప్రతాపరెడ్డిని మాట్లాడమన్నాను. ప్రతాపరెడ్డిగారు మాట్లాడండి.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- మాట్లాడుతాను మేడమ్. కొన్ని వేల మంది భూమి మీద ఆధారపడి ఉన్నారు....

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఛైర్ పర్సన్:- మీరు కోఆపరేట్ చేయాలండి ...

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ఎస్. తప్పకుండా చేస్తామమ్మా ...

ఛైర్ పర్సన్:- నేను ప్రతాపరెడ్డిగారికి అవకాశం ఇచ్చాను.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- మేడమ్ మీరు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొంటాం. కాని హౌజ్ ఆర్డర్‌లో లేదు ....

శ్రీ ఎం. కోదండరెడ్డి:- దాని కన్నా ముందు ఒక సబ్మిషన్ ...

Chair Person:- I have called Mr. E. Pratap Reddy to speak. Let him speak.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మేడమ్, ముఖ్యమంత్రి అన్నదానికి మేము చెప్పాలా, వద్దా? న్యాయం చెప్పండి. న్యాయం ఉండాలి కదా. మా మీద అలిగేషన్ పెట్టి చటుక్కున ఆయన (ముఖ్యమంత్రి) వెళ్లిపోయాడు.

ఛైర్ పర్సన్:- వెంకటరెడ్డిగారూ కోఆపరేట్ చేయాలి.

Sri Gade Venkat Reddy:- We are definitely cooperating with you.

ఛైర్ పర్సన్:- వెంకటరెడ్డిగారూ దయచేసి కూర్చొండి.

Sri Gade Venkat Reddy:- We are prepared to co-operate with you. There is no doubt about that. But when the Chief Minister has made certain remarks against us, you should allow us to respond.

ఛైర్ పర్సన్:- కాదండి వెంకటరెడ్డిగారూ, మీరు కోఆపరేట్ చేయాలి.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- తప్పకుండా· We are not objecting. We are ready to co-operate with you. The Chief Minister has made allegations against us. It is our duty to respond.

ఛైర్ పర్సన్:- ప్రతాపరెడ్డిగారిని పిలిచాను· దయచేసి మీరు కూర్చోండి· ప్రతాప రెడ్డి మాట్లాడండి·

శ్రీ ఇ· ప్రతాపరెడ్డి:- మాట్లాడుతాను· ఎందుకు మాట్లడను· మా సమస్యలు చెప్పకోవడానికే అసెంబ్లీకి వచ్చాం·

Sri Gade Venkat Reddy:- Madam, we are co-operating with you. But, one submission. Just one minute.

ఛైర్ పర్సన్:- వెంకటరెడ్డిగారూ, దయచేసి కూర్చోండి· ప్రతాపరెడ్డిగారూ మాట్లాడండి····

శ్రీ ఇ· ప్రతాపరెడ్డి:- నేను మాట్లాడుతాను· కాని ఈ సమస్య ఏదో పరిష్కారం అయితే మాట్లాడుతాను·

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మేడమ్ వన్ సబ్మిషన్· ముఖ్యమంత్రిగారు మా మీద అలిగేషన్ పెట్టి వెళ్ళిపోయారు· వారు ఏదో మంచి కార్యక్రమాలు చేస్తుంటే, మేము అడ్డు పడుతున్నాం అనే మాట అన్నారు· He has made that remark. Therefore, you should allow us to respond.

Chair person:- Please co-operate with the Chair. Mr. Pratap Reddy garu, you please speak. I have given you an opportunity to speak.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- మా రిక్వెస్ట్‌ను మీ ముందు పెడతాం· మీరు ఒప్పకొంటే ఒప్పకోండి లేకపోతే లేదు· ముఖ్యమంత్రిగారు హౌజ్‌లోనే చెప్పడం జరిగింది· చర్చకు పెడతామన్నారు· కాబట్టి చర్చించమని చెపుతున్నాం· ఎందుకు వెళ్ళిపోతున్నారు?

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:- ఇది ఎన్·టి·ఆర్· పాలసీ అని చెప్పి, డిస్కస్ చేద్దామని అన్నారు·

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మేడమ్, ఒక విషయం మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను· ఆనాడు జరిగిన సంఘటనను మీకు జ్ఞాపకం చేస్తున్నాను· ఆ రోజున అపోజిషన్ పార్టీ వాళ్ళు ఎవరూ చర్చించుదామన్న వాళ్ళు లేరు· ముఖ్యమంత్రి స్వయంగా దీని విషయంలో

చర్చ పెడితే బాగుంటుందంటే, అందరు లీడర్లు ఒప్పుకొన్నారు. కాబట్టి ఇప్పుడు ఎందుకు చర్చకు పెట్టరని జనార్ధన్‌రెడ్డిగారు లేవనెత్తారు. ఆయన మా మీద నింద వేసి పోయారు. ప్రభుత్వ విధానాల అమలుకు, హౌజ్‌లో కార్యక్రమాలు సజావుగా జరగడానికి, పబ్లిక్ ఇష్యూస్ చర్చించడానికి we will always co-operate with the Government. అయితే ఈ విధంగా నిందలు, అభాండాలు వేయడం మంచిది కాదు ....

శ్రీ పి. అశోకగజపతి రాజు:- మేడమ్ స్పీకర్ ...

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మీలాగా నిందారోపణలు చేయడం లేదు.

Chair Person:- (Addressing the Minister for Finance):- Do you want to say anything in this regard.

Sri P. Ashok Gajapathi Raju:- Yes Madam, this is another example of wasting the time of the House. This Government is not going back on any issue that comes before this august House. But this is not the way of dealing with the issues. Converting this House into Post Office is not correct. If any Member has any problem about the agenda or business of the House, they are at liberty to approach the Chair and sort it out, but not on the Floor of the House. Madam Chair person, we have wasted about 10 hours i.e. total 2 full days costing Rs. 13.00 lakhs. ఇదే వారి బిహేవియర్. కావాలంటే మీరు స్పీకరుతో మాట్లాడి ఏదైన అజెండాలో పెట్టించుకొని, ఇక్కడ చర్చించడానికి మాకేమి అభ్యంతరం? వచ్చి ఇట్లా టైమ్ వేస్ట్ చేయడం తప్ప, ఇంకా ఏమి చేత కాదు.

10.40 ఉ. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రి ఒకటి మాట్లాడుతాడు. లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ ఒకటి మాట్లాడుతాడు. అర్థం లేకుండా మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

(కాంగ్రెసు పక్షానికి చెందిన సభ్యులందరూ లేచి అందరూ ఒక్కసారిగా మాట్లాడటానికి ప్రయత్నించారు)

(శ్రీ ఇ. ప్రతాపరెడ్డి, శ్రీ డి. నాగేందర్, శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి, శ్రీ కె. లక్ష్మీనారాయణ, శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి, డా.డి.ఎల్. రవీంద్రారెడ్డి, శ్రీ జి. వెంకటరెడ్డి, శ్రీ కె. రామభూపాలరెడ్డి, శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు, శ్రీ ఎం. నారాయణరెడ్డి స్పీకర్ పోడియం వద్దకు వెళ్ళారు.)

(అంతరాయం)

Chair Person:- Please resume your seats. I am not allowing anybody to speak. యాక్షను మీద రియాక్షను వస్తుంది· Please take your seats. మీరు వెళ్ళండి, మీ సీట్సులో కూర్చోండి· నేను చెప్పాల్సింది చెబుతాను· Please resume your seats. I am very sorry. This is not the way. నేను ఎలవ్ చేయకుండా మీరు, వాళ్ళు కూడా మాట్లాడుతున్నారు· మీరు మీ సీట్సుకు వెళ్ళి కూర్చోండి· You cannot argue with the Chair standing at the Podium. హౌసులో మీరొక్కరే మెంబర్సు కాదు· మెంబర్సంటే మీరొక్కరేనా? I am sorry. Please resume your seats. You cannot ask me from here. You have to co-operate with the Chair. హౌసులో వున్న అందరి హక్కులూ ప్రొటెక్టు చేయాల్సిన బాధ్యత వుంది· మీరు వెళ్ళి కూర్చోండి· అందరూ కూల్ డౌను కావాలి· నేను గౌరవ సభ్యులందరికీ ఒకటే మనవి చేస్తున్నాను· సభ్యులందరూ కూడా ఛెయిర్‌కు కోఆపరేట్ చేయాల్సిన అవసరం వుంది· సభలో వుండే ప్రతి ఒక్క సభ్యుడికీ రెస్పాన్సిబిలిటీ వుంది· ఒకరు కామెంట్ చేస్తే మిగిలిన వారు రియాక్టు అవుతారు· బాధ్యత కలిగిన ఫ్లోర్ లీడర్ జనార్ధన్‌రెడ్డిగారికి అవకాశం యిచ్చాను· జీరో అవర్ కంటే ముందు మాట్లాడాలంటే వెంకటరెడ్డిగారికి అవకాశం యిచ్చాను· తర్వాత లెజిస్లేటివ్ ఎఫైయిర్స్ మినిస్టర్‌గారు వారు చెప్పాల్సింది చెప్పారు· తర్వాత ప్రతాపరెడ్డిగారు జీరో అవర్లో మాట్లాడాలంటే వారిని మాట్లాడమన్నాను· ఫ్లోర్ లీడరుగా వుండి వారావిధంగా మాట్లాడితే మిగిలినవారు రియాక్టు అవుతారు· దయచేసి నేను మనవి చేసేది మీరందరూ కూడా ఛెయిర్‌కు కోఆపరేట్ చేయాలని రిక్వెస్టు చేస్తూ జీరో అవర్లో ఇ· ప్రతాపరెడ్డిగారిని మాట్లాడమని చెబుతున్నాను·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- ఇది ప్రొస్టాఫేసని ఆయన అంటున్నాడు·

(Interruptions)

ఛైయిర్ పర్సన్:- శ్రీనివాస్‌యాదవ్‌గారూ, కూర్చోండి·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారిని స్టేట్‌మెంటివ్వమని చెప్పండి· మేము వద్దని చెప్పలేదు·

Sri P. Ashok Gajapathi Raju:- Madam, you have rightly observed and said certain things that if people talk something one should also face reaction. This is perfectly correct and this is healthy parliamentary practice. Unfortunately, one section of the House is holding the entire House to ransom. This is an unfortunate situation. I appeal to this august House.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మేడం స్పీకర్, నేను యింతకుముందే చెప్పాను. హౌసులో అంగీకరమూ వున్నాం. ఒక డిస్కషన్ వచ్చినప్పుడు గవర్నమెంటు చాలా క్లియర్‌గా యిమీడియెట్‌గా జీరో అవర్ తర్వాత స్టేట్‌మెంట్ చేయడానికి సంబంధిత ఆఫీసరును పిలిచి, రెడీ చేసుకుని, యూనియన్ లీడర్సుతో కూడా డిస్కషన్ చేయడానికి నేను వెడుతూ వుంటే ఏ విధంగా ప్రవర్తించారో మీరు చూశారు. వెడుతూవుంటే పారిపోతున్నారని సభ్యత లేకుండా మాట్లాడటమనేది ఏ విధంగా వుంటుందో ఆలోచించవలసిన అవసరం వుంది. డెమాక్రసీలో ప్రతిపక్ష పార్టీలకు అడిగే అధికారం వుంది.

10.50 ఉ. అధికార పార్టీకి సమాధానం చెప్పే హక్కుగానీ, ఇన్ఫర్మేషన్ లేకపోతే తీసుకొనివచ్చి చెప్పే సమయం కానీ ఉంటుంది. ఏ మాత్రం ఆలోచన లేకుండా ప్రవర్తించడం మంచిది కాదు.

(ఇంటరప్షన్స్)

నేను మీ ద్వారా ప్రతిపక్ష పార్టీ నాయకులకు విజ్ఞప్తి చేసేది సభా సంప్రదాయాలు ఇవే అనుకొంటే నాకేమీ అభ్యంతరం లేదు. సభా నాయకుడికి ఇదే గౌరవం ఇస్తామని అనుకొంటే కూడా నాకు అభ్యంతరం లేదు. నేను మాట్లాడుతున్నా, ఎవరు మాట్లాడుతున్నా లేచి రన్నింగ్ కామెంటరీ చేయవచ్చు, లేచి మాట్లాడవచ్చు ఏమయినా చేయవచ్చు అనుకొంటే దానికి కూడా నేను ఏమీ అనుకోవడం లేదు. ఈ గౌరవం, మీకు, నాకు అలాగే సభ గౌరవంగా నిర్వహించడానికి అని ప్రతిపక్షనాయకులు గుర్తించాలని కోరుకొంటున్నాను. ఒక ముఖ్యమంత్రిగా నేను బాధ్యత నిర్వహించాలి కాబట్టి బాధ్యత నిర్వహించడానికి లేస్తే మీరు ఏ విధంగా ప్రవర్తించినా ప్రజలకోసం భరించడానికి సిద్ధంగా వున్నానని మనవి చేస్తున్నాను. మీరు ఎన్ని చెప్పినా వినడానికి సిద్ధంగా వున్నాను.

ఛైర్ పర్సన్:– ఇది ఇంతటితో ఆపి మనం జీరో అవర్ మొదలుపెడితే బాగుంటుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:– మేడం స్పీకర్, ఇంతకుపూర్వం కూడా మీ ఎటెన్షన్ డ్రా చేయడం కోసం ఈ హౌస్‌లో సభా కార్యక్రమాలు స్థంభింపచేయబడిన తరువాత రిక్వెస్ట్ చేశాము. దురదృష్టవశాత్తు మా చూపులతో మిమ్ము ఆకర్షింపలేకపోయాము. మేము అడిగాము, రామయ్యగారు కూడా అడిగారు. మా వైపు నుండి ఏమయినా చెప్పడానికి అవకాశం కల్పించితే ఎప్పుడూ చెప్పేవాళ్ళం. చీఫ్ మినిస్టరుగారు ఒక విషయం ప్రస్తావించారు. అందరినీ అడిగారు. మా వైపు నుండి మా వామపక్షాలకు సంబంధించినంతవరకు ఇతరపార్టీల సభ్యులు ఎవరు మాట్లాడినా వీలయినంత వరకు మీ ఎటెన్షన్ డ్రా చేసి మాకు మాట్లాడడానికి అవకాశం వచ్చినప్పుడు మాట్లాడడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఎప్పుడు కూడా సభా నాయకునికి ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వాలని కోరుతున్నాను. ఇవతల నుండి ప్రతిపక్ష నాయకులు ఏదయినా ఇస్యూ మీద మాట్లాడ డానికి అవకాశం ఇమ్మని అడిగినా ఇదే సంప్రదాయాన్ని మీరు పాటించడానికి ప్రయత్నం చేస్తే మాకు తేలిక అవుతుంది. ఇందాక హౌస్‌లో ఆ విషయం జరిగినప్పుడు నేను లేను.

గారిపోతున్నారు అని అనడం చాలా బాధాకరమయినదే. నేను వచ్చిన తరువాత వారు లేచి బయటకు రండి అంటే వేరు లేచిబయటకు రండి అని రెండు వైపుల నుండి వింటున్నాము. వీరు కుర్చీలో కూర్చొని, అశోక గజపతిరాజుగారు ఉంటే మేము శాసనసభ నడిపిస్తాము. వాళ్లను బయటకు పంపే మార్గం ఏదో అది చేయండి. మేము కూడా సఫిషియంట్ స్ట్రెంగ్త్ వున్నాము. సభా సంప్రదాయాలు బాగా తెలుసు. వారు ఇక్కడ వున్నప్పుడు కూడా చెప్పే వాళ్లం. వేళ్ళు అక్కడ వున్నప్పుడు కూడా చెప్పేవాళ్లం. సభా సంప్రదాయాల గురించి, ప్రజా సమస్యలు డిస్కస్ చేయడానికి ప్రయత్నం చేద్దాము. ముఖ్యమంత్రిగారు సమాచారం ఇస్తానని అన్నారు. అది రాగానే చర్చించడానికి సిద్ధంగా వున్నాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మేము లేస్తే వద్దనే పాయింట్ ఎందుకండీ? మేము మాట్లాడవద్దా చెప్పండి.

ఛైర్ పర్సన్:- ఇప్పటికే 11.00 గంటలు అయింది. జీరో అవర్ మొదలు పెడదాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నాకు అవకాశం ఇవ్వండి.

(ఇంటరప్షన్స్)

మేడం, ఒక్కసారి ముఖ్యమంత్రిగారిని వెనుకకు మళ్లీ చూడమనండి గొడవ ఎవరు చేస్తున్నారో.

ఛైర్ పర్సన్:- నేనయితే వింటున్నాను కదా చెప్పండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇదేనా పద్ధతి? సభా సంప్రదాయాలను కాపాడాలనే ఉద్దేశ్యం మాకు కూడా ఉంది.

(ఇంటరప్షన్స్)

మేము కూడా ముఖ్యమంత్రిని గాని, గౌరవ మంత్రులను గానీ, గౌరవ శాసనసభ్యులను గానీ గౌరవించడం మా బాధ్యతగా భావిస్తాం. టిపిసి మీటింగ్‌లో బాబూఖాన్‌గారు రాజీనామా చేసినప్పుడు, ముఖ్యమంత్రిగారు టిజెపి మద్దతు విషయంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారు కాంగ్రెస్‌పార్టీ మా మొట్టమొదటి శత్రువు అని చెప్పినదాని విషయంలో మాకు అవకాశం ఇవ్వలేదు. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నారు. మాకు అవకాశం ఇవ్వాలని

అడిగినప్పుడు దీని మీద రెండు గంటలు చర్చకు సిద్ధంగా వున్నానని ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది· అది ప్రతిపక్ష నాయకులు కోరలేదు· చర్చకు సిద్ధంగా వున్నానని ముఖ్యమంత్రిగారు చెప్పారు· బిఏసి మీటింగులో నేను అది రెయిజ్ చేశాను· దానికి ముఖ్యమంత్రిగారు రాలేదు· అశోక్ గజపతి రాజుగారు వచ్చారు· నేను బిఏసిలో రెయిజ్ చేసినప్పుడు హౌస్‌లో రెయిజ్ చెయ్యండి ముఖ్యమంత్రిగారు ఏమి చెబుతారో వినండి అని స్పీకర్‌గారు చెప్పారు· ముఖ్యమంత్రిగారు వెళ్ళిపోతున్నారు మరి జవాబు చెప్పాలని అడగడం తప్పా? కావాలంటే రికార్డు చూడండి· ముఖ్యమంత్రిగారిని నిన్న ఇంటర్‌మీడియట్ సెంటర్స్ విషయంలో ఆఫీసర్స్‌ను పిలిపించి చర్చించడానికి వెళుతున్నామని అంటున్నారు· మేము దానిపై ఎడ్జర్నమెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది· చర్చ జరగాలని కోరుతున్నాము· లేబర్ మినిస్టర్ లేచి నువ్వు బయటకు రా అన్నారు· రోజూ ఆయన నియోజకవర్గంలో తిరుగుతూనే వుంటాను· ఆయన డ్రామా చేయవలసిన అవసరం లేదు· ధైర్యం వుంటే సెషన్ కాగానే కావాలంటే సెషన్‌కంటే ముందే వెళతాను· ధైర్యం వుంటే, ప్రతిదానికీ సిద్ధంగా వున్నామని మనవిచేస్తున్నాను·

ఛైర్ పర్సన్:- నేను అవకాశం ఇచ్చానని అసలు సంగతి చెప్పకుండా ఏదో మాట్లాడు తున్నారు· మీకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి· సభలో అందరూ దయచేసి వినండి· The Hon'ble Speaker decided not to have discussion on party policies.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ప్రతిపక్ష నాయకులు మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వాలి కదా సార్·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- ఒక్క నిముషం నన్ను అపీల్ చేయనివ్వండి· అరగంట సమయం వృథాచేశాము· ఇట్లాచేస్తే బయట ప్రపంచం ఏమనుకుంటున్నారో తెలియని పరిస్థితికి వస్తున్నాము· ఇంతకుముందే జనార్ధన్‌రెడ్డిగారు చెప్పారు· రాఘవ రెడ్డిగారు కావాలంటే రెండు గంటల సమయం తీసుకొని స్టేట్‌మెంట్ ఇప్పించండని అడిగారు· కావాలంటే ఇప్పుడు చెప్పమంటే చెప్పడానికి సిద్ధంగా వున్నాను· రెండు గంటల సమయం తీసుకొని రిటెన్ స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత మాట్లాడుతాము అంటే కూడా దానికే సిద్ధంగా వున్నాను· దానికి రాఘవరెడ్డిగారు ఒప్పుకున్నారు·

(అంతరాయం)

11·00 ఉ· There is record. అరిస్తే కాదు· అందుకే చెబుతున్నాను· ఊరికే గట్టిగా మాట్లాడితే అవాస్తవాలు వాస్తవాలు అయిపోవు· దానికేమీ భయపడనక్కర లేదు విషయాలు మీరు చెప్పిన తరువాత నేను బాబూఖాన్‌గారిని రమ్మని చెప్పి, ఆయనచేత స్టేట్‌మెంట్ ఇప్పించిన తరువాత మనమందరమూ డిస్పర్స్ అయి వెళ్ళిపోయాము· వాస్తవాలు ఆ విధంగా వుంటే మళ్ళీ ఇప్పుడు వచ్చి ముఖ్యమంత్రిగారు 2 గంటలు, 4 గంటలు మాట్లాడతామని అన్నారు, ఇప్పుడు వెనుకకు పోతున్నారని చెప్పడం మంచిది కాదు·

ఆ రోజు నేను చెప్పింది, స్టేట్‌మెంట్ కావాలంటే 2 అవర్స్ టైమ్ ఇవ్వమని, అది కాకపోతే ఇమ్మీడియట్‌గా డిస్కస్ చేయాలంటే 'సుమోటో'గా చేస్తానని చెప్పడం జరిగింది. అదే చేసాను. అది కంప్లీట్ అయింది.

ఇప్పుడు కూడా నేను అపీల్ చేస్తున్నాను. ఎవరైనా మెంబర్స్ తప్పు మాట్లాడినా , ఎమోషన్‌లో మాట్లాడినా దానిని మనం ఖండించవచ్చు. కాని "నువ్వు బయటకు రా, నేను బయటకు వస్తా, తేల్చుకుందాం' అని ఒక ఫ్లోర్‌లీడర్‌గా వున్నవారు మాట్లాడడం మంచి పద్ధతి కాదు. ఒకవేళ మామూలు వ్యక్తులు ఆ రకంగా మాట్లాడవచ్చునేమో కాదని ఫ్లోర్ లీడర్‌గా వుండి రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయడం మంచిది కాదని మనవిచేస్తున్నాను.

నేను ఇంకొకటి కూడా అపీలు చేస్తున్నాను. రాష్ట్రం మొత్తం ప్రజలు టి.వి.లలో చూస్తున్నారు. ఇక్కడ ఏమి జరుగుతోందో, మనం ఏమి చేస్తున్నామో అందరూ టి.వి.లలో చూస్తున్నారు. మీరు ఎంత సమయమైనా సరే, లేనిపోనివారికి కేటాయిస్తే, ఈ రోజు మేము కూడా 213 మందిమి వున్నాము, మీరు 26 మందో లేక 30 మందో వున్నారు. ఇక్కడ అరుపులు కాదు, ప్రజా సమస్యల గురించి మాట్లాడుకుందాము ప్రజా సమస్యలను చర్చించుకుందామని విజ్ఞప్తి చేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

(కాంగ్రెస్ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

Chair Person:- Speaker decided not to have a discussion on party policies. No discussion will be allowed. It was stated by the Hon'ble Speaker in the meeting of the Business Advisory Committee. No question of allowing discussion. Now Zero Hour.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఈ విధంగా చెప్పడం మంచిది కాదు. మీరు ప్రొసీడింగ్స్ చూడాలి.

Chair Person:- I don't give my opportunity to anybody in this regard. I am not allowing anybody in this regard.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఇట్లా అయితే ఎట్లా మేడమ్?

ఛెయిర్ పర్సన్:- అందరికీ అవకాశం ఇవ్వడం జరిగింది. ఫస్టు మీకు నేను అవకాశం ఇచ్చాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- సి.ఎం.గారు ఇప్పుడు ఒక మాట అన్నారు. నేను అలా మాట్లాడ లేదని ....

(అధికార పక్ష సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

ఛైయిర్ పర్సన్ - మీ ఫ్లోర్ లీడర్‌కు నేను అవకాశం ఇవ్వడం జరిగింది ఈ రోజు మనకు లెంగ్త్ డిస్కషన్ ఉంది కృష్ణా వాటర్ మీద డిస్కషన్ వుంది, రెవిన్యూ డిమాండ్లున్నాయి మనం పాస్ చేసుకోవలసిన అవసరం వుంది. మీరు కోపరేట్ చెయ్యాలి ఛైయిర్‌కు.

శ్రీ పి రామయ్య (నిడుమోలు):- మేడమ్, మీరు ఇందాక ఏదో రూలింగు ఇచ్చినట్లున్నారు మాకు సరిగ్గా వినపడలేదు, మరొకసారి చెప్పండి.

Chair Person:- The Hon'ble Speaker decided not to have a discussion on party policies. So, no discussion will be allowed. It was stated by the Hon'ble Speaker in the B.A.C. meeting. So, no question of allowing the discussion.

(Interruptions)

Already I have given my ruling. I am not allowing anybody to speak in this regard.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి - మేడమ్, మా ఒపీనియన్ కూడా వినండి

(ప్రతిపక్ష సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

ఛైయిర్ పర్సన్:- మీరు బి.ఎ.సి.లో ఒకటి మాట్లాడి, ఇక్కడ ఇంకొకరకంగా మాట్లాడితే ఎట్లా? దయచేసి మీరంతా కోపరేట్ చెయ్యాలి ఇది జీరో అవర్ ప్రతాప రెడ్డిగారూ, మీరు మాట్లాడండి.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- సమస్య పరిష్కారం కాకుండా మాట్లాడమంటే ఎట్లా మాట్లాడాలి?

(శ్రీ గాదె వెంకటరెడ్డిచే అంతరాయం)

ఛెయిర్ పర్సన్:- నేను ఇ ప్రతాపరెడ్డిగారికి అవకాశం ఇచ్చాను. మీరు పెద్దవారు, అనుభవం కలిగిన వారు. దయచేసి మీరు కూర్చుని ప్రతాపరెడ్డిగారిని మాట్లాడమనండి.

(అంతరాయం)

మొత్తం అంతా మీరే మాట్లాడాలంటే, it is not advisable.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఒక మాట తమరు ఒపిగ్గా వినండి. నేను అసభ్యంగా మాట్లాడను, అన్-పార్లమెంటరీగా మాట్లాడను. రెండు నిమిషాలు వినండి. ముఖ్య మంత్రిగారు ఏదైతే సభా సాంప్రదాయాల గురించి, గౌరవాన్ని గురించి మాట్లాడుతున్నారో నేను దానితో ఏకీభవిస్తున్నాను. కానీ ఒక మాట చెప్పాలి. ముఖ్యమంత్రిగారికి కూడా సహనం వుండాలని, ఎప్పుడు పడితే అప్పుడు లేచి మాట్లాడడం ధర్మం కాదని మనవి చేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

Sri P. Ashok Gajapathi Raju:- Madam Speaker, I object to this. This is against the parliamentary practices. What Sri Gade Venkata Reddy Garu stated is totally against the parliamentary practices. ప్రజాస్వామ్యం తెలిసిన వారు, ప్రొసీజర్స్ తెలిసిన వారు, నిబంధనలు తెలిసిన వారు ఇట్లా మాట్లాడరు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను గాదె వెంకటరెడ్డిగారికి ఒకటి విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారిని అన్నీ చెప్పమని మీరే అడుగుతున్నారు. ఎప్పుడైనా నేను సమాధానం చెప్పేటపుడు ఇది ... నేను మాట్లాడకూడదు కాని - మీరు ఆ రకంగా మాట్లాడారంటే, అది మీ హుందాతనాన్ని, మీ సంస్కృతిని తెలియజేస్తుంది తప్ప ఇంకొకటి కాదు. ఒక సభా నాయకుడిగా ఏదైనా ఇస్యూ వచ్చినప్పుడు నేను చెప్పడం నా విధి. ఆ రకంగా చెబుతున్నాను తప్ప, అన్‌నెసెసరీగా ఇంటర్‌ఫియర్ కావడంలేదు. ఇంటర్‌ఫియర్ అయ్యే అవసరం కూడా నాకు లేదని మీకు తెలియజేస్తున్నాను.

(కాంగ్రెసు పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మేడమ్ స్పీకర్ ....

(అధికార పక్ష సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

ఇట్లా అయితే కష్టమండి. మీ సభ్యులకు చెప్పండి. ఆ రోజు ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత మా పార్టీ తరఫున ...

(అంతరాయం)

ముఖ్యమంత్రిగారూ, వారిని కూర్చోమనండి. మీ వారికి చెప్పండి. ఆ రోజు నేనే మా పార్టీ తరఫున మాట్లాడాను. నేను చెప్పిన విషయాలను మళ్ళీ రికార్డులలో చూడండి. రెండు యాస్పెక్ట్సులున్నాయి. బాబూఖాన్ రాజీనామా విషయం ఒకటి, చర్చ ఇంకొకటి. చర్చ

విషయంలో మేము కంప్లీట్‌గా ఆహ్వానించాము. చర్చ పెట్టండి, చర్చిద్దామని చెప్పిన మాట కూడా మనవి చేస్తున్నాను. ఆయన మంత్రిగా వుండి, యాదవ్‌గారు ప్రతిసారి బయటకు రండి, బయటకు రండి అనడం మంచి పద్ధతి కాదు. అది మంచి సాంప్రదాయం కాదు. ముఖ్యమంత్రిగారిని వారి క్యాబినెట్ కొలీగ్‌కు సహనంతో వుండమని సలహా ఇవ్వవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వెంకటరెడ్డిగారూ, మీరు చెప్పిన దానికి నాకు అబ్జెక్షన్ లేదు. నేను మా క్యాబినెట్ కొలీగ్‌కు సలహా ఇస్తాను. అదేవిధంగా మీరు మీ ఫ్లోర్ లీడర్‌కు దమ్ముం, సిగ్గుం, బయటకు రా తేల్చుకుందాం అనే మాటలు మాట్లాడ కూడదని సలహా కూడా ఇవ్వండి, ఆ రకంగా ఆయనను తయారుచేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

(తీవ్ర అంతరాయం)

11.10 ఉ. ఛైర్ పర్సన్:- 'జీరో అవర్' .....

(అంతరాయం)

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- హి ఈజ్ ఆన్ రికార్డ్, యు నీది రికార్డ్. మీరు రూలింగ్ ఇస్తారు ....

ఛైర్ పర్సన్:- డి.ఎల్. రవీంద్రారెడ్డిగారు దయచేసి మీరు కూర్చోండి.

శ్రీ పి. అశోక గజపతిరాజు:- అధ్యక్షా, బిజినెస్ జరపవలసింది ఎక్కువగా వుంది. అసలు బిజినెస్ జరపకుండా ఉండడం మంచి పద్ధతి కాదు. ప్రతిపక్షానికి, అధికార పక్షానికి అలా చేయడం శ్రేయస్కరం కాదు. బిజినెస్ జరగాలి. కాబట్టి మనం బిజినెస్ వైపు దృష్టిసారించాలి. ఈ రోజు కాంగ్రెస్‌పక్ష సభ్యులు లేవనెత్తారు. స్పీకర్ కొన్ని నిర్ణయాలకు వచ్చారు. మీరు నిర్ణయాలు చేశారు. తరువాత కూడా మళ్లీ అదే పాత పద్ధతిలో వెళ్లడం మనం ఇంతవరకూ ఎప్పుడూ చూడలేదు. అయితే ఇక్కడ ఒక విషయం గమనించాలి. We are from different political parties. We reflect our political ideologies here. That is one thing. మనం అంతా కలిసికట్టుగా This House should primarily address itself to the problems of the people of our State. పొలిటికల్‌గా ఉన్నా there are so many forums. Nobody can stop us from giving a statement - you, me or anybody from giving a statement in any forum. There are certain fora which are used for political activity and other fora for legislative activity. మనమంతా పార్లమెంటరీ డెమాక్రసి పరిమితిలో ప్రవర్తించాలి. ఆ భావన ప్రతి ఒక్కరిలో రావాలి. మీరు అధికార పక్షం మీ ఒక్కరికే ఆ భావన రావాలి. మాకు అది వద్దు, మేము పోడియం ఎక్కుతాము.

మహిళా స్పీకర్ ఉన్నా వారి తలప్మె కూర్చుంటాము అంటే ఇది భావ్యం కాదు.

(అంతరాయం)

I am appealing to all the members. Let us behave like good Parliamentarians.

(అంతరాయం)

ఛైర్ పర్సన్:- ఇంగ్లీష్‌లో అయినా, తెలుగులో అయినా సభా సాంప్రదాయాన్ని కాపాడుతూ సభ్యులంతా ప్రవర్తించవలసిన అవసరం, ఆవశ్యకత ఉంది . ....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఏది చర్చకు ఉందో దాని మీద మాట్లాడాలి. ఇది చర్చకు ఉంది. దీని మీద మాట్లాడమనండి. బాబూఖాన్ రాజీనామా చేసినప్పుడు, అందుకు చర్చ జరపమనండి. ముఖ్యమంత్రికి ...

(అంతరాయం)

శ్రీ పి. రామయ్య:- మేము మా అభిప్రాయం చెప్పాలి కదా, మాకు అవకాశం ఇప్పించండి.....

(శ్రీ ఎం. నర్సింహులు, ఇండిపెండెంట్ శాసన సభ్యులు తమ స్థానం నుండి పోడియం వద్దకు వెళ్ళి తిరిగి తమ స్థానాన్ని చేరుకున్నారు)

(అంతరాయం)

శ్రీ పి. అశోకగజపతిరాజు:- అధ్యక్షా, నాకు అర్థమయినంతవరకూ ఇది అన్‌పార్లమెంటరీ కాదు. అయినప్పటికీ, తమరికి ఆ విధంగా అనిపిస్తే If you understand it like that - because I am not very good at Telugu,I could have made a mistake - kindly remove it from the records of the House. But if it is not unparliamentary, please keep it on records.

శ్రీ పి. రామయ్య:- అధ్యక్షా, అధ్యక్షా, ....

ఛైర్ పర్సన్:- మీరు సీనియర్ సభ్యులు, ఇలా అయితే ఎలా?

శ్రీ పి. రామయ్య:- మీరు ఇలా అంటే ఎలా మా అభిప్రాయం తెలియజేస్తాము? ఆ రోజు ముఖ్యమంత్రిగారిని చర్చ కావాలని అన్నారు. అంగీకరించారు. మళ్ళీ అడిగాము.

విప్‌ని, స్పీకర్‌గారిని అడిగాము. నిన్న బి.ఎ.సి.లో ఈ విషయం చర్చిస్తే బాగుంటుందని అన్నాము. మేము సిద్ధంగా ఉన్నాము. పార్టీ పాలసీలు, అన్నీ చర్చిస్తాము, ఇది మా కోర్కె, కాబట్టి చర్చించాలని అన్నాము. స్పీకర్ రూలింగ్ ఇచ్చారు. అందరికి తెలిసినదే. చర్చకు మేము లేదనే అభిప్రాయం కాదు. ఇప్పుడయినా చర్చ పెడితే పాల్గొంటాము. లేదు అంటే స్పీకర్‌గారి రూలింగ్‌కి ....

(అంతరాయం)

ఛైర్ పర్సన్:- రూలింగ్ ఇచ్చిన తరువాత మాట్లాడడం భావ్యం కాదు. రూలింగ్...

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, మాకు అవకాశం ఇప్పించండి. సభా మర్యాదను కాపాడుతున్నాము. మా అభిప్రాయం చెబుతాము. మా పార్టీ ....

ఛైర్ పర్సన్:- స్పీకర్ ఒకసారి రూలింగ్ ఇచ్చిన తరువాత ... బాల్‌రెడ్డిగారు మీరు కూర్చోండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- తమరు మాకు అవకాశం ఇస్తే కూర్చుంటాను. సభా మర్యాద పాటించమంటారు, మేము పాటిస్తే, మాకు అవకాశం ఇవ్వరు.

ఛైర్ పర్సన్:- మీరు సీనియర్ సభ్యులు, పెద్దలు, మీకు సహనం లేకుంటే ఎలా? స్పీకర్ స్థానంలో ఉన్న ప్యానల్ స్పీకర్ అయినా, స్పీకర్ అయినా, ఒకసారి రూలింగ్ ఇచ్చిన తరువాత సీనియర్ సభ్యులు కూడా తిరిగి అదే అంశాన్ని లేవనెత్తడం ఎంతవరకూ భావ్యమని తెలియజేస్తున్నాను. ఇది పద్ధతి కాదు. మీరంతా సీనియర్ సభ్యులు. అటువంటి సీనియర్ సభ్యులయి ఉండి ఛైర్‌ని ఎంబ్రాసింగ్ సిట్యుయేషన్‌లో పెట్టడం ఎంతవరకూ భావ్యం? ఇది అడ్వైజబుల్ కాదు. మీ స్థానంలో కూర్చోండి.

(అంతరాయం)

జీరో అవర్ తీసివేయమంటారా?

(అంతరాయం)

జీరో అవర్ కావాలంటారా? సభ్యులు కోఆపరేట్ చేయాలి. What can I do? Please resume your seats.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- అధ్యక్షా, ఇది ఫారెస్టు డిపార్ట్‌మెంట్‌కి సంబంధించింది ...

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మా పార్టీ అభిప్రాయం చెప్పాలి. గౌరవసభ్యులు చెప్పారు..

ఛైర్ పర్సన్:- జీరో అవర్ లేదు ....

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మాకు అవకాశం ఇవ్వండి .....

ఛైర్ పర్సన్:- మీరు ఎవరో కోఆపరేట్ చేయకపోతే ఎలా?

11.20 ఉ. శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, మా స్పీకర్‌గారి పైన ఎంతో గౌరవం ఉంది. మా బి.జె.పి. పార్టీ 'కోడ్ ఆఫ్ కాండక్ట్' పాటిస్తోంది. క్రమశిక్షణ గురించి మీరు చెపితే చెప్పవచ్చు కానీ వేరే వారు చెప్పక్కరలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు సభా నాయకుడు రాష్ట్ర ప్రజల గురించి, వారి మంచి గురించి ఏదైనా సందర్భం వస్తే ఆయన ఈ సభలో స్పందించ వచ్చు, జోక్యం చేసుకోవచ్చు. కొన్ని కొన్ని సందర్భాలలో ఆయన సభలో ఉన్నపుడు జోక్యం చేసుకోమని కూడా మేము చెపుతూ ఉంటాము. ఒక విషయం ఏమంటే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షంలో ఉండి ....

Sri Asaduddin Owaisi:- Sir, BJP got RSS agenda before it. It follows RSS policies.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ఈ రకంగా మధ్యలో వారు మాట్లాడడం మంచిది కాదు. నేను ఏ విషయానికీ భయపడను. నేను ఈ రోజుకీ ఆర్.ఎస్.ఎస్. కార్యకర్తనే. ఆ తరువాతే బి.జె.పి. ఎం.ఎల్.ఏ.ని.ప్రతిపక్ష సభ్యులు కానీ, పాలక సభ్య సభ్యులు కానీ మాట్లాడేప్పుడు మనందరికీ ఓపిక ఉండాలి. కొన్ని విషయాలపై మాట్లాడేప్పుడు మధ్యలో అంతరాయం కలిగిస్తూ, రన్నింగ్ కామెంట్రీ చేస్తూ ఉంటే ఎట్లా? ఇది మంచి పద్ధతి కాదు. అలా ఎవరైనా అంతరాయం కల్గించరాదు. ఈ విషయాన్ని మీరు పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. మేము మాట్లాడేప్పుడు మాకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఉంది. నిన్న జరిగిన బి.ఎ.సి.లో కొందరు ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ 'ముఖ్య మంత్రిగారు ఆ రోజు రెండు గంటలు చర్చకు ఇస్తామని చెప్పి రెండు రోజులైనా ఇవ్వలేదని చెప్పారు. దీని విషయమై స్పీకర్‌గార్ని అనుమతి కోరారు. పార్టీ పాలసీలు అసెంబ్లీలో చర్చించాల్సిన అవసరం లేదనీ, వాటిని బయటే చర్చించుకోవాల్సిన అవసరం ఉందనీ మా పార్టీపరంగా మేము నిన్న బి.ఎ.సి.లో స్పీకర్‌గార్కి చెప్పాము. ఆ సంబంధిత విషయం ఇక్కడ కూడా నేడు మేము చెప్పాల్సిన అవసరం ఉంది. పార్టీ పాలసీల విషయం అసెంబ్లీలో చర్చించాల్సిన అవసరం లేదని మా పార్టీ తరఫున నేను తెలియజేస్తున్నాను. సభా మర్యాదను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. స్పీకర్‌గా ఉండే మీరు సభలో ఉన్న నాయకులందరికీ కూడా గౌరవం ఇవ్వాలి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మేడమ్, ...

ఛైర్ పర్సన్:- నాగేశ్వరరావుగారు మనం ఎక్కడికి వెళుతున్నామో నాకు అర్థం కావడం లేదు.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- సభలో ప్రతిపక్ష సభ్యులు ఏదో ఒక విషయం ప్రస్తావించాలనుకొంటే మీరు ఒకటి, రెండు నిమిషాలు కేటాయిస్తే సభా సమయం వృథా కాదు.

Chair Person:- Plese come to the point.

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:- అందువల్ల మీరు సమయం ఇవ్వకపోతే పాలక పక్ష ఒకమాటిన్, ప్రతి పక్షం మరో మాటన సభా సమయం వృధా చేసుకొంటున్నాము· అసలు విషయం ప్రక్కదారి పడుతోంది· మొన్న సభలో ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ 'నేను ఈ సభలో చర్చించడానికి రెండు గంటల సమయం అయినా ఇస్తానని' చెప్పారు· ఈ విషయమ్మై బి·ఎ·సి·లో చర్చించడం కూడా జరిగింది· నిన్న బి·ఎ·సి· మీటింగ్‌లో స్పీకర్‌గారు ఒప్పుకొన్నారు·

(అంతరాయం)

శ్రీ కె· విద్యాధరరావు:- స్పీకర్ ఒప్పుకోలేదు·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:- ఇక్కడ చర్చకు వచ్చినప్పుడు సమయం కేటాయిస్తామని అన్నారు· నిన్న చర్చకు వచ్చింది స్పీకర్ అనుమతి ఇచ్చారు· ఇది స్వయంగా ముఖ్యమంత్రి ఒప్పుకొన్న విషయం· కాబట్టి ఈ విషయమ్మై మీరు సమయం కేటాయించి మాకు ఇవ్వండి· ఈ విషయంలో వాదోపవాదాలు ఎందుకు? తగిన సమయం కేటాయించి మాకు రెస్పెక్ట్ ఇవ్వమని కోరుతున్నాను·

ఛైర్ పర్సన్:- బి·ఎ·సి·లో స్పీకర్‌గారు ···· he made it very clear as to not to take up this issue. But .... సభ్యురాలుగా ఉండి సభని తప్పుదోవ పట్టించడం మంచిది కాదమ్మా·

శ్రీ పి· నాగేశ్వరరావు:- We will assure you that we will abide by that decision. స్పీకర్‌గారు ఏదైతే డెసిషన్ మీ ద్వారా ఇచ్చారో దానిని మేము అబైడ్ చేస్తున్నాము· సభ్యులంతా అబైడ్ చేయాలి· పార్టీ పాలసీలను,ప్రభుత్వ పాలసీలను డిస్కస్ చేయడానికి ఇక్కడ అవకాశం ఉందని అన్నారు కాబట్టే మేము ఆ రోజు అడిగాము· లేకపోతే అడిగేవారం కాదు· Finance Minister told that their (Party's) Policy would be reflected in Govt's policy .... అన్నారు· అందుకనే అడిగాము· బాబూఖాన్‌గారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత దాని విషయమ్మై ఇక్కడ మళ్ళీ చర్చ అవసరం లేదని మేమంతా అన్న తరువాత బి·ఎ·సి·లో స్పీకర్‌గారు చెప్పారు· దానికి మేము కట్టుబడి ఉన్నాము· ఆ సమయంలో పి· జనార్ధన్‌రెడ్డిగారు లేరు· ఇప్పుడు జీరో అవర్ తీసుకోవాల్సినదిగా స్పీకర్‌గారికి విజ్ఞప్తి చేస్తున్నాము·

శ్రీ ఆర్· చంద్రశేఖరరెడ్డి:- అధ్యక్షా, ఈ అంశంపై ఇప్పటికే ఒకటిన్నర గంటల సమయం అయిపోయింది· బాబూఖాన్‌గారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత కూడా ఈ చర్చ కావాలని అడగడం అనవసరం· ఇప్పుడు జీరో అవర్ తీసుకోకుండా ఇంటర్మీడియట్‌కి సంబంధించిన అంశంపై ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇవ్వడం జరుగుతుందని స్పీకర్‌గారు ఉదయం చెప్పారు· ఆ విషయం తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను·

Sri P. Ashok Gajapathi Raju:- Madam, lot of time has already been wasted. First, let the Chief Minister make his statement. Later, if we got time, we will take up other issues as directed by you. But, this type of holding the House on a single topic for too long is not good. Without giving an Adjourunment Motion, the Government came forward to give statment. The opposition is not co-operating with the Government, which is nothing but a dichotomy and throw a bad light on all of us. I appeal to the House through you, to allow the Chief Minister to make this statement first.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- స్టేట్‌మెంటు కాపీలు జీరో అవర్ తరువాత ఇస్తాను. వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ పైన మరో స్టేట్‌మెంట్ ఇస్తాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఈ స్టేట్‌మెంట్ కాపీలు ఏవి?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- కాపీలు సర్క్యులేట్ చేస్తారు.

(అంతరాయం)

జీరో అవర్ అయిన తరువాత స్టేట్‌మెంట్ ఇస్తాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- కాపీలు రెడీగా ఉంటే ఇవ్వమనండి.

## జీరో అవర్

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- ఇది చాలా ముఖ్యమైన అంశం. నా నియోజకవర్గంలో ఆత్మకూరు నల్లమల ఫారెస్ట్‌లోని బైర్లూటి, శివపురం, వెలుగోడు రేంజ్‌లను అభయారణ్యం క్రింద ట్రీట్ చేయడం వల్ల బ్యాంబూ చెట్లను నరికే వేలాది మంది కార్మికులు పొట్ట గడవక రోడ్డుపైన పడ్డారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రిగార్కి, సంబంధిత శాఖ మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది. పార్లమెంటు ఎన్నికల ముందు ముఖ్యమంత్రిగారు అక్కడికి వచ్చిన సందర్భంలో ఈ అంశం వివరించగా ఎన్నికల ముందు ఏమీ చెప్పలేనని, ఎన్నికల పిదప సమస్య పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

11.30 ఉ.

(శ్రీ పి. చంద్రశేఖర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

కానీ నా దురదృష్టం ఏమో కానీ ఇంతవరకూ ఎటువంటి పరిష్కారం రాలేదు. సుమారు 10, 15 వేల మంది ఈ రోజు పొట్టకూటికై రోడ్ల పాలైనారు. వెంకటాపురం, అమలాపురం, కిష్టాపురం, సిద్దెపల్లి, ముస్లిపల్లి, వెలిగోడు మండలాలలో వున్నటువంటి కూలీలు మొత్తం ఈ బ్యాంబూ కటింగ్ మీద ఆధారపడి యున్నారు. సుమారు 65 వెదురు కోపరేటివ్ సొసైటీలు ఈ వెదురును కట్ చేసి యివ్వడం జరుగుతోంది. అవి వెదురు కటింగ్ చేసి యివ్వడం ద్వారా కూలీలంతా తట్టలు, బుట్టలు చెట్ల క్రింద కూర్చుని అల్లడం ద్వారా జీవనోపాధిని పొందుతున్నారు.

ఈ 65 కోపరేటివ్ సొసైటీల ద్వారా వెదురు కట్ వేయబడి అనంతపురం, కడపల వరకు కూడా పోతోంది. కార్మికులు దీని ద్వారా జీవనోపాధిని పొందుతున్నారు. ఈ విషయమై 1994లో టైగర్ ప్రాజెక్టు క్రింద ట్రీట్ చేస్తూ, జి.ఓ. వచ్చినప్పటికీ ఆ ఫారెస్టులో ఆఫీసర్లు దానిమీద వెదురు కటింగుకు అనుమతి యిస్తూ వచ్చారు. సుమారు 25, 30 వేల టన్నుల బ్యాంబూ కటింగ్ అయ్యేది. ఈ వెదురుతో పనిచేసే కార్మికులకు మూడే మూడు విధాలయిన పనులు వచ్చు. వెదురు ద్వారా తట్టలు, బుట్టలు అల్లడం, దానిని వద్దంటే, సారాయిని కాచడం, దానిని కూడా వద్దంటే రోడ్లను వేయడం. ఈ రోజు వారికి ఉపాధిలేక పొట్టచేతపట్టుకుని రోడ్ల మీద నిలబడి వున్నారు. మరి వారి సమస్యలను పరిష్కరించి, జీవనోపాధిని కల్పించవలసిందిగా మంత్రిగారి దృష్టికి, ముఖ్యమంత్రిగారి దృష్టికి మీ ద్వారా తీసుకువస్తున్నారు. ఎవరి వృత్తిని వారు చేసుకునే విధంగా ముఖ్య మంత్రిగారు కమ్మరి, కుమ్మర్లకు జీవనోపాధి అవకాశాలను కల్పిస్తున్నాము అన్నారు. కాని వీరికి మాత్రం వెదురు కూడా లేకుండా చేస్తున్నారు. వారి సమస్యను అర్థం చేసుకోండి. వ్యవసాయం చేసుకోవడానికి కెసి కెనాల్, గనులు వంటివి వీరికి లేవు. వీరు పూర్తిగా ఫారెస్టు మీద ఆధారపడి వున్నారు.

ఛైర్మన్:- మీరు స్పీచ్ యిస్తున్నారు. సమస్యను మెన్షన్ చేయండి.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- ఇది చాలా ముఖ్యమైన విషయమండీ. వేలాదిమంది ఉపాధి లేక రోడ్లమీద పడివుంటున్నారు. వారికి ఉపాధికల్పించడంకోసం తగు చర్య తీసుకోవలసిందిగా తమద్వారా అడుగుతున్నాను. ఈనాడు ఫారెస్టు డిపార్టుమెంట్ అన్ని రంగాలలో ఫెయిల్ అయింది. బ్యాంబూ కటింగ్ కాకుండా ఆపలేకపోతోంది. కోట్లాది రూపాయలు బ్యాంబూ కట్ అవుతున్నది.

Chairperson:- Please confine to the point. You are not supposed to give a speech.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- అధ్యక్షా, ఈ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలి. 65 కోపరేటివ్ సొసైటీలద్వారా బ్యాంబూ కట్ చేయించి, యిక్కడి ప్రజల జీవనోపాధి అయిన తట్టలుబుట్టలు అల్లుకునేందుకు వెదురు సరఫరా చేసే విధంగా తగు చర్యలు చేపట్ట వలసిందిగా ఈ ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను. లేనట్లయితే వీరు కూడా ఆత్మ హత్యలు చేసుకోవలసిన పరిస్థితులు ఏర్పడతాయనిసభాముఖంగా తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్. రామకిషన్‌రావు:- అధ్యక్షా, నల్లమల ఫారెస్టుకు సంబంధించి ప్రతాప రెడ్డిగారు రిప్రజెంటేషన్ యిచ్చారు. అలాగే అక్కడ వున్న కోపరేటివ్ సొసైటీల వారు కూడా ఈ విషయమై రిప్రజెంటేషన్ యివ్వడం జరిగింది. ఈ విషయమై మేము ఏ విధంగా చేయాలన్నది ఆలోచిస్తున్నాము. ఇది టైగర్ ప్రాజెక్టు ఏరియా. దీంట్లో రీసెంట్‌గా యివ్వ బడిన సుప్రీంకోర్టు ఆర్డరు ప్రకారం ఎవరూ కూడా ఈ ప్రాంతంలో ఎంటర్ కాకూడదని, ఎటువంటి యాక్టివిటీస్ జరగకూడదని రూలింగ్ వుంది. అయితే దీనిని ఎగ్జామ్షన్ పొందడం కోసం ఏ విధంగా చేయాలన్న విషయాలను పరిశీలిస్తున్నాము. అందుకొరకు సెంట్రల్ గవర్నమెంటు పర్మిషను పొందాలని కూడా ఆలోచిస్తున్నాము. వారి నుండి పర్మిషను పొంది యిందులో నుండి కొంత ఏరియాను తీసుకుని అక్కడి లేబర్‌కు పని కల్పించేలా మేము ఏర్పాట్లు చేస్తున్నాము.

శ్రీ ఎం.బి. చౌహాన్:- అధ్యక్షా, నేను ఎ.పి.ఎస్.ఇ.బి.కి చెందిన ఎలక్ట్రిసిటీకి సంబంధించిన అంశాన్ని తమకు విన్నవిస్తున్నాను. శ్రీ తుమ్మల నాగేశ్వరరావుగారు సభలో లేరు. శ్రీ గోపాల కృష్ణారావుగారు నోట్ చేసుకుని వారికి పాస్ ఆన్ చేయవలసిందిగా కోరు తున్నాను. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు హౌస్‌లో వున్నారు, వారు దీనిని గమనించి మాకు న్యాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

నల్గొండ జిల్లాలో, దేవరకొండ నియోజకవర్గంలో 55 శాతం ట్రైబల్ జనాభా వుంది. ఇందులో బావులకు ఎలక్ట్రిసిటీ కనెక్షన్స్ యివ్వడంలేదు. జిల్లాలో అంతటా 1994-95 ప్రయారిటీ లిస్టులో ఈ కనెక్షన్స్ యివ్వబడుతున్నాయి. దేవరకొండ నియోజకవర్గంలో మాత్రం 1988-89 ప్రయారిటీ లిస్టు నడుస్తున్నది. అంటే చాలా వెనుకబడి వుంది. అన్ని విషయాలలో ఎస్.సి., ఎస్.టి.లకు రిజర్వేషన్స్ అని అంటారు కానీ, బావులు, బోర్ల ఎలక్ట్రిసిటీ కనెక్షన్స్ విషయంలో మాత్రం ఎటువంటి రిజర్వేషన్స్ యివ్వడం లేదు, కనెక్షన్స్ యివ్వడంలేదు. పేరుకు డిఆర్‌డిఏ నుంచి, మాడా నుంచి బావులు యిస్తున్నారు. విద్యుత్ మాత్రం యివ్వడంలేదు.

ఈ విధంగా గిరిజనులకు చాలా అన్యాయం జరుగుతున్నది. దేవరకొండ నియోజక వర్గం పోగిళ్ల అనే గ్రామంలో 99 శాతం ఎస్.టి.లు, చందాపేట మండలంలో రేగులగడ్డ గ్రామంలో వంద శాతం ఎస్.టి.లు వున్నారు. ఈ రెండు గ్రామాలలో విద్యుత్ కనెక్షన్స్ యివ్వబడలేదు, కనీసం మంచినీటి స్కీమ్ కూడా అక్కడ ఇంప్లిమెంట్ చేయబడలేదని తమకు మనవిచేస్తున్నాను.

ఈ పరిస్థితులలో నేను ఢిల్లీకి వెళ్ళి ఆర్.ఇ.సి. వారి దగ్గర మొరపెట్టుకుని, రిప్రజెంటేషన్ పెట్టుకుని 82,32,500 రూపాయలు మంజూరు ఓ.డి.ఏ. స్కీము ద్వారా చేయించుకు రావడం జరిగింది. 10 లక్షల రూపాయలను ఎడ్వాన్స్‌గా ఆర్.ఇ.సి. వారు యిచ్చారు. మరి మన ఎ.పి.ఎస్.ఇ.బి. వారు దానిని ఎక్కడ ఖర్చు పెట్టారు? ఆ వివరాలు తెలియడం లేదు. ఢిల్లీవారు ఎ.పి.ఎస్.ఇ.బి. వారి నుండి ఇచ్చిన అమౌంటుకు

యుటిలైజేషన్ సర్టిఫికేట్ పంపలేదన్న నెపంతో, సాకులో యివ్వవలసి వున్న మిగతా 72 లక్షల రూపాయల మంజూరును నిలిపి వేశారు. మరి ఈ విషయమై ఎ.పి.ఎస్.ఇ.బి.కి. ప్రభుత్వం ఒక డైరెక్షను యివ్వవలసిందిగా కోరుతున్నాను. ప్రస్తుత పరిస్థితి ఎలా వుందంటే రేపు పెళ్ళి ఢిల్లీ నుంచి శాంక్షను తెచ్చుకుంటే, "అమ్మ పెట్టా పెట్టదు, అడుక్కుని తిననియ్యనట్లుగా" ఎ.పి.ఎస్.ఇ.బి. ప్రవర్తించింది. ఆ విధంగా ప్రజల నోట్లో మన్ను కొట్టింది. కనుక ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని, ఎ.పి.ఎస్.ఇ.బి వారికి డైరెక్షను యిచ్చి దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు ఈ రూ. 82 లక్షల కేంద్ర ప్రభుత్వ ధనమును ఇంప్లిమెంటు అయ్యేలా చూడాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– అధ్యక్షా, ఈ విషయాన్ని నోట్ చేసుకున్నాను. ఇంకా ఏమైనా పర్టిక్యులర్స్ వుంటే పంపితే తగు విధమైన చర్యలు తీసుకుంటాము. ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు కూడా ఒక నిర్ణయం తీసుకున్నారు. గవర్నమెంటు ద్వారా ఎస్.సి., ఎస్.టి.లకు యివ్వబడిన వెల్స్‌కు తప్పనిసరిగా కనెక్షన్స్ యివ్వాలని ముఖ్యమంత్రిగారు ఎనౌన్స్ చేశారు. వారు మిగతా విషయాలు చెప్పారు. వాటిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసిందిగా డిపార్టుమెంటుకు చెపుతాను

శ్రీ ఎస్. నర్సింహా రెడ్డి:– రాష్ట్రంలోని వేలాది గ్రామాలలోని పంచాయితీలలో పేద, బలహీనవర్గాలకు చెందిన వారు, దళితులు కార్మికులుగా పనిచేస్తున్నారు. వారి వృత్తి మురికి కాలువలను తీయడం, మంచినీటి బావులకు, బోర్లకు సబ్ మెర్సిబుల్ మోటార్లను పెట్టడం, వీధిలైట్లు ఏర్పాటు చేయడం వంటివి. ఈ పనులు చేస్తున్న వారికి ఆయా గ్రామ పంచాయితీలలో కనీస వేతనం కూడా అమలు చేయడం లేదు. కొన్ని చోట్ల 100 రూపాయలు, కొన్ని చోట్ల రూ. 200, 300 లేక 400 రూ॥ వరకు వారి వారి ఇష్టం వచ్చినట్లుగా యిస్తున్నారు. వంద రూపాయల నుండి 400 రూపాయల దాకా వారి వారి యిష్టప్రకారం ఆయా గ్రామాలలో అదీకాకుండా వారికి నెలసరి వేతనం కూడా యివ్వడం లేదు. ఇలా ప్రతీనెలా సక్రమంగా యిచ్చే వేతనం కూడా రాకపోవడంతో వారు చాలా బాధలు పడుతున్నారు. ఈ పని మీద ఆధారపడి వున్న వారంతా కనీసవేతనాలు లేక, నెలసరి ఆదాయం లేక చాలా అవస్థలు పడుతున్నారు. 1996లో జరిగిన అసెంబ్లీ సమావేశాలకు ఈ ఎంప్లాయీస్ హైదరాబాదుకు వచ్చారు. ప్రభుత్వానికి, అధికారులకు, మంత్రులకు, ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. నెలసరి వేతనాలను ఏర్పాటు చేస్తామని హామీ యిచ్చారు. కానీ యిప్పటివరకు చెల్లించలేదు. అలాగే 10, 15 సంవత్సరాలుగా ఈ పని చేస్తున్నవారు కూడా వున్నారు. 5 సంవత్సరాలు గ్రామ పంచాయితీలలో పనిచేస్తే వారిని పర్మినెంట్ చేయాలన్న 212 జి.ఓ. వున్నప్పటికీ, ఇంతవరకూ 5 సంవత్సరాలు దాటి పనిచేస్తున్న వారిని ఎవరినీ పర్మినెంట్ చేయలేదు. కనుక నేను మనవి చేసేది ఏమంటే వారందరికీ కనీస వేతనాలను ఏర్పాటు చేయాలనీ, అలాగే 5 సంవత్సరాలు దాటి పని చేస్తున్న వారందరికీ 212 జి.ఓ.ను అమలుపరచాలనీ కోరుతున్నాను. ఆ ఉద్యోగుల పరిస్థితులను గమనించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను.

11.40 ఉ. డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, ఈ అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. త్వరగా ఒక నిర్ణయం తీసుకోగలమని గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, టమోటా, పత్తి, మిర్చి వేసిన రైతుకు గిట్టుబాటు ధర దొరకడం లేదు. ప్రపంచ మార్కెటులో మంచి పేరు సంపాదించినటువంటిది అఘ్రికారకం పంట. ప్రకృతి సిద్ధమైన ఎరుపురంగుతోపాటు తక్కువ ఘాటుదనం కల్గింది. పాప్రికాన్ మరియు కొలియారేసిన్ తయారీకి మరియు పొడి ఎగుమతులకు వాడతారు. దీనిని అమెరికా, కెనాడా, బ్రిటన్, యూరప్ దేశాలలో ఎక్కువగా వాడుతుండటంతో స్పైసెస్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది. పాప్రికాన్ పోలిక టమోటా మిర్చిని పెంపొందించడానికి 1995-96లో వరంగల్ జిల్లాలోని కొన్ని గ్రామాల రైతులకు విత్తులు ఉచితంగా ఇవ్వడం జరిగింది 1996-97లో వరంగల్ జిల్లాలోని కొన్ని గ్రామాల్లో టమోటా, మిర్చి రైతులకు ప్రోత్సాహం క్రింద కొంత నగదును కూడా వ్యవసాయ శాఖ స్పైసెస్ బోర్డు సహకారంతోనే పంచింది. 1995-96 మధ్యలో టమోటా మిర్చి విస్తృతంగా ఈ జిల్లాలో పెరుగుతూ వచ్చింది. కాని రైతులకు గిట్టుబాటు ధర దొరకడంలేదు రైతుకు ఏ రకంగా గిట్టుబాటు ధర దొరుకుతుందో ఈ పట్టిక ద్వారా తెలియచేస్తాను. 1991లో 2,600/- రూపాయల నుంచి మూడు వేల రూపాయల వరకు లభించేది. 1998లో 2,600/- రూపాయల నుంచి 3,200/- రూపాయల వరకు లభిస్తోంది. మధ్యదళారీ వ్యాపారులు రైతులను దోచుకొంటున్నారు. నిజంగా చెప్పాలంటే ఎకరానికి 7, 10 క్వింటాళ్ళ పండే పంటకు పురుగు వచ్చి 2, 4 క్వింటాళ్ళ కూడా పండడం లేదు. ధర కూడా విపరీతంగా పెరిగిపోయింది. కొచ్చిన్ కంపెనీ ఏజెంటు అయినా బబ్బుల వెంకటేశన్ అండ్ కంపెనీ ఈ పంటలను విదేశాలకు ఎగుమతి చేయడానికి ఒక సిండికేటుగా ఏర్పడి రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా వాళ్ళను మోసం చేస్తున్నాడు. 1991లో కేవలం 19 డాలర్లకు అమ్ముడుపోతే ఈ రోజు 39 డాలర్లకు అమ్ముడు పోయినా రైతులు గిట్టుబాటు ధర లభించక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకొంటున్నారు ప్రభుత్వం ముందుకు వచ్చి రైతులకు మద్దతు ధర ఇప్పించాలని కోరుతున్నాను. ఈ రకం మిర్చి ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది.

(మిర్చిని ప్రదర్శించినారు)

శ్రీ వై. ఎల్లారెడ్డి:- అధ్యక్షా, వీటిలో వివిధ అంశాలు ఇమిడి ఉన్నాయి. అయినప్పటికి ఈసారి మిర్చి ధర చాలా బాగుంది. ఇంకా మిగతా విషయాలు నేను విచారించి తగు చర్య తీసుకొంటాను. కాటన్, మిర్చి ధరలు బాగానే ఉన్నాయి కాని ఉత్పత్తి కొంచెము తగ్గిన మాట వాస్తవమే.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):- అధ్యక్షా, ఇప్పుడు తెలుపు రేషన్ కార్డ్స అసిస్టెంటు సప్లయి ఆఫీసర్సు ఇవ్వడం లేదు. తెలుపు కార్డ్సకు బ్యాన్ ఉందని చెబుతున్నారు కార్డ్స జారీ చేయడం లేదు. రిక్షాపుల్లర్సు, పేద వాళ్ళు చాలా ఇబ్బంది పడుతున్నారు. తెలుపు కార్డు ఉన్న వాళ్ళు చేంజ్ ఆఫ్ అడ్రస్‌కు పోతే

తెలుపు కార్డు తీసుకొని గులాబి రంగు కార్డు ఇస్తున్నారు. తెలుపు కార్డుకు ఎలిజిబిలిటీ ఉంటే ఇవ్వాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, ఎక్స్‌చేంజ్ ఆఫ్ కార్డ్సు వారికి తెలుపు కార్డు వుంటే తప్పకుండా తెలుపు కార్డు ఇస్తారు. వ్హ్యాయర్ కార్డు ఇచ్చినప్పుడు వ్హ్యాయర్ కార్డే ఇస్తారు. ఏదైనా స్పెసిఫిక్ ఇన్‌సిడెంటు ఆ విధంగా జరిగివుంటే మాత్రం సంబంధించిన అధికారులకు చెబుతాను.

Sri Asaduddin Owaisi (Charminar):- Hon'ble Chairman Sir. I would like to state that nearly one and half years ago at Pattar Ghatti as many as 450 hawkers who were doing their business since last 40 years were removed. At that time I have represented the matter to the Commissioner, Hyderabad Municipal Corporation and Minister for Municipal Administration. I have also represented the matter to the Hon'ble Chief Minister with a request to do justice to the poor people. After removal of these hawkers nearly four thousand people have become unemployed and their families are starving for food. These hawkers are not even able to meet the school fees of their children.

At that time I was assured by the Commissioner, Hyderabad Municipal Corporation that after fixing the railings at Pattar Ghatti the hawkers would be allowed to carry on their business by standing behind the railings, without putting any permanent structures there. However, inspite of fixing the railings at Pattas Ghatti these hawkers were not allowed to carry on their business. The Nepali people were being allowed to carry on their business viz. selling of sweaters etc., at Chaderghat Pool and Lakidika Pool by the traffic police but the poor citizens of India were denied opportunity to carry on their business. Right from Charminar Cross Road to Chikkadpally Cross Road and even at Troop Bazaar the traffic police were allowing hawkers to carry on their business. But in the guise of beautification in Old City the authorities are depriving the poor hawkers to continue their business at Pattar Ghatti. Since these hawkers have become unemployed, it is going to pose a social problem too.

Since the Bakridd is coming. I once again request the Government to kindly direct the authorities concerned to allow these hawkers to carry on their business by standing by behind the fixed railings without araising any permanent structures. If they can do some business in this festive season they could earn their livelihood. Hence, the Government should look into the matter and should allowe them to do their business. I have even suggested an alternative site behind Charminar Maternity Hospital admeasuring 2000 square yards.

آپ کے سامنے یہ بات رکھنا چاہتا ہوں کہ میونسپل کارپوریشن آفیسرس اور آپ خود بھی میرے ساتھ چل کر دیکھیں یہ طئے ہوا تھا کہ میٹرنٹی ہاسپٹل کے پاس تقریباً ۲۰۰۰ مربع گز زمین پر ایک عمارت تعمیر کی جائیگی جس میں گراؤنڈ فلور پر پارکنگ اور پہلے فلور پر ان متاثرین لوگوں کو الاٹ کیا جائیگا۔ آج تک یہ کام نہیں ہوا۔ یہ غریب ہاکر لوگ کیسے اپنی زندگی گذاریں گے۔ وہ لوگ فٹ پاتھ پر تقریباً ۴۰ سال سے دھندا کرکے اپنی زندگی گذار رہے تھے کیا غریب لوگوں کو جینے کا حق نہیں ہے۔

شری ٹی۔ دیویندر گوڑ:۔ ضرور ان متاثرہ لوگوں کو متبادل جگہ فراہم کی جائیگی اگر کسی وجہ سے انہیں جگہ فراہم نہیں کی گئی ہے تو میں میونسپل منسٹر سے بات کرونگا کسی حال میں بھی انہیں کوئی متبادل جگہ فراہم کی جائیگی۔

Sri Asaduddin Owaisi:- Sir, being Old Pattar Ghatti railings have been fixed now, let the Government give permission to the hawkers to carry on their daily business by standing behind the railings without raising any permanent structures. At the same time I could like to say that this will not cause any traffic hindrance.

Sri T. devender Goud:- I too know the Pattar Ghatti area. I will speak to the Commissioner, Hyderabad Municipal Corporation and whatever is possible, we will definitely do.

11.50 ఉ. శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- స్పీకర్ సర్, ఇది ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్‌గారికి సంబంధించిన అంశం. మీరు వినాలి. మీ ద్వారానే ఇది పరిష్కారం అవుతుంది. ఒక ఆర్.టి.సి.లో పనిచేసే కార్మికుడికి అన్యాయం జరిగింది. 5 సంవత్సరాలుగా అతను ఉద్యోగం లేకుండా ఉంటున్నాడు. 14 సంవత్సరాల క్రితం అతను డ్రైవర్‌గా సర్వీస్‌లో చేరాడు. స్వయం ఉపాధి పథకం క్రింద అతను డ్రైవర్‌గా ఉద్యోగం పొంది 9 సంవత్సరాలు- కంటిన్యూగా డ్రైవర్ ఉద్యోగం చేసిన ఉద్యోగి అతను. 9 సంవత్సరాల సర్వీసులో ఒక చిన్న తప్పు చేసి ఎరుగడు, ఉద్యోగంలో ఉన్నప్పుడు యాక్సిడెంట్ చేశాడని గాని మరొకటి

చేశాడని గాని ఇతనిప్పై ఎటువంటి ఎలిగేషన్స్ లేవు. కేవలం ఎ.ఎమ్.ఎఫ్.ను నిందించాడనే, తిట్టాడనే నెపంతో అతనికి ఉద్యోగం లేకుండా చేసి ఆ కుటుంబాన్ని బజారు పాలుచేశారు. దీనికి సంబంధించి అతను చాలామందికి లెటర్స్ పెట్టుకున్నప్పటికీ ఎవరూ అతని మొరవినలేదు. ఈ మధ్య అతని కుటుంబం ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడితే ప్రక్కింటి వారు రక్షించారు. ముఖ్యమంత్రిగారికి కూడా లెటర్ వ్రాశారు, ఆ లెటర్ నం. 224/36/95 రవాణా శాఖామంత్రిగారికి వ్రాసిన లెటర్ నెం.524/95, అదే విధంగా ఎమ్.డి.కి కూడా లెటర్స్ వ్రాసినప్పటికీ వాటిని పట్టించుకోవటం గాని, పరిశీలించి ఎంక్వయిరీ చేయటం గాని చేయలేదు. దాని పర్యవసానంగా ఒక కుటుంబం ఈ రోజు ఆత్మహత్యకు పాల్పడిందంటే, అతనికి న్యాయం జరగక అతని కుటుంబానికి ఏమైనా అయితే ప్రభుత్వమే అందుకు బాధ్యత వహించాలి. కనుక దీనిని తక్షణమే పరిశీలించి అతనిని ఉద్యోగం నుండి ఎందుకు తీసి వేశారో, 5 సంవత్సరముల నుండి ఎందుకు సర్వీసులో చేర్చుకోలేదో ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్‌గారు పరిశీలించి అతనికి న్యాయం చేయాలని కోరు తున్నాను. ఆ డ్రైవర్ నెం.99946. వెంటనే ఇతనికి ఉద్యోగం ఇచ్చి అతని కుటుంబాన్ని ఆదుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు:– అధ్యక్షా, ఆర్.టి.సి.లో సుమారు 1,30,000 మంది కార్మికులు పనిచేస్తున్నారు. అందులో ఒక డ్రైవర్‌కు అన్యాయం జరిగిందని గౌరవ సభ్యురాలు చెప్పారు. వారు చెప్పిన వివరాలు నోట్ చేసుకున్నాను, ఆ ఉద్యోగి పేరు చెప్పలేదు, ఆ వివరాలన్నీ పంపిస్తే నేను వెంటనే స్వయంగా ఎగ్జామిన్ చేసి తగిన చర్యలు తీసుకుంటాను.

శ్రీ మసాల ఈరన్న (ఆలూర్):– అధ్యక్షా, కుర్ణకుంట గ్రామం మా కర్నూలు జిల్లాలో ఉంది. అక్కడ పార్లమెంట్ ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ తరఫున ఏజెంట్లుగా మాల మునిదాసు, మాల కృష్ణమూర్తి అనే ఇద్దరు కూర్చున్నారు. 31వ తారీఖున కాంగ్రెస్‌వారు వారి ఇంటిప్పై దాడిచేసి వారి ఇళ్ళను గునపాలతో పెరికి వారిని మారణాయుధాలతో నరికారు. ఈ దాడిలో దాదాపు 40 మంది దాకా పాల్గొన్నారు.

(ఈ సమయంలో శాసనసభయందు సెల్యులర్ ఫోన్ మ్రోగుతున్న శబ్దం వినవచ్చింది)

శ్రీ కె. సుబ్బరాజు:– రూల్స్ కొందరు సభ్యులు పాటించటంలేదు అధ్యక్షా.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– తమరు మరలా ఒకసారి రూలింగ్ ఇవ్వండి సర్.

ఛైర్‌పర్సన్:– శాసనసభలోకి సెల్యులర్ ఫోన్లు తెచ్చేవారు ఆఫ్ చేసి తీసుకురండి.

శ్రీ మసాల ఈరన్న:– దీనిప్పై సభా కమిటీ వేసి మాకు న్యాయం చేయండి. ఇది హరిజనులకు సంబంధించిన విషయం. మీరు కావాలనుకుంటే హరిజనులు పోలింగ్

ఏజంట్స్‌గా కూర్చోకూడదని ఒక రూలింగ్ ఇవ్వండి. గృహాలను త్రవ్వి ఇళ్ళలో ఉన్నవారికి మర్డర చేయడం కంటే ఘోరం ఎక్కడైనా ఉంటుందా? పార్లమెంట్ ఎన్నికల సమయంలో కర్నూలు జిల్లాలో కాంగ్రెస్ నాయకుల అరాచకాలు పెరిగిపోయాయి. పోలీసులు సమర్థవంతంగా పనిచేయలేకపోతున్నారు; హరిజనుల గురించి పట్టించుకోవటం లేదు. సభలో గౌరవ హోం మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు ఉన్నారు. ఈ విషయంపై హౌస్ కమిటీ వేయాలని వారిని నేను కోరుతున్నాను. 30, 40 మంది కలిసి హరిజనులను అతి దారుణంగా హత్యచేసారు. పోలీసుల ఎఫ్.ఐ.ఆర్. అంతా అవకతవకలతో కూడా ఉంది. దానికి సభా కమిటీని వేస్తేనే న్యాయం జరుగుతుంది. ఈ సంఘటనవల్ల జిల్లాలోని ప్రజలు పూర్తిగా భయభ్రాంతులు అయిపోయారు. హరిజనులకు జీవించడానికే సెక్యూరిటీ లేకుండా పోయింది. అందువల్ల ఈ సంఘటనపై హౌస్ కమిటీ వేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– గౌరవసభ్యులు మసాల ఈరన్నగారు చెప్పిన విషయం ఏదైతే ఉందో అందులో నిందితులను పట్టుకుని వారిపై చర్యలు తీసుకుంటాము. నిందితులపై ఏయే చర్యలు తీసుకున్నామో ఆ విషయం గౌరవసభ్యులకు తెలియజేస్తాను. ఇది ఎస్.సి. ఎట్రాసిటీస్ క్రింద వస్తే సోషల వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ద్వారా వారికి కొంత ఆర్థిక సహాయం కూడా అందిస్తాము.

ఛైర్మన్:– ఎఫ్.ఐ.ఆర్. సరిగాలేదని వారు అంటున్నారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అక్కడికి సీనియర్ ఆఫీసర్‌ను పంపించి ఎంక్వయిరీ వేయిస్తాను.

శ్రీ మసాల ఈరన్న:– గృహాలను గునపాలతో త్రవ్వి లోపల దాక్కొని ఉన్నవారిని బయటకు తీసుకువచ్చి దారుణంగా నరికారు.

ఛైర్మన్:– మినిస్టర్‌గారికి పర్టిక్యులర్స్ ఇవ్వండి, సీనియర్ అధికారిని పంపిస్తానని అంటున్నారు.

శ్రీ మసాల ఈరన్న:– అతి దారుణం జరిగింది. సభా కమిటీ వేయాలి అధ్యక్షా.

శ్రీమతి వై. సీతాదేవి:– మీ పర్మిషన్‌తో మీ దృష్టికి ఒక విషయం తీసుకురావాలి. సభా సమయం వేస్ట్ అవటం వలన మసాల ఈరన్న మరియు మాలాంటి వారము బలైపోతున్నాము. మార్చి 31 నాడు కొల్లేరు లేక్ మీద ఒక జడ్జిమెంట్ వచ్చింది. ఈ ఇష్యూని మూడు సంవత్సరాలుగా పదే పదే ఈ హౌస్‌లో రెయిజ్ చేసినా ఎటువంటి చర్యా లేదు. ఇది ఫారెస్ట్ మినిస్టర్‌గారికి, మేజర్ ఇరిగేషన్ మినిస్టర్‌గారికి సంబంధించినది. వైల్డ్ లైఫ్ యాక్ట్ క్రింద మొత్తం నోటిఫై చేయమనే ఆ జడ్జిమెంట్‌లో క్లియర్‌గా ఉంది. అంతేగాక ఫిష్ కల్చర్ క్రింద లీజ్ హోల్డర్స్ అయిన 24 మంది పట్టేదారుల గురించి కూడా

అందులో క్లియర్‌గా చెప్పారు. జడ్జిమెంట్ గవర్నమెంట్‌కు ఫేవర్‌గా వచ్చింది. కృష్ణా, గోదావరి డెల్టాల మధ్య నేచురల్ ఫ్లడ్ బేలన్సింగ్ రిజర్వాయర్ కట్టాలని అందులో ఉంది. దీని మీద ప్రభుత్వం సర్పైన చర్య తీసుకోవాలి. చిన్న అడ్డగడ్డ నుండి పెద్ద అడ్డగడ్డ వరకు ఉన్న చెరువు గట్లు సరిగా లేనందున పంటలు ముంపుకు గురవుతున్నాయి. చెరువుల నుండి కొల్లేరుకు వెళ్లే ఛానలైజేషన్ కోర్స్ అనేది లేకుండా పోయింది. డ్రైనేజ్ డిపార్ట్మెంట్‌వారిని అడిగితే, తమకు ఆ పనులు చేయటానికి డబ్బు కావాలని, ప్రభుత్వాన్ని డబ్బు కోసం అడుగుతున్నామని చెబుతున్నారు. ఈ సమస్యలను పరిష్కరించుటకు కొల్లేరు ప్రాంత ఎమ్.ఎల్.ఎ.లతో ఒక మీటింగ్ ఏర్పాటు చేయాలి. ఫారెస్ట్ మినిస్టర్‌గారు వేచెని వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ క్రింద ఎప్పుడు నోటిఫై చేస్తారో కూడా చెప్పాలి.

(అంతరాయం)

శ్రీ మసాల ఈరన్న:- కనీసం జుడిషియల్ ఎంక్వయిరీ అయినా వేయించండి, ఎక్స్‌గ్రేషియా ఇప్పించండి.

శ్రీ ఎస్. రామకిషన్‌రావు:- అధ్యక్షా, కొల్లేరు లేక్‌ను ఆల్‌రెడీ వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ క్రింద ప్రొటెక్ట్ చేస్తున్నాము. హైకోర్టు వారు మొన్ననే జడ్జిమెంట్ ఇచ్చారు. కాపీ రాగానే దాని ప్రకారం తప్పకుండా చర్యలు తీసుకుంటాము. పూడిపోయిన ఛానల్ విషయం గౌరవసభ్యురాలు ప్రస్తావించారు, ఆ విషయం పరిశీలిస్తాను. ఆ ఛానల్స్ క్లోజ్ కాకుండా చూస్తాము.

ఛైర్మన్:- అందరు ఆ ప్రాంతం ఎమ్.ఎల్.ఏ.లతో మీటింగ్ కావాలంటున్నారు.

శ్రీ ఎస్. రామకిషన్‌రావు:- తప్పకుండా మీటింగ్ పెడతాను.

శ్రీ మసాల ఈరన్న:- అధ్యక్షా, అధ్యక్ష మహాశయా, ...

(అంతరాయం)

12.00 మ. శ్రీ వి. చందర్‌రావు:- దేశంలోనే ఆదర్శంగా ఉండేవిధంగా మనం రాష్ట్రంలో ఎస్.సి. విద్యార్థులకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటుచేసుకున్నాము. సాంఘిక సంక్షేమశాఖ ఈ పాఠశాలలు ఏర్పాటుచేయటం జరిగింది. మన ముఖ్యమంత్రిగారు హాస్టల్స్ రీగ్రూపింగ్ చేస్తున్నందువల్ల ప్రస్తుతం ఈ హాస్టల్స్ ఏర్పాటు చేయటానికి వీలు లేదని ప్రకటన చేశారు. మా నియోజకవర్గంలో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ క్రింద అన్ని వసతులు కలిగిన బిల్డింగ్స్ ఉన్నాయి. అవి ఉపయోగంలో లేక కూలిపోతున్నాయి. కనుక బిల్డింగ్స్ ఖర్చు కూడా ఏమీ కాదు. కనుక దయచేసి క్లోథాడ మండలంలోని నడికుడి వద్ద గురుకుల పాఠశాల ఏర్పాటుచేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ కె. శ్రీహరి:– అధ్యక్షా, హాస్టల్స్ రిగ్రూపింగ్ ద్వారా నూతనంగా గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయటం లేదని మనవిచేస్తున్నాను. బడ్జెట్ ఎవేలబిలిటీని బట్టి ఉన్నత విద్యాప్రమాణాలను అందించటానికి గురుకుల పాఠశాలలు ఏర్పాటుచేయడం జరిగింది. క్రొత్తగా గురుకుల పాఠశాలలు ఏర్పాటుచేసేప్పుడు తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ మసాల ఈరన్న:– ఏమండీ అధ్యక్షా, అధ్యక్షా .....

(అంతరాయం)

శ్రీ టి. భద్రయ్య (పాలకొండ):– అధ్యక్షా, ఇది మేజర్ అండ్ మీడియం ఇరిగేషన్ మినిష్ట్రీకి సంబంధించిన విషయం. గౌరవ మంత్రిగారు హౌస్‌లో లేరు కాబట్టి ఈ విషయం మీద గౌరవ ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పవలసినదిగా కోరుతున్నాను. విజయ నగరం జిల్లా గరికపల్లి మండలంలోని తోటపల్లి రిజర్వాయర్ రెగ్యులేటర్‌ను 1907వ సంవత్సరంలో బ్రిటిష్ ప్రభుత్వం వారు నిర్మించటం జరిగింది. 90 సంవత్సరాలు దాటినటువంటి ఆ రిజర్వాయర్ రెగ్యులేటర్ కమ్ ఓవర్ బ్రిడ్జి చాలా పతనావస్థలో ఉంది. వేరేగా డైవర్షన్ ఇచ్చి రహదారి సౌకర్యం కూడా మార్పుగం జరిగింది. ఈ రెగ్యులేటర్ వల్ల విజయనగరం జిల్లాలో ఉన్న సుమారు 42,000 ఎకరాల భూములకు సాగునీరు అందుతుంది. అంతేకాకుండా శ్రీకాకుళం జిల్లాలో ఉన్న 9,000 ఎకరాలకు కూడా ఈ రెగ్యులేటర్ వల్ల సాగునీరు అందుతుంది. కనుక ప్రభుత్వం ముందుగా స్పందించి పతనావస్థలో ఉన్న ఈ రెగ్యులేటర్ విషయంలో తగు చర్యలు తీసుకొని దీని క్రింద సాగయ్యే భూములు బీడు భూములుగా మారకుండా చూడాలి. తక్షణమే అక్కడ క్రొత్త రెగ్యులేటర్ నిర్మించాలి. రెండు నెలల క్రితం జరిగిన ఐ.డి.బి. మీటింగ్‌లో కూడా రైతులు ఈ విషయమై చాలా ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మసాల ఈరన్న:– అధ్యక్షా, అధ్యక్షా ....

(అంతరాయం)

శ్రీ కె. రామకృష్ణ:– హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టండి సర్, ఒక సభ్యుడు నిలబడి ఉన్నాడు.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:– హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టండి సర్.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టండి.

ఛైర్మన్:– మీరు కూర్చోండి. ప్లీజ్ కోఆపరేట్ విత్ ది ఛైర్.

(అంతరాయం)

శ్రీ జి. రామ్మోహనరావు:– సర్, నేను మీ దృష్టికి తీసుకువచ్చే విషయం రెవిన్యూ మినిస్టర్‌గారికి సంబంధించినది. ఈ రోజు రొయ్యల పెంపకందార్లు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. గత 5 సంవత్సరాలుగా రొయ్యలకు వచ్చే అంతుబట్టని వ్యాధులతో పెంపకం దార్లు హడలిపోతున్నారు, ఇది కాక అప్పుల బాధ మరొక వైపు. ఈ రోజు ప్రభుత్వం ఎకరానికి రూ. 650/– లు నీటిశిస్తు పేర భారం వేయటం జరిగింది. ఈ విషయంలో నేను రెండు పాయింట్లు మీ దృష్టికి తెదలచాను. మనం రొయ్యల చెరువులకు ఎక్కడా కూడా ఒక్క చుక్క సాగునీరు కూడా ఇవ్వటం లేదు. సాగునీరు ఇవ్వకుండా నీటిశిస్తు వసూలు చేయడం ఎంతవరకు ధర్మం? వారికి 4 సంవత్సరాల నుండి ఒక్క పంట కూడా పండిన పాపానపోలేదు. నాలుగు సంవత్సరాల క్రితం ఎకరం ఖరీదు లక్ష రూపాయల దాకా ఉండగా ఇప్పుడు అది నాలుగు, అయిదు వేలు కూడా అమ్మటం లేదు. నీటిశిస్తు ఎకరానికి రూ. 650/– కట్టమని అధికారులు ఇబ్బందిపెడుతున్నారు. మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు తక్షణమే స్పందించి నీటిశిస్తును రద్దుచేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ మసాల ఈరన్న:– అధ్యక్షా, ఇప్పుడు ...

(అంతరాయం)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– గౌరవసభ్యులు రామ్మోహన్‌రావుగారు వాటర్ సెస్ గురించి చెప్పారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– హౌస్ ఆర్డర్‌లో పెట్టి చెప్పమనండి అధ్యక్షా.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– మీరు చేసిన పనికే ఆయన నిలబడ్డాడు. మీ వారే చంపారు, మీరే దీనికి కారణం. మీరు మంచిగా ఉండి ఉంటే ఆయన నిలబడేవాడు కాదు. అధ్యక్షా, రామ్మోహన్‌రావుగారు చెప్పిన విషయం తాలూకా పర్టికులర్స్ తీసుకుంటాను, నేను కలెక్టర్‌గారితో మాట్లాడి తగువిధంగా చర్య తీసుకుంటాను.

శ్రీ మసాల ఈరన్న:– అధ్యక్షా, కుర్నకుంట గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఏజెంట్లుగా కూర్చున్న ఇద్దరు తెలుగుదేశం పార్టీ వారి ఇండ్ల మీద దాడి చేసి వాటి ఇళ్ళను గునపాలతో త్రవ్వి వారిని నరికేశారు. ఇంతకన్నా ఘోరమైన విషయం ఇంకేమైనా ఉందా? వారు ప్రాణాలకు భయపడి పారిపోయినప్పటికీ వారిని చంపారు. ముద్దాయిలలో కాంట్రాక్ మర్డరర్స్ ఉన్నారు. తెలుగుదేశం పార్టీ తరఫున ఎజెంట్లుగా కూర్చోవడం తప్పా? పోలీసు యంత్రాంగం సరిగా పనిచేయటం లేదు. ముఖ్యమంత్రిగారికి హోంమంత్రిగారికి సభకు విజ్ఞప్తి చేస్తున్నాను. దీనిపై జుడిషియల్ ఎంక్వయిరీగానీ, సభా కమిటీగాని వేయాలని మనవిచేస్తున్నాను. ఎక్స్‌గ్రేషియా కూడా ఇప్పించాలని సభాముఖంగా అందరినీ కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, గౌరవసభ్యులు మసాల ఈరన్న చెప్పినట్లుగా అక్కడ పెద్ద శివన్న మరో 34 మంది కలిసి మాల కృష్ణమూర్తి, మాల మునిదాసులతో

సహా మరో 12 మంది మీద అటాక్ చేయటం జరిగింది. ఈ సంఘటనలో ఇద్దరు చనిపోయారు, మిగిలిన వారికి గాయాలయ్యాయి. ఈ విషయంలో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఎస్.సి.లకు ఆర్థిక సహాయం చేస్తాము. కుటుంబాన్ని ఆదుకుంటాము. నిందితుల మీద కఠిన చర్యలు తీసుకుంటాము. పెద్ద శివన్న మరియు 34, 40 మంది కలిసి ఎటాక్ చేశారని వారు చెప్పిన మాట వాస్తవమే. ఒక సీనియర్ అధికారిచేత విచారణ జరిపించి నిందితులపై తప్పకుండా చర్య తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

12.10 మ. అధ్యక్షా, యిప్పుడు గౌరవసభ్యులు మసాల ఈరన్నగారు విషయం చెప్పారు. ఇంకా అందులో ఎవరెవరున్నారో వాస్తవాలను తెలుసుకొని నాకు తెలియజేస్తే తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మసాల ఈరన్నగారు విషయాన్ని చెప్పారు, అదే విధంగా సిపిఐ వాళ్ళు కూడా ఈ విషయాన్ని రెయిజ్ చేశారు. అయితే వాస్తవాల గురించి హోం మినిస్టర్‌గారు చెప్పారు. విషయాన్ని స్పీకర్ దృష్టికి తీసుకవచ్చి, కావాలంటే ఆల్‌పార్టీ డెలిగేషన్‌ను పంపిద్దాం, మీరు వాస్తవాలను తెప్పించుకొని దానిమీద చర్యలు తీసుకోమంటే మేము అందుకు సిద్ధంగా వున్నాం. వాస్తవాలను తెలుసుకోకుండా ఆల్ పార్టీ డెలిగేషన్‌ను పంపితే ప్రయోజనం వుండదు. స్పీకర్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్ళి నిర్ణయం తీసకుందామంటే అందుకు మేము సమ్మతిస్తాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు యిచ్చిన సజెషన్ గురించి చెబుతున్నాను. కర్నూలు జిల్లాలో జరిగిన మర్డర్ల విషయంలో ఫ్లోర్ లీడర్స్ వెళ్ళి, ఆ ప్రాంతాలను విజిట్ చేసి తమకు సూచనలు యివ్వమని చెప్పారు. అదేవిధంగా రాయలసీమలో ఎన్నికలకు ముందు, ఎన్నికలకు తరువాత జరిగిన మర్డర్ల విషయంపై కూడా విచారించడానికి ఫ్లోర్ లీడర్స్‌ను పంపించండి. ఎంక్వైరీ చేయండి, నిజానిజాలు తెలిసిపోతాయి. ఎవరి యిన్వాల్వ్‌మెంట్ వున్నా సరే, అది తెలుగుదేశం కాని, కాంగ్రెసు గాని సిపిఐ లేదా సిపిఎం గాని, ఎవరున్నా సరే, సమాచారం తెప్పించుకొని చర్యలు తీసుకోండి. ముఖ్యమంత్రిగారు మంచి సజెషన్ యిచ్చారు.

(అంతరాయం)

ఛైర్మన్:– జనార్ధన్‌రెడ్డిగారూ, మీరు అర్థం చేసుకోవాలి, ఈ విధంగా చేస్తే ఎలా?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– నేను కర్నూలు జిల్లాకు సంబంధించి మాత్రమే చెబుతున్నాను. ఎలక్షన్స్‌కు ముందుగాని, తర్వాత గాని జరిగిన మర్డర్ల గురించి తెలుసుకోవడానికి ఫ్లోర్ లీడర్స్ డెలిగేషన్‌ను పంపించండి. అందరం కలిసే వెళదాం.

(అంతరాయం)

ఛైర్మన్:- ఆయన సూచన మాత్రమే చేశారు, మీకు యిష్టం వుంటే వెళ్ళండి, లేకపోతే వెళ్ళకండి. దీన్ని కాంట్రోవర్షియల్‌గా చేస్తారెందుకు?

(అంతరాయం)

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి (తుంగతుర్తి):- స్పీకర్ సార్, ఈ రాష్ట్రంలో వున్నటు వంటి రైతుల సమస్య గురించి ...

(కాంగ్రెసు సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో మంచి సజెషన్ యిచ్చారు. మేము దానిమీద స్పందించకుంటే ఎలా?

ఛైర్మన్:- మీరు ప్రతి విషయాన్ని డెలికేట్ చేస్తే ఎలా? యిది రాష్ట్రం మొత్తం యిష్యూ కాదు ...

(అంతరాయం)

శ్రీ పి. రామస్వామి:- అధ్యక్షా, ఇతర సభ్యులకు మాట్లాడడానికి అవకాశం లేదా?

(గౌరవ సభ్యులు శ్రీ మసాల ఈరన్న తన సీటు వద్ద నిలబడి వున్నారు)

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి:- అధ్యక్షా, ఎ.పి. డెయిరీ డెవలప్‌మెంట్ వారు చేస్తున్నటువంటి పాలసేకరణ గురించి ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఈనాడు రాష్ట్రంలో పాల కన్నా నీళ్ళు ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. మినరల్ వాటర్ ఒక లీటర్ కొనాలంటే రూ. 14 అవుతుంది. కరువు ప్రాంతాలలో ఎంతో కష్టపడి పశువులను మేపుకొని, పశువులే ఆధారంగా బ్రతుకుతున్న వారి నుండి 4.5 శాతం వెన్న వున్నటువంటి ఆవుపాలను కేవలం రూ. 7.52 కు కొంటున్నారు. దీన్ని బట్టి చూస్తే పాలధర కన్నా నీళ్ళ రేటే ఎక్కువగా వుంది. ఇంతవరకు పాలల్లో నీళ్ళను కలిపేవారు, కాని ఈనాడు నీటిలో పాలు కలుపవలసిన పరిస్థితి ఏర్పడింది. నేను ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే, కరువు ప్రాంతాలలో పశుపోషణే ముఖ్య ఆధారంగా బ్రతుకున్న వారి జీవన పరిస్థితులను మెరుగు పరచాలి. ఒక లీటర్ మినరల్ వాటర్ ధర రూ. 14 వుంటే, ఒక లీటర్ పాలకు మాత్రం రూ. 7.52 యిస్తున్నారు.

(కాంగ్రెస్ సభ్యులంతా లేచి నిలబడి మాట్లాడడానికి ప్రయత్నించారు.)

ఛైర్మన్:- జనార్ధన్‌రెడ్డిగారూ, యిదే మీతో యిబ్బంది, సభలో వున్నవారంతా మాట్లాడడానికి అవకాశం యివ్వాలి కదా.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మీ యిష్టం వచ్చినట్లు చేస్తానంటే ఎలా సార్, ముఖ్య మంత్రిగారు ఒక మంచి సజెషన్ యిచ్చారు, దాని మీద మేము స్పందించాలా, వద్దా?

(కాంగ్రెస్ సభ్యులంతా పోడియం వద్దకు వచ్చారు)

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి:- రాష్ట్రంలో రోజురోజుకు పాడిపరిశ్రమ తగ్గిపోతోంది. కరువు ప్రాంతాలలోని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎన్నో యిబ్బందులపాలు అవుతున్నారు. వారు ఆందోళనా కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే, సేకరిస్తున్నటువంటి పాల ధరను పెంచమని కోరుతున్నాను. 4.5 శాతం వెన్న వున్నటువంటి పాలకు కేవలం రూ. 7.52 మాత్రమే యిస్తున్నారు. ఆ విధంగా కాకుండా లీటరుకు రూ. 15 యిచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఛైర్మన్:- చెప్పినా వాళ్ళు వినిపించుకోవడం లేదు, ఆ విధంగా వారికి అలవాటు అయిపోయింది.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, శాసనసభలో జీరో అవర్‌లో ఏదయినా ఒక సమస్య మీద చర్చ వచ్చినప్పుడు మసాల ఈరన్నగారు ఎంతో ఆవేదనతో, బాధతో ఒక సమస్య గురించి చెప్పారు. హరిజనులను హత్య చేస్తున్నారని చెప్పారు. దానిపైన మేము స్పందిస్తున్నాము. దాని విషయంలో మీరు సమాచారం తెప్పించుకొని నేరస్తులను శిక్షించాలి. అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా, పార్వతీపురంలో, కందుకూరులో, రాష్ట్రం మొత్తంలో కొన్ని సంఘటనలు జరిగాయి. ఎన్నికలకు ముందు మంత్రివర్యులు కోడెల శివప్రసాద్‌గారు ఒకరిమీద చేయి చేసుకున్నారు.

(అంతరాయం)

ఎన్నికలకంటే ముందుగాని, తరువాత గాని ఏవయితే హత్యలు, దాడులు జరిగాయో, వాటన్నింటి మీద రాజకీయాలకు అతీతంగా, ఏ రాజకీయ పార్టీ పాత్ర వున్నా సరే, ఫ్లోర్ లీడర్స్‌తో పూర్తి సమాచారం తెప్పించుకొని ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోండి, మాకెటు వంటి అభ్యంతరం లేదు. దీని మీద ముఖ్యమంత్రిగారు స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- గౌరవసభ్యులు మసాల ఈరన్నగారు మాట్లాడుతూ, ఎస్.సి. లకు అన్యాయం జరిగింది, 12 మందికి గాయాలు అయ్యాయి, న్యాయం చేయాలని, సంబంధిత వ్యక్తులను శిక్షించాలని చెప్పడం జరిగింది. దానిమీద ప్రభుత్వం కూడా స్పందించింది. ముఖ్యమంత్రిగారు కూడా విషయంపై మాట్లాడారు. దాన్ని డైల్యూట్ చేయడం కోసం అన్ని యిష్యూలను కలపడం న్యాయం కాదు. మీకు ఎక్కడయినా అన్యాయం జరిగిఉంటే చెప్పండి, తప్పకుండా న్యాయం చేస్తాం, వారు ఏదో ఆవేదనతో చెప్పిన విషయాన్ని డైల్యూట్ చేయడం, ఈ విధంగా మాటాలడడం సమంజసం కాదు. మీకు

గాని, మీ కార్యకర్తలకు గాని ఎక్కడయినా అన్యాయం జరిగిందంటే చెప్పండి, తప్పకుండా చర్యలు తీసుకుంటాం. అంతేగాని కేవలం రాజకీయ ఆలోచనతో మాట్లాడడం మంచిది కాదు.

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి:- ఇది రాష్ట్రంలో వున్నటువంటి రైతుల సమస్య. మీ ద్వారా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి, యానిమల్ హస్‌బెండ్రీ మినిస్టర్‌గార్కి మనవి చేసేదేమంటే, మన రాష్ట్రంలో ఆవు పాల ధరకంటే నీళ్ల ధర ఎక్కువగా వుంది. ఈ రోజు ఒక లీటర్ మినరల్ వాటర ధర రూ. 14 వుంది. ఎ.పి. డెయిరీ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ వారు ఆవు పాలను సేకరిస్తున్నారు. 4.5 శాతం వెన్న వున్నటువంటి పాలకు కేవలం రూ.7.52 యిస్తున్నారు. అంటే రెండు లీటర్ల పాలకు ఒక లీటరు మంచినీళ్లు వస్తున్నాయన్న మాట. ఇంతవరకు పాలల్లో నీటిని కలిపేవారు, ఈ రోజు నీటిలో పాలను కలిపే పరిస్థితి ఏర్పడింది. కాబట్టి 4.5 శాతం వున్న ఒక లీటరు ఆవు పాలకు కనీసం రూ.15 యిచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గ్రామీణ ప్రాంతాలలో, కరువు ప్రాంతాలలో పశుపోషణే ముఖ్య జీవనాధారంగా బ్రతుకున్నారు ఎన్నో యిబ్బందులను ఎదుర్కొంటూ, ఒక్కొక్క ఆవును డిఆర్‌డిఏ క్రిందనో మరో రకంగానో సుమారు రూ. 15 నుంచి 20 వేలు పెట్టి కొంటున్నారు రోజు రోజుకు మన రాష్ట్రంలో పాడిపరిశ్రమ తగ్గిపోతోంది. కాబట్టి ఈ సందర్భంగా నేను మనవిచేసేదేమంటే ఒక లీటరు ఆవు పాలకు రూ. 15 చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

12.20 మ. శ్రీ బి. వీరారెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు దామోదరరెడ్డిగారు చెప్పిన సూచనలను నోట్ చేసుకున్నాను. పాల ధర పెంచేలా, రైతులకు గిట్టుబాటు ధర లభించేలా పరిశీలించి న్యాయం చేస్తామని తెలియచేస్తున్నాను.

శ్రీ కాగిత వెంకట్రావు (మల్లేశ్వరం):- అధ్యక్షా, రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను ఇవ్వడానికి, రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి మార్చి 31 వరకు మన ప్రభుత్వం టైము ఇచ్చింది దీని మీద రైతులందరూ చాలా వరకు పట్టాదారు పాసు పుస్తకాలు తీసుకోవడం, కొంతవరకు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. రైతుల దగ్గర సకాలంలో డబ్బు లేకపోవడం వల్ల, అధికారులు పట్టాదారుపాసు పుస్తకాలు ఇవ్వడంలో జరిగి జాప్యం వల్ల రైతులు కొంత టైము అడుగుతున్నారు. మే నెలాఖరు వరకు గతతంలో ఉన్న స్టాంపు డ్యూటీ ప్రకారం పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వడానికి రెవిన్యూ మినిస్టర్‌గారిని ముఖ్యమంత్రి గారిని ఒక నెల టైము ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ఎక్స్‌టెన్షన్ గురించి అడిగారు. శాసన సభ్యులు సూచించిన విధంగా ఒక నెల వరకు పొడిగించబడుతుంది. ఆ మేరకు తగిన విధంగా ఆర్డర్సు ఇష్యూ చేస్తాము.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అధ్యక్షా, నా నియోజకవర్గమైన డోర్నకల్‌కు సంబంధించిన విషయం. మా కాన్‌స్టిట్యుయెన్సీ హెడ్‌క్వార్టర్స్ డోర్నకల్‌లో 1993-94లో

కాంగ్రెస్ ప్రభుత్వం 30 పడకల ఆసుపత్రి మంజూరు చేయడం జరిగింది. దానికి రూ. 40 లక్షలు కేటాయించడం జరిగింది. లయన్స్ క్లబ్ వారు ఆసుపత్రి కోసం రూ. 10 లక్షల విలువ చేసే భూమిని దానంగా ఇవ్వడం జరిగింది. వైద్యశాఖ వారు భవనం మంజూరు చేసి నాలుగు సంవత్సరాలు అయింది. భవనం కూడా పూర్తి అయింది. ఆ భవనాన్ని వైద్య శాఖ వారికి, వరంగల్ డిఎమ్ అండ్ హెచ్.ఒ. గారికి హ్యాండోవర్ చేయడం జరిగింది. అక్కడ ఎస్.సి., ఎస్.టి.లు 70 శాతం మంది ఉన్నారు. ఆ ప్రాంతంలో వైద్య సౌకర్యం లేక ఖమ్మం, వరంగల్ వంటి ప్రాంతాలకు కొన్ని వందల కిలోమీటర్లు వెళ్ళవలసిన అవసరం ఉంది. 30 పడకల ఆసుపత్రి మంజూరు అయిన తరువాత భవన నిర్మాణం కూడా పూర్తి అయిన తరువాత ఐడిల్‌గా పడి ఉంది. దయచేసి ఆ ఆసుపత్రికి కావలసిన డాక్టర్లను, నర్సులను ఎక్స్‌రేప్లాంటును మంజూరు చేసి, పేదలకు వైద్య సదుపాయం కల్పించవలసిందిగా వైద్య, ఆరోగ్య శాఖామాత్యులను కోరుతున్నాను. సిబ్బందికి కూడా వెంటనే మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాము.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:— అధ్యక్షా, 30 బెడ్స్ ఆసుపత్రిని, దానికి కావలసిన సిబ్బందినంతటిని నియమించి, ఆసుపత్రి పనిచేసే విధంగా అన్ని చర్యలు తీసుకుంటాము.

ఛైర్మన్:— సోషల్ వెల్ఫేర్ మినిస్టర్‌గారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత పిటిషన్లు తీసుకుంటాము.

## సాంఘిక సంక్షేమ శాఖమంత్రి స్టేట్‌మెంటు :
## రాష్ట్రంలో 1998 ఇంటర్‌మీడియట్ పరీక్షల నిర్వహణ గురించి

శ్రీ కడియం శ్రీహరి:— రాష్ట్రములో జూనియర్ ఇంటర్ మీడియట్ పరీక్షలు 2.4.1998న మొదలైనవి. సీనియర్ ఇంటర్ పరీక్షలు 3.4.1998న మొదలౌతాయి. ఈ పరీక్షలు 23.4.1998 వరకు నిర్వహింపబడతాయి. మొత్తము 7,46,000 విద్యార్థులు 1139 కేంద్రాలలో ఈ పరీక్షలు వ్రాస్తున్నారు. ఈ పరీక్షల నిర్వహణకు గాను 2300 ఆకస్మిక తనిఖీ బృందాలు, 37000 మంది ఇన్విజిలేటర్స్ నియమించబడ్డారు.

గత సంవత్సరం నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షలలో ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం పరీక్షల నిర్వహణలో ఈ క్రింది మార్పులు చేయబడ్డాయి.

(1) అన్-ఎయిడెడ్ ప్రైవేట్ కాలేజీలకు సెంటర్లను ఇచ్చే పద్ధతి రద్దుచేయబడింది.

(2) పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలలను మరియు డిగ్రీ కళాశాలలు కేంద్రాలుగా ఏర్పాటుచేయబడినాయి.

(3) పరీక్ష కేంద్రాలలో మాస్ కాపీయింగ్ నిరోధించడానికి జంబ్లింగ్ పద్ధతిలో పరీక్షా కేంద్రాలు ఇవ్వబడినాయి.

(4) పరీక్ష పూర్తి అయిన వెంటనే ఏ రోజుకు ఆ రోజు జవాబు పత్రాలు స్పాట్ వాల్యుయేషన్ సెంటర్‌కు చేరే విధానం అమలులోకి తీసుకరాబడింది.

(5) స్పాట్ వాల్యుయేషన్ సెంటర్‌లో ఆన్‌లైన్ కంప్యూటరీకరణ ద్వారా ఫలితాలను అత్యంత వేగంగా అంటే మే 11 కల్లా ఇచ్చే ఏర్పాటు చేయబడినది.

(6) కంప్యూటర్ హాల్ టిక్కెట్ల పద్ధతి ప్రవేశ పెట్టడం జరిగింది.

పై సంస్కరణలతో పరీక్షలు నిర్వహించుటకు ప్రభుత్వము తలమునకలైన తరుణంలో ఇంటర్మీడియట్ బోర్డు ఉద్యోగులు మార్చి నెల 18వ తారీఖు నుంచి తమ కొన్ని డిమాండ్లను పరిష్కరించాలని కోరుతు 'సహాయ నిరాకరణ' మరియు 'పెన్ డౌన్' సమ్మెను చేపట్టారు. వారి డిమాండ్లలో 'ఎస్మా' పరిధి నుంచి తొలగించడం, పది కొత్త విభాగాలను ఏర్పరచాలని, ఆర్.ఐ.ఓ. కార్యాలయాలలో కొత్త పోస్టులను ఏర్పరచి ప్రమోషన్ అవకాశాలను మెరుగుపరచడం, మొదలైనవి ఉన్నాయి.

అప్పటి ఉన్నత విద్యాశాఖ మంత్రి శ్రీ బాలయోగిగారి సమక్షంలో అన్ని ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపిన పిమ్మట ప్రభుత్వం 'ఎస్మా' పరిధి నుంచి బోర్డు ఉద్యోగులను ఉపహరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అటు పిమ్మట, ఇతర విద్యాశాఖ డైరెక్టరేట్ల ఉద్యోగ సంఘాలు సమ్మెను విరమించినప్పటికీ ఇంటర్ బోర్డు ఉద్యోగ సంఘాలు మాత్రం తమ సమ్మెను కొనసాగించాయి. ఇంటర్ బోర్డు ఉద్యోగ సంఘం చేసిన అన్ని డిమాండ్లపైన ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి చర్య తీసుకున్నప్పటికి, అప్పటికప్పుడే డిమాండ్లను పరిష్కరించాలని బోర్డు ఉద్యోగుల సంఘం పట్టుబట్టింది.

మార్చి నెల 16వ తేది నుంచి ఇంటర్ జూనియర్ విద్యార్థులకు హాల్ టిక్కెట్ల పంపిణీ జరగవలసియున్నది. ఉద్యోగ సంఘం తమ నిరసనను విరమించకపోవడం వల్ల మార్చి 25వ తేదిన అన్ని జిల్లాల నుండి RIO/DVEO ఆఫీసర్లను పిలిపించి వారి ద్వారా హాల్ టిక్కెట్ల పంపిణీ ఏర్పాట్లు చేయబడ్డాయి. అన్ని కేంద్రాలలో కూడా ఈ రోజు పరీక్షలు మొదలైనాయని సమాచారం అందింది.

ఒకటి, రెండు సెంటర్లలో పరీక్షా పేపర్లు తక్కువయ్యాయని సమాచారం అందింది. వెంటనే ఆ సెంటర్లకు పరీక్షా పేపర్లు పంపించడం జరిగింది. ఈ రోజు నిర్వహించబడుతున్న పరీక్షలు సజావుగా జరుగుతున్నాయి.

ఇంటర్మీడియట్ పరీక్షలు సక్రమంగా నిర్వహించడానికి, పరీక్షలకు హాజరు అవుతున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ప్రభుత్వానికి సహకరించవలసిందిగా బోర్డు ఉద్యోగులకు విజప్తి చేస్తున్నాను. ఉద్యోగుల డిమాండ్లకు సంబంధించి ప్రభుత్వం వారితో చర్చలు జరుపుతుంది. న్యాయమైన, చట్టబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుంది.

12.30 మ. శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోకి వచ్చినప్పటినుంచే ఈ రాష్ట్రంలో....

Chairman:- Why do you waste the time of the House?

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, I want to make an appeal to this august House that everyday lot of time is being wasted for various reasons. If we go on permiting everyone like this, we cannot run the House and the agenda fixed for the day cannot be transacted. We should be reasonable.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అన్ని స్టేట్‌మెంట్లపై చర్చ జరగకుండా వుండి వుంటే ఇప్పుడు కూడా కూర్చుంటాం. కాని ఇది కొన్ని లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించింది. గత 3 సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో అన్ని పేపర్లు లీక్ అవుతుంటే పిల్లల భవిష్యతు ఏమౌతుందో అర్థం కావడం లేదు. మీకు కూడా పిల్లలు వున్నారు, మాకు వున్నారు, చదువుతున్నారు. ఇంటర్మీడియట్ ఎగ్జామ్ వ్రాసేవారు వున్నారు. ప్రభుత్వ అసమర్థత వల్ల వారి భవిష్యత్తు నాశనం అవుతోంది ....

(అంతరాయం)

గత మూడు సంవత్సరాలనుంచీ ....

ఛైర్మన్:- క్లారిఫికేషన్ అడగండి ...

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ఏం క్లారిఫికేషన్? ఏ ఎగ్జామినేషన్ కూడా సక్రమంగా జరుగుతుందన్న నమ్మకం లేదు ....

ఛైర్మన్:- క్లారిఫికేషన్ అడిగితే అడగండి, లేకుంటే కూర్చోండి...

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- దేని మీద క్లారిఫికేషన్? ....

ఛైర్మన్:- ఇతర విషయాల గురించి మాట్లాడాలంటే ఈరోజు ఎడ్యుకేషన్ డిమాండ్లపై డిస్కషన్ వుంది. అప్పుడు మాట్లాడండి. మంత్రిగారు ఈవేళ లేటెస్ట్ పొజిషన్ గురించి స్టేట్‌మెంట్ ఇచ్చారు. మీరు చెప్పేది నిన్నటిది ....

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, ....

(శ్రీమతి వై. సీతాదేవి తదితరుల నుంచి అభ్యంతరం)

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, పత్రికలలో వచ్చిన వార్త నిన్నటిది. పరీక్ష ఈ రోజు ఉదయం 9.00 గం.లకు ప్రారంభమై 11.30 గం.లకు ముగిసింది. అన్ని కేంద్రాలలోనూ మొదటి రోజు పరీక్ష సజావుగా జరగడం జరిగింది. 1, 2 సెంటర్స్‌లో ఫర్నిచర్ లేదని కొంత ఇబ్బంది వచ్చింది, అది కూడా ఏర్పాటు చేశాం. ఇక తాండూరు సెంటర్‌లో పేపర్స్ సరిపోలేదని తెలిస్తే అందుకు ఏర్పాట్లు చేశాం. మొత్తానికి అన్ని సెంటర్లలోనూ పరీక్షలు సజావుగా జరిగాయి ...

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి మంత్రిగారు ప్రకటన చేశారు. పరీక్షలు ప్రారంభమయ్యేంతవరకూ కూడా సరైన ఏర్పాట్లు చేయకపోవడానికి ఉద్యోగుల సమ్మె కారణం అన్నారు. 16వ తేదీ నాటికే పరీక్షా పత్రాలు ఇవ్వవలసి వుండగా స్టాఫ్ లేరనే ...

(శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి, శ్రీ కన్నా లక్ష్మీనారాయణ మొదలైనవారు మాట్లాడేందుకు లేచి నిలుచున్నారు)

ఛైర్మన్:- ప్లీజ్ సిట్ డౌన్, తరువాత మాట్లాడండి ....

శ్రీ కె. సుబ్బరాజు:- అనేక కారణాల వల్ల చివరి క్షణం వరకూ విద్యార్థులను ఆవేదనకు గురి చేసే పరిస్థితి చాలా దురదృష్టకరమైంది. ఒక ఉదాహరణ చెపుతాను. గౌర మంత్రిగారు ఇబ్బందేమీ లేదు, పరీక్ష సజావుగా జరిగిందని చెప్పారు ....

శ్రీ యం. కోదండరెడ్డి:- మేము వెళ్ళిపోతాం, ఇట్లా అయితే ఏం లాభం? ...

ఛైర్మన్:- మీరు క్లారిఫికేషన్ అడుగుతారా లేక మూడు సంవత్సరాల క్రితం సంగతి చెపుతారా? లేటెస్టు పొజిషన్ గురించి మంత్రిగారు జవాబు చెప్పారు. అందువల్ల ఏమైనా విషయాలు వుంటే డిమాండ్స్‌పై మాట్లాడినప్పుడు చెప్పండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- మొత్తం పేపర్లనే అమ్ముకొంటున్నారు ... ప్రభుత్వానికి సిగ్గు వుండాలి.....

శ్రీ కె. సుబ్బరాజు:– నేను ఒక ఉదాహరణ చెపుతాను. ఈ శాసనసభలో అటెండరుగా పనిచేస్తున్న ఒక వ్యక్తి కుమార్తె ఇంటర్మీడియట్ పరీక్ష వ్రాయడానికి ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్, ఉస్మానియా యూనివర్సిటీ రోడ్ అని అడ్రసు ఇస్తే ఆమె అక్కడికి పోతే ఆంధ్ర మహిళా సభకు వెళ్ళండని చెప్పారు. ఈ రకంగా సెంటర్స్‌ను మార్చారు. నిన్నటి నుంచి ఈ రోజు ఉదయం పరీక్ష మొదలయ్యేవరకు ఎవరి సెంటర్ ఎక్కడో తెలియని పరిస్థితి, ఇచ్చిన హాల్ టికెట్లన్నీ తప్పుడు సెంటర్ వుండడం అందుకు ప్రత్యక్ష ఉదాహరణ. ఇలాంటివి జరగడం వల్ల చిన్నారి బాలబాలికలు చాలా ఆందోళన చెందుతున్నారు. అందువల్ల ఇలాంటివి జరగకుండా ప్రభుత్వం తగిన చర్య తీసుకోవలసిందిగా తమ ద్వారా విజ్ఞప్తి చేస్తూ హాల్ టికెట్ కాపీని తమకు పంపిస్తున్నాను.

(శ్రీ కె. సుబ్బరాజుగారు హాల్ టికెట్ జిరాక్స్ కాపీని ఛైర్మన్‌గారికి అందజేశారు)

ఛైర్మన్:– వెంకటరెడ్డిగారూ, క్లారిఫికేషన్ అడిగేందుకు లక్ష్మీనారాయణగారికి అవకాశం ఇవ్వమని తమరు చెపితే అవకాశం ఇచ్చాను. అయితే వారు సుబ్బరాజుగారు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినటువంటి ఇన్సిడెంట్స్‌ను గురించి చెప్పకుండా మూడు సంవత్సరాల క్రితం జరిగిన ఇన్సిడెంట్స్ గురించి చెపితే ఎట్లా? మినిస్టరుగారు లేటెస్ట్ పొజిషన్ గురించి స్టేట్‌మెంట్ ఇచ్చారు ....

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– నర్సారావుపేటలో 10వ తరగతి ఎగ్జామినేషన్స్‌లో ఆన్సర్ పేపర్లు తయారు చేసి ఇచ్చారు. స్కోర్నెక్షెల్ చేసి పంచారు .....

ఛైర్మన్:– ఇంటర్మీడియట్ గురించి మాట్లాడండి, ఎస్.ఎస్.సి. గురించి కాదు ...

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– ఇది కూడా ఎగ్జామినేషన్స్‌కు సంబంధించిందే ...

ఛైర్మన్:– ఇంటర్మీడియట్ అంటే టెన్త్ కాదు, అది కూడా తెలియకుంటే ఎట్లా? ..

శ్రీ కడియం శ్రీహరి:– రాష్ట్ర వ్యాపితంగా ఎస్.ఎస్.సి. పరీక్షలు పూర్తయ్యాయి ఏ సెంటర్ నుంచి ఎలాంటి అవకతవకలు జరిగినట్లు సమాచారం లేదు. పరీక్షలు సక్రమంగా జరిగాయి. ఈవేళ ఇంటర్‌మీడియట్ పరీక్షల గురించి మాట్లాడమంటే వారు ఎస్.ఎస్.సి. పరీక్షల గురించి మాట్లాడుతున్నారు, వారికి చెప్పండి ....

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– 10వ తరగతి పరీక్షల గురించి మినిస్టర్‌గారు రియాక్ట్ అయ్యారు కాబట్టి నేను చెపుతున్నాను....

ఛైర్మన్:– ఇంటర్మీడియట్ పరీక్షల గురించి మాట్లాడమంటే టెన్త్ పరీక్షల గురించి మాట్లాడుతున్నారు. ప్రక్కనే ముద్దుకృష్ణమనాయుడుగారు వున్నారు, నాయుడుగారూ,

ఆయనకు ఇంటర్మీడియట్ టెన్త్‌కు డిఫరెన్స్ ఏమిటో చెప్పండి. If you want to seek any clarification, I will allow you. You should know the difference.

(ఈ సందర్భంలో శ్రీ కన్నా లక్ష్మీనారాయణ వెల్‌లోకి వచ్చారు)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- నాకు తెలియదా?

ఛైర్మన్:- తెలియదు. You should know the difference. మీరు ఇంటర్ గురించి మాట్లాడమంటే టెన్త్ గురించి మాట్లాడుతున్నారు....

(Interruptions)

If you want to seek any clarification, I will permit you to speak.

Sri Kanna Lakshminarayana:- I will seek clarification only.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, we should be reasonable. A lot of time of the House is being wasted everyday People's money is being wasted. We are making a mockery of the Parliamentary democracy. This House cannot be held to ransum.

(Interruptions)

I want to appeal to the august House to complete the business set for the day. Already we have wasted 10 hours.

(Interruptions)

ప్రతి విషయానికి స్పీకర్‌గారి దగ్గరికి, పోడియం వద్దకి వెల్‌లోకి పోయి నేను చెప్పిందే వేదం అంటే ఎట్లా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- మినిస్టరుగారు రియాక్ట్ అయ్యారు, టెన్త్ పరీక్షలు సజావుగా జరిగాయన్నారు. మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను. నర్సారావు

పేటలో ఆన్సర్ షీట్స్ డిస్ట్రిబ్యూషన్స్ విషయంలో ఒక ఐ.ఎ.ఎస్. అధికారితో ఎంక్వయిరీ జరిపించండి. ప్రూవ్ చేయకపోతే నేను రాజీనామా చేస్తాను...

(శ్రీమతి వై. సీతాదేవి, తదితర గౌరవ సభ్యుల నుంచి అంతరాయం)

ఆయన రియాక్ట్ అయ్యారు కాబట్టి చెపుతున్నాను.

డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– ఎస్.ఎస్.సి. గురించి మాట్లాడడం ఏమిటి? ...

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– మార్చి 18వ తేదీన – ఎగ్జామినేషన్ షెడ్యూల్ వచ్చిన తరువాత ఉద్యోగస్థులు సమ్మె చేశారన్నారు. పరీక్షలు జరపవలసిన బాధ్యత ప్రభుత్వం నెత్తిన వున్నప్పుడు వారి సమస్యల్ని పరిష్కరించడానికి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని తమ ద్వారా అడుగుతున్నాను.

12.40 మ. | తరువాత, వారు మీకు పెట్టిన డిమాండ్సు ఏమిటి? ఆ డిమాండ్సులో ఎన్ని పరిష్కారం చేశారు? ఎందుకంటే, ఎగ్జామ్స్ నడపాల్సింది మీరు. ఇంకా పరీక్షలు జరగాల్సి వున్నాయి. ఒకటి అయింది. సమస్యలు వస్తాయి. సెంటర్స్ చాలా దూరం పెడుతున్నారు. పిల్లలు ఎక్కడి నుంచో సెంటరుకు రావలసి వుంటుంది. ట్రాఫిక్ జామ్ వల్ల ఇబ్బందిపడుతున్నారు. ప్రాక్టికల్‌గా చేరుకోలేని పరిస్థితి వుంది. ఇంకొకటి జంబ్లింగు సిస్టమ్ ఏర్పాటు చేశారు. ఇంతకన్నా అసమర్థత వేరొకటి లేదు. ఎగ్జామ్స్ నడుపలేక పోతున్నారు. జంబ్లింగు సిస్టమ్స్‌లో ఏ సెంటరులో ఎంతమందిని వేశారు? ఎంతమందిని డిస్ట్రిబ్యూట్ చేశారు? పిల్లలు తెలుసుకుని రీచ్ అయ్యేసరికి టైమ్ వుండడం లేదు. సమయానికి సెంటరుకు రాలేకపోతున్నారు. సమర్థవంతంగా ఎగ్జామ్స్ నడపండి, అంతేగాని, సమర్థవంతంగా నడపకుంటె, పిల్లలు ఇబ్బంది పడుతారు. పిల్లలను ఇబ్బంది పెట్టకూడదని చెపుతున్నాను.

శ్రీ యన్. రాఘవరెడ్డి (నకిరేకల్):– ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు. సమస్యలను పరిష్కరించడం లేదు. ఎగ్జామినేషన్స్ కంటే ముందుగా పిల్లలకు హాల్‌టికెట్లు అందేటట్లుగా ఏర్పాటు చేయాలి. ఈ రోజు 10 గంటల దాకా ఆఫీసు దగ్గరకు కొంత మంది తీసుకెళ్ళారు. అసలు ఆఫీసు ముందు కూర్చునే యీ పరిస్థితి ఏమిటి? పిల్లలు ఎంత మెంటల్ టార్చర్ అవుతారో ఆలోచించండి? ఎగ్జామ్స్ నడపదలచుకుంటే ముందుగా జాగ్రత్త తీసుకోవలసిన అవసరం ఉంది. ఆ పని మీరు చేయలేదు. అది ఒక లోపము. రెండవది, ఒక సెంటరుకు బదులుగా ఒక సెంటరును అదరాబదరాగా వ్రాశారు. హాలు టికెట్ దొరకని పరిస్థితి – ఇటువంటివి కొన్ని జరిగాయి. విద్యార్థులు చాలా ఇబ్బందిపడ్డారు. అంతేకాదు, పిల్లల పేర్లు తప్పు పడ్డాయి. యిటువంటి అవకతవకలు జరిగాయి. సజావుగా మొదలైందని మంత్రిగారంటున్నారు. కొంతమంది 18వ తేదీన 11 గంటల దాకా కమీషనరు ఆఫీసు ముందు కూర్చుని వుంటే కూడా నల్లగొండ జిల్లాలో 100 మందికి హాలు టికెట్లు ఇవ్వలేదు. విద్యామంత్రి అప్పుడు ఉన్నారు. పి.ఎ.ను తీసుకెళ్ళాము. ఆయనను కూర్చొపెడితే కూడా సాధ్యం కాలేదు. అటువంటి పరిస్థితి రాకుండా చూడవలసిన బాధ్యత

ప్రభుత్వం పై వుంది. ఇకముందు అయినా యీ చర్యలు తీసుకోవాలి. వారికి హాలుటికెట్లు అందచేయాలి. అందుకు సరైన పద్ధతి వుండాలి, ఏర్పాటు చేయాలని మాత్రం నేను కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- సార్, ఇది రాష్ట్రం మొత్తం జరుగుతున్నటువంటి ఆందోళన. ముందుగా విద్యార్థులకు హాలు టికెట్లు ఇవ్వడం లేదు. సెంటర్సు తెలియక పోవడం కాపీ కొట్టకుండా ప్రభుత్వం కొత్త పద్ధతులు అవలంభించడం జరిగింది. ఎయిడెడ్ కాలేజీలో సెంటర్సు పెట్టవద్దు అనేదాని వల్ల సెంటర్సు తెలియకపోవడం వల్ల గందరగోళం ఏర్పడడం జరిగింది. హాలు టికెట్లు ఆలస్యంగా అందడం, విద్యార్థులు ఇబ్బందుల పాలు కావడం జరిగింది. పరీక్షలను సక్రమంగా నిర్వహిస్తున్నట్లుగా ప్రభుత్వం భావించడం బాగా లేదు. ఎందుకంటే, యిది క్రొత్తగా వచ్చింది ఏమీ కాదు. గతంలో సప్లిమెంటరీ ఎగ్జామినేషన్స్ అయ్యేటప్పుడు అక్టోబరు, నవంబరులో ఇదే పరిస్థితి ఏర్పడింది. అక్కడవున్న అధికారులకు ఉద్యోగస్థులకు పడివస్తాలేదు. వారు చెప్పిన మాట వీరు వినరు; వీరు చెప్పిన మాట వారు వినరు. దానివల్ల 'ఎస్మా' ప్రకటించారు. సభలో చర్చించిన తరువాత విద్యాశాఖ మంత్రి, ముఖ్యమంత్రిగారు 'ఎస్మా' తీసివేశారు. తమ డిమాండ్సు పిలిచి మాట్లాడితే విరమించుకుంటామని ఉద్యోగులు చెపుతున్నారు. ముఖ్యమంత్రిగారు హామీ ఇస్తే విరమించుకుంటామని చెపుతున్నారు. కొందరు అధికారుల మొండితనం వల్ల వారిని పిలిచిన పాపాన పోలేదు. మాట్లాడడం లేదు. అందువల్ల ఇబ్బందులు ఏర్పడు తున్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారిని, నేటి లోక్‌సభ స్పీకరు, అప్పటి హైయ్యర్ ఎడ్యుకేషన్ మంత్రిగారిని ఉద్యోగులు కోరుతున్నారు. ఉద్యోగస్థులు చేస్తున్న పెన్‌డౌన్ స్ట్రైయికు కానీ, సహాయ నిరాకరణగానీ, విరమించుకోవాలంటే ఉద్యోగస్థులతో మాట్లాడా లని కోరుతున్నారు. అధికారులు లేకపోతే ఉన్నత విద్యాశాఖ మంత్రిగారు, ముఖ్య మంత్రిగారు హామీ ఇస్తేనే ఇష్యూ విరమించుకోమంటె, వారు తయారుగా వున్నారు. హాలు టికెట్లు సెంటరుకు ఆలస్యంగా వస్తున్నాయి; హాలు టికెట్లు సరిగా లేవు. కానీ మంత్రిగారు సరిగా జరుగుతున్నాయని అంటున్నారు. దానిని నమ్ముతున్నాము గానీ, రేపటి నుంచి జరగకుండా చూడాలి. ఉద్యోగస్థులను పిలిచి, అధికారులను పిలిచి సమన్వయపరచి పని చేయించడానికి, పరీక్షలు సవ్యంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలి. ఏడున్నర లక్షల మంది విద్యార్థులను బజారు పాలు చేయవలసిన అవసరం లేదు. పరీక్షలు సక్రమంగా జరగడానికి కాపీ కొట్టకుండా వుండడానికి కొత్త సిస్టమ్‌ను ప్రవేశపెట్టారు. పరీక్షల్లో మాత్రం హాలు టికెట్లను సక్రమంగా అందేటట్లు చూడాలి. ఎవరికీ అన్యాయం జరగకుండా చూడాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- రెండు సంవత్సరాల పరీక్షా విధానంలోని అవకతవకల మీద లీకేజి వ్యవహారాల మీద ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని అనుకుంటున్నాను. అన్‌ఎయిడెడ్ స్కూల్సు, కాలేజెస్‌లో సెంటర్సు పెట్టడం వల్ల ఎక్కువ కాపీ కొట్టడానికి ప్రోత్సాహం ఇవ్వడం జరిగింది. మేధావంతులైన విద్యార్థులకు అర్హత లేకుండా పోయింది. యీ రోజు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మంచిదే. కానీ, బోర్డు సిబ్బంది సమ్మెకు పిలుపు ఇవ్వగానే వెంటనే వారితో మాట్లాడాల్సింది. ఇంటర్‌మీడియేట్ పరీక్షలు

డిగ్రీ లేక ఎంసెట్ పరీక్షలకు అత్యంత కీలకమైనది. ప్రభుత్వం చాలా శ్రద్ధగా పర్యవేక్షించి వుంటే బాగుండేది. సమ్మెకు పిలుపునిచ్చారు; రిజల్ట్సు వచ్చేవరకు ఇంటర్ మీడియేట్ బోర్డు సిబ్బంది అవసరం వుంటుంది. పిల్లలు పరీక్షలు వ్రాసిన తరువాత రిజల్ట్సు కోసం ఎదురు చూస్తారు. సిబ్బంది అవసరం వుంది, దీనిని దృష్టిలో పెట్టుకుని, కొన్ని డిమాండ్సు అయినా పరిష్కరించి ప్రభుత్వం పరీక్షలను నిర్వహించి వుంటే, బాగుండేది. ఈనాడు దాదాపు 7 లక్షల 46 వేల మంది విద్యార్థులు పరీక్షలు వ్రాస్తున్నారు. కొన్ని అవకతవకలు నిన్న జరిగాయి. హాలు టికెట్లు ప్రిన్సిపాల్ సంతకం పెట్టి ఇచ్చినా కూడా చెల్లవని సెంటర్సులో ఎలౌ చేయకపోవడం, ఈ సెంటరు కాదు, ఆ సెంటరు అని పంపించడం యీ విధమైన ఇబ్బందులను పెట్టడం జరిగింది. కొంతమంది స్టూడెంట్సు ఎగ్జామ్ వ్రాయలేని పరిస్థితి వుంది. హాలు టికెట్లు చెల్లవని, లేకపోతే సమయానికి సెంటరు చేరకపోయేటటువంటి విద్యార్థులను మళ్లీ పరీక్షలను వ్రాయనిస్తుందా? హాలు టికెట్లు సరిగాలేక, పరీక్షా వ్రాయని వారిని ఆ పరీక్షా పేపరును మళ్లీ వ్రాయించడానికి ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకుంటుందా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— ఇంతకు ముందు బోర్డు ఎంప్లాయీసుకు రమ్మని చెప్పాను. మార్నింగు యీ విషయం తెలిసింది. బోర్డు ఎంప్లాయీసు, అధికారులను, ఇద్దరిని రమ్మని చెప్పడం జరిగింది. అయితే, యీ రోజు ఇంటర్‌మీడియేట్ వారి గురించి చెప్పారు. శ్రీ బాలయోగి మంత్రిగా వున్నపుడే 'ఎస్మా' ను ఉపయోగించుకోవడం జరిగింది. వారి డిమాండ్సు రీజనబుల్ కాదు. ఆర్ఐ – రీజినల్ ఆఫీసులో సూపరింటెండెంటు పోస్టును క్రియేట్ చేయాలని, వారికే ప్రమోషన్ ద్వారా ఆ పోస్టును ఇవ్వాలని, బోర్డులో 10 కొత్తసెక్షన్లను క్రియేట్ చేయాలని కోరుతున్నారు. వర్కులోడు ఎక్కువ అయింది అని అంటున్నారు. ఈ రోజు, యీ ప్రభుత్వం వచ్చిన తరువాత, వీలైనంతవరకు ఎక్కడ అవసరం వుంటే అక్కడ ఎంప్లాయిమెంటు క్రియేట్ చేస్తున్నాను. ఎఫిషియెన్సీని పెంచాలని ముందుకు పోతున్నాము. ఇప్పటికే చాలాసార్లు ఎస్టాబ్లిష్‌మెంటు పెరిగిందని డిస్కషన్ చేశారు. చాలా సందర్భాలలో యీ విషయం చెప్పాను. ఇప్పటికి కూడా వారికి చెప్పడం జరిగింది. మీరు చెప్పిన ప్రకారం, కోపరేట్ చేస్తారని చెప్పారు. ఈ రోజు ఆలోచించండి. ఇంటర్‌మీడియేట్ బోర్డులో మొత్తం 350 మంది ఉద్యోగులు వున్నారు. ఏడున్నర లక్షల మంది పిల్లలు రిటన్ ఎగ్జామ్ వ్రాస్తున్నారు. ఏడున్నర లక్షల మంది పిల్లలు పరీక్ష వ్రాస్తుంటే, వారు డిమాండ్సు సాధించాలని, కోపరేషన్ చేయలేని పరిస్థితి వస్తే, ఏ విధంగా సబబో మీరే ఆలోచించాలని కోరుతున్నాను. క్రమశిక్షణను పాటించాలి. క్రమశిక్షణా రాహిత్యం ఎవరు చేసినా కండెం చేయగలుగుతున్న విషయాన్ని తెలియ చేసుకుంటున్నాను. యీ రోజు సిస్టమ్స్‌లో చూస్తున్నాం. యివి నేను చెప్పడం కాదు. ఇంతకు మునుపు అయితే కొంతమంది పేపర్లు లీక్ చేసిన తరువాత వారిపై ఏక్షన్ తీసుకోవడం జరగలేదు. అవన్నీ కుమ్ములేటివ్‌గా పోయాయి. ఇది అంతా ఒక వ్యాపారంగా జరిగేది. ఒకరు అని చెప్పను గాని, ఒక వ్యాపారంగా తయారైంది. దీనివల్ల మెరిట్ స్టూడెంట్సు ఇబ్బందిపాలు అయ్యే పరిస్థితి వున్నది. కొంతమంది మేనేజ్ చేసుకుని, పేపర్లు సర్కులేట్ చేసిన పరిస్థితి వున్నది. రెండు సంవత్సరాల నుంచి ఏక్షన్ తీసుకుంటున్నాం. కొంచెం గట్టిగా ఏక్షన్ తీసుకోవడం వల్ల కొంతమందికి వెస్టెడ్ ఇంటరెస్టు వుండే

12.50 మ. వ్యక్తులకు బాధ కలుగుతున్నది. ఆటోమేటిక్ రియాక్షన్ వస్తుంది. రియాక్షన్ వచ్చినప్పుడు ఏదో ఒకటి కావాలని మాట్లాడుతారు. ఈ రోజు కూడా మిమ్మల్ని అడుగుతున్నాను. రాజారావు 1996లో ఎంసెట్‌లో ఇదే విధంగా లీక్ చేస్తే డిస్మిస్ చేసే దాకా వదిలిపెట్టలేదు. ఉద్యోగులను డిస్మిస్ చేశారు, ఇంటర్మీడియెట్–97 పరీక్షలు లీకేజీ విషయంలో రామబ్రహ్మంను అరెస్టు చేశాము. ఇప్పటికీ బెయిల్ ఇవ్వకుండా, జైల్‌లో ఉండే పరిస్థితి ఉందని నేను తెలియజేస్తున్నాను. ఈ విధంగా ఎన్నో చర్యలు తీసుకున్నాము. మొన్న ఎస్.ఎస్.సి. ఎగ్జామినేషన్స్ సమయంలో ఎక్కడో ఒక వ్యక్తి కడపలో ఒక మారుమూల ఒక రూట్‌లో సూపర్‌వైజర్ కానీ, అక్కడి సిబ్బంది ఒక జీపులో క్వశ్చన్ పేపర్స్‌ను 16 సెంటర్స్‌కు తీసుకుపోవాలి. చాలా సెక్యూరిటీతో తీసుకుపోవాలి. అన్ని ప్రికాషన్స్ తీసుకోవాలి. కానీ బండిల్స్ అతను సరిగ్గా కట్టకుండా తీసుకుపోవడం వల్ల ఒక బండిల్ పడిపోవడం జరిగింది. దానికి ప్రికాషన్‌గా అన్ని పేపర్స్‌ను వార్‌ఫుట్ మీద తిరిగి పంచే పరిస్థితి వచ్చింది. ఆ వ్యక్తి మీద యాక్షన్ తీసుకున్నాము. అది జరిగింది కానీ సుమారు 8 లక్షల మంది ఎస్.ఎస్.సి విద్యార్థులకు కన్‌ఫ్యూజన్ వచ్చి, కొంత బాధ కలిగే పరిస్థితి ఉంది. ఈ విధంగా సిస్టం లోపం వల్ల కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. ఈ విషయం పరిష్కరించాము. దయచేసి ఇటువంటి వ్యక్తులను మీరు ఎవరూ కూడా సపోర్టు చెయ్యకండి. పరీక్షలు సక్రమంగా జరగడానికి ప్రజలు, విద్యార్థులు కోఆపరేట్ చెయ్యాలని కోరుతున్నాను. ఆ విధంగా చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– కొందరు పరీక్ష వ్రాయలేకపోతున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అది కూడా ఎగ్జామిన్ చేస్తాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఒక అప్పీల్ చేశారు. ఇటువంటివి ఉన్నాయి. నిజమే. అసాధారణ పరిస్థితిలో, ఎగ్జామినేషన్స్ బిగిన్ అయ్యే రోజు వరకు సమ్మెల వల్ల కొంత ఇబ్బందికరమైన పరిస్థితి ఉంటుంది. మేము దానిని బలపరచడం లేదు. ఇటువంటి వ్యవహారాలను బలపరచము. ఉద్యోగ సంఘాలకు ముందే పరిష్కారం చేసుకోమని చెబుతున్నాము. ప్రభుత్వం కూడా స్పందించి, పరిష్కరించే వైపు ప్రయాణం చెయ్యండి. తప్పకుండా మేము కోఆపరేట్ చేస్తాము. ఉదయం మా వద్దకు వచ్చారు. మన అసెంబ్లీ స్టాఫ్ – వారి అమ్మాయి గురించి వస్తే మేము పంపాము. ఉస్మానియా యూనివర్సిటీలో సెంటర్ అని హాల్‌టికెట్ ఇచ్చారు. వాస్తవంగా ఆంధ్ర మహిళా సభలో వేశారు. ఇటువంటి అన్యాయాలు జరిగాయి. అరగంట తరువాత ఆందోళనతో వెళ్లి ఏం ఎగ్జామ్ వ్రాస్తుంది? ఇటువంటివి జరిగాయి. దయచేసి చర్య తీసుకోండి. ఇటువంటివి ప్రోత్సహించే ప్రసక్తే లేదు. మొత్తం మీద ప్రజలు సంతోషపడాలి. ముఖ్యమంత్రిగారు చెప్పింది మేము బలపరుస్తున్నాము. కానీ వారు ఏదో మేము బలపరుస్తున్నామన్నట్లు అన్నారు. ఆ పార్టీ వారు ఇక్కడ, వీరు అక్కడ ఉన్నా, ప్రతిపక్షాలనే అంటారు. మా వైపు నుంచి చెప్పేది ముందు ప్రభుత్వం పరిష్కారం మార్గాన్ని వైపు ప్రయాణం చెయ్యాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నాగేశ్వరరావుగారూ, పరిష్కారం చెయ్యడానికే ప్రయత్నం చేస్తున్నాను. ఈ రోజు మాట్లాడాము. ఈ ఇష్యూ ఆలోచిస్తే, హాల్ టికెట్స్ ఇవ్వకుండా నాన్ కో ఆపరేషన్ చేస్తే, ఉస్మానియా యూనివర్సిటీ వారు, బయట లెక్చరర్స్ వచ్చి హాల్ టికెట్స్ తయారు చేశారు. ఒకటి, రెండు తప్పులు జరిగాయి. కన్‌ఫ్యూజన్ కావచ్చు. అది కూడా ప్రొటెక్షన్ తీసుకుంటే బాగుండేది. నేను అంగీకరిస్తున్నాను. నేను పదే పదే కోరేది సెక్షన్స్ అదనంగా ఇవ్వడం, ఉద్యోగాలు అదనంగా ఇవ్వడం జరగదని చెప్పాను. అయినా ఇంకా ఎక్కువ కావాలంటే, అది కూడా పరీక్షల సమయంలో ఈ రకంగా సమ్మె చేయడం భావ్యమా? ఇటువంటి సమస్యలు ఉన్నాయి. నా కోసం కాదు. ప్రజల కోసం, విద్యార్థుల కోసం అని వారికి చెప్పాను. వారు చెప్పింది, ఫైనల్‌గా ఎగ్జామినేషన్స్ అయిపోయిన తరువాత మాట్లాడుదాము అంటే మాట్లాడండి, నేను ఎప్పుడూ సిద్ధంగా ఉన్నాను, సబబయిన కోరికలను పరిష్కారం చేస్తాను. వారు ఆ విషయం ముందు నాకు చెప్పవచ్చు. చెప్పకుండా చెయ్యడం మంచిది కాదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ముఖ్యంగా ఇంటర్మీడియెట్ గురించి ముఖ్య మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. కన్నా లక్ష్మీనారాయణ, ఎస్.ఎస్.సి. గురించి మాట్లాడితే కేవలం ఇంటర్మీడియెట్ మీదనే మాట్లాడాలి వేరే కాదు అన్నారు. ముఖ్య మంత్రిగారికి అధికారం ఉంది. వారు ఏదయినా మాట్లాడవచ్చు. మీరు ఏమీ అనలేదు. లాస్ట్ ఇయర్ ఇంటర్ పేపర్ లీకేజి గురించి చెప్పారు. కడప వద్ద జీపులో నుండి ఎస్.ఎస్.సి. పేపర్ బండిల్ పడిన దాని గురించి చెప్పారు. అంతకు ముందు ఎంసెట్. పేపర్ లీకేజి గురించి చెప్పారు. కన్నా లక్ష్మీనారాయణగారు నర్సరావుపేటలో ఎస్.ఎస్.సి. పరీక్ష ఆన్సర్ పేపర్ వ్రాసి పంపడం జరిగింది, దాని మీద ఎంక్వయిరీ వెయ్యమన్నారు. అక్కడి అధికారులు, మినిస్టర్స్ బాధ్యులు. ప్రూవ్ చేస్తాను, కాకపోతే రిజైన్ చేస్తాను, అన్నారు. కోడెల శివప్రసాదరావుగారికి సంబంధం ఉందని అన్నారు. శివప్రసాదరావుగారి నియోజక వర్గంలోని నర్సరావుపేటలో జరిగిందని చెప్పడం జరిగింది.

(అధికార పక్షం నుండి అంతరాయం)

నేను మీ ద్వారా మనవిచేసేది, కేవలం ఇంటర్మీడియెట్ ఉద్యోగులను బలిపశువులను చెయ్యడం బాగాలేదు. వారి సమ్మె వల్లనే ఇది జరిగింది అనడం న్యాయం కాదు. ఇంటర్మీడియెట్ బోర్డు ఎంప్లాయీస్ ఎంతో ముందుగానే నోటీసు ఇచ్చారు. 'ఎస్మా' తీసివేయాలని, వేరే వేరే డిమాండ్స్ కూడా పెట్టారు. దాని మీద బాలయోగిగారు తీసివేస్తా మన్నారు. తీసివేసినట్లు ముఖ్యమంత్రిగారు చెప్పారు. తనకు ఈ రోజు ఉదయమే తెలిసింది, వారిని పిలిచాను అన్నారు. కంప్యూటర్స్ ఉన్నాయి. అన్నీ ఉన్నాయి. సమాచారం వస్తుంది. తెలియదంటే నాకు అర్థం కావడం లేదు. సమ్మెకు సపోర్ట్ చెయ్యరాదు అన్నారు. వారు ఉద్యోగస్థులు. వారికీ కోరికలు ఉంటాయి. మంత్రి అయితే ముఖ్యమంత్రి కావాలని కోరిక ఉంటుంది. దాని కోసం తిరుగుబాటు చేస్తారు. వాళ్ళు ఎటువంటి తిరుగు బాటు చెయ్యలేదు, వెన్నుపోటు పొడవలేదు.

(అధికార పక్షం నుండి తీవ్ర అభ్యంతరాలు)

ఛైర్మన్:– జనార్ధన్‌రెడ్డిగారూ మీరేం మాట్లాడుతున్నారో మీకు తెలియడం లేదు. వెరీ సారీ. నేను ఎలవ్ చెయ్యడం లేదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మైక్ ఇవ్వండి.

ఛైర్మన్:– నో, ప్లీజ్ కూర్చోండి. ముఖ్యమంత్రిగారు చెబుతారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– సభ్యత కలిగిన వ్యక్తులకు ఎంతైనా చెప్పవచ్చు. నేను ఏమీ చెప్పలేకపోతున్నాను.

(అధికారం పక్షం నుండి షేం, షేం అనే నినాదాలు)

ఏ సబ్జెక్ట్ మాట్లాడినా ముఖ్యమంత్రిగారిని తీసుకువస్తే పెద్ద హీరోస్ అవుతారని అనుకుంటున్నారేమో. ఏమీ అవుతారో అందరికీ తెలుసు. అవనీయండి. నేను ఆ విషయం మాట్లాడడం లేదు. నర్సరావుపేట విషయంలో ఫర్మ్ యాక్షన్ తీసుకున్నాను. ఈ హౌస్‌లో ఒక అలవాటు అయింది. ఏదయినా ఒక జిల్లాకు చెందిన సమస్య వస్తే, ఆ జిల్లా మంత్రి బాధ్యుడని అంటారు. నర్సరావుపేటలో జరిగింది. అది శివప్రసాదరావుగారి నియోజకవర్గం అయింది. ఆయనకు సంబంధం ఉంది అంటారు. ముఖ్యమంత్రిగారి జిల్లాలో జరిగితే ముఖ్యమంత్రిగారికి సంబంధం ఉంది అంటారు. ఇది ఒక అలవాటు ప్రకారం, సభా సాంప్రదాయాలను, ప్రజాస్వామ్యాన్ని మంట కలిపే విధంగా ప్రతిరోజూ మాట్లాడడం చాలా దురదృష్టం. ఏదయినా కానీ ఎవరు ఉన్నా వదిలిపెట్టే సమస్య లేదు. జరిగిన దానికి తప్పకుండా ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. ఇప్పటికే యాక్షన్ స్టార్ట్ చేశాము. ఫర్మ్ యాక్షన్-తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– ముఖ్యమంత్రిగారికి ఒక రిక్వెస్ట్.

ఛైర్మన్:– నో. వారు స్టేట్‌మెంట్ ఇస్తారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నో. అవసరం లేదు ఎందుకు రిక్వెస్ట్? కూర్చోండి. మీ పాయింట్ విన్నాను. ఎందుకు ఊరికే? కూర్చోండి. అధ్యక్షా, సభను ఆర్డర్‌లో పెట్టండి.

ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్

**నీటి పారుదల సంఘాల పని తీరుపై**

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, ఇటీవల వాటర్ యూజర్స్ సొసైటీలకు ఎన్నికలు పెట్టాము. మొన్న ఈ విషయం వస్తే, నాగేశ్వరరావుగారు, రాఘవరెడ్డిగారు

హౌస్‌లో చర్చిద్దాము అన్నారు కానీ సమయం రెండు గంటలు కావాలి రెండు గంటల చర్చ కావాలంటే పది రోజులు పడుతుంది ఈ పనులు జరిగేది ఏప్రిల్, మే, జూన్ మాసాలలో కనుక పనులు వెంటనే ప్రారంభం కావాలనే ఉద్దేశంతో కొన్ని నిర్ణయాలు తీసుకున్నాము అవి తెలియచేస్తాను చర్చ కావాలంటే మళ్ళీ ఒకసారి చర్చించి, సూచనలు ఇస్తే, వాటిపై మళ్ళీ ఆలోచిస్తాను క్రొత్తగా వాటర్ యూజర్స్ యాక్టు 1997లో వచ్చింది దాని ఉద్దేశం మొత్తం మేజర్ కెనాల్స్ కానీ, మైనర్ కెనాల్స్, డిస్ట్రిబ్యూటరీస్ కానీ, డ్రెయిన్స్ కానీ సరిగ్గా లేవు దాంతో ఆయకట్టుని కమాండ్ ఏరియాలోకి తీసుకు రాలేకపోతున్నాము

1.00 మ అదే మాదిరిగా కాలువలు సక్రమంగా మనం మెయిన్‌టెయిన్ చేయలేకపోతున్నాము ప్రతి ఒక్క ప్రాజెక్టుకు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టుకున్నాము కాని ఇప్పటి వరకు టోటల్ ఏరియాను ఆయకట్‌లోకి తీసుకురాలేక పోతున్నామని కూడా నేను మీకు తెలియజేసుకుంటున్నాను. అందుకని 1997 జూన్‌లో 10,292 వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ ఏవయితే ప్రైమరీ సొసైటీస్ ఉన్నాయో మైనర్, మీడియం, మేజర్ ఇరిగేషన్‌లు ఏర్పాటు చేశామని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను. అదేమాదిరిగా నవంబరు 1997లో 173 డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ఎన్నికలు పెట్టడం కూడా జరిగింది. అంతేకాకుండా వారు సక్రమంగా నెరవేర్చుకోగలిగితే, వారి పనులు వారు చేయగలిగితే రాబోయే రోజులలో ప్రాజెక్టు కమిటీలకు కూడా ఎన్నికలు పెడతాము. అయితే ఈ రోజు వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ అన్నీ కూడా అటానమస్‌గా పని చేయాలి. అంతేకాకుండా అడ్మినిస్ట్రేషన్ వారి కంట్రోలులో ఉండాలని, లస్కర్స్ ఎవర్నైతే ఉన్నారో వారినందరినీ కూడా వాటర్ యూజర్స్ అసోసియేషన్ పరిధిలోకి తీసుకువస్తున్నదని మీకు తెలియజేసుకుంటున్నాను అంతేకాకుండా వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ అన్నీ కూడా ఫైనాన్షియల్ ఎకౌంటబిలిటీ మెయిన్‌టెయిన్ చేయాలని, ఎప్పటికప్పుడు అక్కడ ఉండే ఫార్మర్స్ సహకారం తీసుకుని వారందరి కోఆపరేషన్‌తో ఈ కార్యక్రమాలను చేపట్టాలని చెప్పడం జరిగింది. అందుకని ఇంతకు మునుపు ఎవరయితే యూనానిమస్‌గా ఎలక్టు అయ్యారో ఆ వాటర్ యూజర్స్ అసోసియేషన్స్‌కి రూ 50 వేలు ఇచ్చాము. రూ. 30 వేలు యూనానిమస్‌గా ఎలక్టు కాకపోయినా ఇమీడియట్‌గా పనులు కావాలని ఇప్పటికే రిలీజ్ చేశాము. రూ. 40 కోట్లను ఇంతకు మునుపే వాటర్ యూజర్స్ అసోసియేషన్స్‌కి ఇచ్చాము. ఈ రోజు సెంట్రల్ గవర్న మెంట్ ద్వారా, మనం ఇచ్చే డబ్బు రెండూ కలుపుకుంటే రూ. 32 కోట్లు కమాండ్ ఏరియాలో ఉండే వాటర్ అసోసియేషన్స్‌కి ఇవ్వడం జరిగింది. ఈ డబ్బు ఫిక్సడ్ డిపాజిట్‌లో పెడితే దాని మీద వచ్చే వడ్డీ ఉపయోగించుకుని కాలువల్ని మెయిన్‌టెయిన్ చేయడానికి, రోడ్లు మెయిన్‌టెయిన్ చేయడానికి ఉపయోగిస్తారని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను. రూ. 25 కోట్లు మైనర్ ఇరిగేషన్ స్కీమ్స్ ఏవయితే ఉన్నాయో వాటిలో సిల్టు క్లియరెన్స్ కోసం డబ్బులివ్వడం జరిగింది. ఈ డబ్బులన్నీ కూడా వాటర్ యూజర్స్ అసోసియేషన్స్‌కి ఇస్తున్నాము. ఎస్టిమేషన్స్ అన్నీ తయారు చేస్తారు. వారి ఇంప్లిమెంట్ చేస్తారని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను.

అదే మాదిరిగా రాష్ట్రంలో ఒక ఎకరానికి రూ. 100 ల చొప్పున సుమారు రూ. 106.05 కోట్లు మేజర్ కాని. మీడియం కానీ, మైనర్ ఇరిగేషన్‌లో కాని కాలువల రిపేర్స్ కోసం ఇస్తున్నాము. ఈ రోజు మొత్తం డబ్బు చూస్తే రూ. 203.50 కోట్లు వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ దగ్గర ఉన్నాయి. ఇప్పుడు ఇచ్చే డబ్బుతో కలుపుకుంటే. ఈ డబ్బులన్నీ కలిపి వారు పని చేయవచ్చని తెలియజేస్తున్నాను. వాటర్ రేటు కలెక్టు చేసిన దానిని బట్టి ఏ ఏ వాటర్ అసోసియేషన్‌కి ఇవ్వాలో అవి కూడా ట్రాన్స్‌ఫర్ చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను ఈ రోజు వాటర్ రేటు ఎమౌంటులో కూడా ఇంతకు మునుపే ఒక రూలు పెట్టుకోవడం జరిగింది. దాని ప్రకారం మేజర్ ప్రాజెక్టులో 50 శాతం వాటర్ యూజర్స్ అసోసియేషన్ తీసుకుంటారు. 20 శాతం డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ఇస్తున్నాము. అదే మాదిరిగా 20 శాతం ప్రాజెక్టు లెవల్ కమిటీలకు ఇస్తున్నాము. 10 శాతం లోకల్ బాడీలకు పంపిణీ చేశామని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను. అదే మాదిరిగా మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టయితే 60 శాతం వాటర్ యూజర్స్ అసోసియేషన్స్‌కి 30 శాతం ప్రాజెక్టు లెవల్ కెనాల్స్‌లో డిస్ట్రిబ్యూషన్‌కి ఇస్తున్నారు. 10 శాతం లోకల్ బాడీలకు ఇస్తున్నాము. మైనర్ ఇరిగేషన్‌లో 90 శాతం వాటర్ యూజర్స్ అసోసియేషన్‌కి, 10 శాతం లోకల్ బాడీలకు ఇస్తున్నామని కూడా తెలియజేసుకుంటున్నాను.

ఇదివరకు మీరు చూస్తే మొత్తం మనం ఆలోచించినప్పుడు ఈ వాటర్ యూజర్స్ అసోసియేషన్‌లో మూడు లెవల్స్ మనం పెట్టుకున్నాము. మొదటి స్థాయిలో వాటర్ యూజర్స్ అసోసియేషన్స్, రెండవ స్థాయిలో డిస్ట్రిబ్యూషన్ కమిటీలు, మూడవ స్థాయిలో ప్రాజెక్టు లెవల్ కమిటీలు. మొదటి రెండు స్థానాలకు ఎన్నికలయ్యాయి. మూడవ స్థానానికి కూడా రైతులు చేసుకోగలిగితే వీలయినంత త్వరలో వారికే హ్యాండోవర్ చేస్తామని తెలియజేసుకుంటున్నాను. ఇదివరకు కొన్ని వేల కోట్ల రూపాయలు మనం ఖర్చు పెట్టి ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టాము. మెయిన్‌టెనెన్స్‌కు డబ్బులు పెట్టలేదు. కాలువలు సరిగా తవ్వలేదు. వచ్చే నీరు సరిగా ఉపయోగించలేకపోతున్నారు. వాటర్ కూడా ఫ్లో లేకుండా ఉండడం, మొత్తం ఎక్కడికక్కడ ఎవాపరేట్ కావడం, మొత్తం మీద సీపేజ్ కావడం ఆ విధంగా నష్ట పోయాము. ఇదివరకు రూ. 40 లు మాత్రమే ఎకరాకు ఇచ్చారు. ఆ రూ. 40 ల తోనే ఎస్టాబ్లిష్‌మెంట్‌కు ఖర్చు పెట్టాము. 5, 10 శాతం ఖర్చు పెట్టి ఉంటాము. ఈ రోజు మీరందరూ ఆలోచిస్తే ఈ రూ. 40 లు కాకుండా రూ. 100 లు ఖర్చు పెట్టి మొత్తం అన్ని కాలువలు రిపేర్ చేయడం కోసం ఇవి చేయడం జరిగింది. రాబోయే రోజులలో వాటర్ రేటు ఏదయితే కడుతున్నారో ఆ డబ్బును రైతుకు ఇస్తాము. వారినే కాలువలు మెయిన్‌టెయిన్ చేసుకోమంటున్నాము. మనకు కరువులు అవీ రావడం వల్ల డబ్బు కలెక్టు చేయలేక పోతున్నాము. మొత్తం కలిసి చూస్తే రూ. 115 కోట్లు డిమాండ్ వాటర్ రేటు రావాలి. అందులో రూ. 29 కోట్లు మాత్రమే వసూలయింది. ఆ రూ. 29 కోట్లు కూడా ఈ రూ. 200 కోట్లలో ఉంది. ఆ విధంగా అడ్జస్టు చేయడం జరిగింది. అయితే ఈ రోజు మనం కలెక్టు చేయలేదు కాబట్టి పనులు నిలిపి వేస్తే ఇబ్బందులు వస్తాయనే ఉద్దేశ్యంతో ముందు పనులు కావాలి అని రూ. 203 కోట్లు వారి పరిధిలో పెట్టామని కూడా తెలియజేసుకుంటున్నాను. అంతేకాకుండా కాలువలు మెయిన్‌టెయిన్ చేయడమే కాకుండా

ఇవన్నీ మనం చూసిన తరువాత రాబోయే రోజులలో వాటర్ ఆడిట్ చేయాలనే ఉద్దేశ్యంతో గవర్నమెంట్ ఉంది. అదేవిధంగా మనం చూస్తే ప్రాజెక్టు లెవల్ నుంచి డిస్ట్రిబ్యూషన్‌కి ఎంత ఇస్తున్నాము. డిస్ట్రిబ్యూషన్ నుంచి యూజర్స్‌కి ఎంత వాటర్ ఇస్తున్నాము, వారు ఎన్ని వేల ఎకరాలు చేస్తున్నారు వచ్చిన డబ్బు సక్రమంగా ఇవ్వడం, ప్రతి నీటి బొట్టు సద్వినియోగం చేసేలా ఈ కార్యక్రమాలన్ని కూడా ఎస్టాబ్లిష్ చేశామని కూడా మీకు తెలియ జేసుకుంటున్నాను. ఇమ్మీడియట్‌గా చేయమని కలక్టర్లకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. వాటర్ అసోసియేషన్ మీటింగ్ పెట్టమని – అందరి ప్రతినిధులను కన్వీన్స్ చేయబోతున్నారు. అది అసోసియేషన్ మీటింగ్ పెట్టమని – అందరి ప్రతినిధులను కన్వీన్స్ చేయబోతున్నారు. అది అయిన తరువాత ఆయకట్‌దారులతో వాటర్ యూజర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్స్‌తో మీటింగ్ పెట్టి ఎంత డబ్బు వచ్చింది, అధికారులు ఏమున్నాయి ఏ విధంగా ఫైనల్ చేయాలి అని డిస్కస్ చేస్తున్నారు. ప్రతి నెల రోజులకో, 15 రోజులకో ఒకసారి మీటింగు పెట్టుకుని ఎక్కడయినా డబ్బులు రాకపోయినా ఏమి సమస్యలున్నా పరిష్కారం చేస్తారని మీకు తెలియజేసుకుంటున్నాను. ఈ మూడు నెలల తరువాత మళ్లీ ఒకసారి కాలువలు, పొలాల గట్లు ఏమి ఉన్నాయో వాటిప్పైన చెట్లు వేసుకోమంటున్నాము. అదేమాదిరిగా మైనర్ ఇరిగేషన్ సోర్సుకు తుమ్మ చెట్లు వేసుకోమని ప్రొటెక్టు చేసుకోమని చెబుతున్నాము. దానికి కూడా ఆర్థిక సహాయం చేయబోతున్నాము. ఇది హిస్టారికల్ బిల్. ఈ రోజు ప్రభుత్వ అధికారాన్ని రైతులకు ఇచ్చాము. వాటర్ యూజర్స్ అసోసియేషన్స్‌కి ఇచ్చాము. ప్రజల దగ్గర అధికారాలు ప్రభుత్వం తీసుకోవడమే ఇన్ని సంవత్సరాలుగా జరిగింది. ఈ రోజు మొట్టమొదటిసారి ప్రభుత్వం దగ్గర ఉన్న అధికారాలను రైతులకు ఇస్తున్నాము. బెనిఫిషరీస్‌కు ఇస్తున్నాము. డబ్బు ఇస్తున్నాము. అదేమాదిరిగా పెత్తనం కూడా వారికే ఇచ్చి, అజమాయిషీ కూడా వారికే ఇచ్చి ఇంజనీరింగ్ డిపార్టుమెంటును జవాబు దారీ చేస్తున్నాము. దీనికి మిమ్ములను కోరేది ఒక్కటే. మంచి కార్యక్రమాన్ని స్టార్ట్ చేశాము. ఈ రూ. 200 కోట్లు ఖర్చు పెట్టిన తరువాత ఇంకా ఎక్కడయినా పనులు హెవీగా ఉంటే సరిగా చేయాలనుకుంటే దానికి కూడా డబ్బు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. రైతులు రెండు సంవత్సరాల్లో వీలయినంత వరకు ఎంతయితే కమాండ్ ఏరియా డిమాండ్ ఉన్నదో, ఎస్టిమేషన్ ఉన్నదో పూర్తిగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం స్టార్ట్ చేశాము.

నేను మిమ్ములను మనస్పూర్తిగా కోరేది మీ మీ నియోజకవర్గాలలో పూర్తిగా మీరు సహకరించమని ఈ వాటర్ యూజర్స్ అసోసియేషన్‌కి ఉపయోగపడేలా చేయమని, వారిలో అవేర్‌నెస్ తీసుకురమ్మని కోరుతున్నాను. ఈ విధంగా రాష్ట్రంలో మొత్తం కాలువలు బాగుండే విధంగా చేయాలని మిమ్ములను కోరుకుంటున్నాను. ఏ వాటర్ యూజర్స్ అసోసియేషన్ వారు బాగా పని చేస్తారో వారికి ఇన్సెంటివ్స్ ఇస్తున్నాము. ఆ డబ్బుతో వారు లైనింగ్ చేయడం, ఇంకా వేరే కార్యక్రమాలు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఎవరైనా సరిగా పని చేయకపోతే ఒక సంవత్సరం తరువాత ఆ అధ్యక్షుని తీసి వేసి కొత్త అధ్యక్షుని పెట్టుకునే అధికారం కూడా ఉంది. ఎవరయినా సరిగా పని చేయకపోతే రీకాల్ చేసే అధికారం రైతుకు ఉంది. ఈ చట్టంలో ఇచ్చాము. ఇంత మంచి కార్యక్రమం, దీనికి

మీరు అందరూ కూడా సహకరించవలసిందిగా మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీ అందరి దగ్గరా సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

(అంతరాయం)

1.10 మ. ఛైర్మన్:- అవసరమనుకుంటే యిరిగేషన్ డిమాండ్స్‌లో చెప్పండి. ఇది పాలసీ స్టేట్‌మెంట్ మాత్రమే. నాగేశ్వరరావుగారూ, యిరిగేషన్ డిమాండ్స్ వున్నాయి కదా, దాంట్లో సజెస్ట్ చేయండి. చాలా డిమాండ్స్ పెండింగ్‌లో వున్నాయి. హైదరాబాదు డ్రింకింగ్ వాటర్ సప్లై డిమాండ్ కూడా యింకా పెండింగ్‌లో వుంది. ప్లీజ్, ఓన్లీ క్లారిఫికేషన్.

Sri K.R Suresh Reddy:- Speaker Sir, while the Hon'ble Chief Minister was reading out the statement on the water users' associations, he fixed up a tremendous responsibility on the water users associations. He has stated that it is a historical Bill. అంత బాధ్యత వాళ్లపై పెడుతున్నపుడు, వాటర్ యూజర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్స్‌కు లేదా సభ్యులకుగాని ఏవయినా బాధలుంటే, వాటిని చూడడానికి ఎటువంటి ఫోరం లేదు. అందుకొరకే గ్రామ స్థాయిలో విలేజ్ కమిటీలు, మండల స్థాయిలో డిస్ట్రిబ్యూషన్‌కు సంబంధించిన కమిటీలతో ఒక ఫోరంను ఏర్పాటు చేయడానికి ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఈ చట్టం చేసేటప్పుడు మేము కూడా బలపరిచాము. 10300 చిల్లర నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు పెట్టడం, అదేవిధంగా 173 డిస్ట్రిబ్యూషన్ సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం మంచి పద్ధతే. రూ. 106 కోట్లు మేజర్ ప్రాజెక్టులకు, అలాగే 25 కోట్లు మైనర్ యిరిగేషన్ ప్రాజెక్టులకు నీటి వినియోగదారుల సంఘాల ద్వారా రేషియో పద్ధతిలో యివ్వడాన్ని మేము కూడా బలపరుస్తున్నాము. ఇందులో మేము పూర్తిగా యిన్వాల్వ్ అవుతాము, కోఆపరేట్ చేయడానికి సిద్ధంగా వున్నాము. అయితే ఒక సలహా యివ్వదలచుకున్నాను. మన రైతులు యింకా ఈ పద్ధతికి అలవాటు పడలేదు. అంత మాత్రం చేత ఈ విషయంలో మనం నిర్లక్ష్యం చేయరాదు. Persistently and consistently we should convince them. అధికారులు చాలావరకు ఆధిపత్యం చెలాయిస్తున్నారు, మామూలుగా యింతవరకయితే వారు మా క్రింద పని చేయలేదు, వాటర్ యూజర్స్ అసోసియేషన్స్‌కు సంబంధించి లష్కర్లను, ఎ.ఇ.లను పెడుతామని అంటున్నారు. ప్రభుత్వం యొక్క ఖర్చు పెరిగే అవకాశం వుంది. ఏమయినప్పటికీ అధికారుల మీద అజమాయిషీ లేకుంటే ఈ సిస్టం ఫెయిల్ అవుతుంది. మన అధికారులంతా కొన్ని సంవత్సరాల నుంచి ఒక సిస్టంకు అలవాటుపడ్డారు. You should exert all the influence to help them. ప్రభుత్వం చేపడుతున్న ఈ విధానంలో మేము యిన్వాల్వ్ అవుతాం, ఏవయినా అనుభవాలు మా దృష్టికి వస్తే మీకు తెలియజేస్తాం.

శ్రీ జక్కా వెంకయ్య:- నీటి వినియోగదారుల సంఘాలకు యిచ్చే నిధులు మామూలు మెయిన్‌టెనెన్స్‌కే బొటాబొటిగా సరిపోతాయి. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు చెరువులు తెగినపుడు, గండ్లు పడినపుడుగాని వాటిని సరిచేయడానికి ఆ నిధులు చాలవు. ఇప్పుడు ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన దాంట్లో, నేచురల్ కలామిటీస్ వచ్చినప్పుడు, ఏ విధంగా దాన్ని ఎదుర్కొంటారో చెప్పలేదు. అందువల్ల తెగిన చెరువులను రిపేర్ చేయడానికి, గండ్లను పూడ్చడానికి అవకాశం లేదు. కాబట్టి నేచురల్ కలామిటీస్ వచ్చినప్పుడు పరిస్థితి ఎదుర్కొనేందుకు ఏదయినా ప్రత్యేక గ్రాంటును ఏర్పాటు చేయవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. హరీశ్వరరెడ్డి (పరిగి):- అధ్యక్షా, ఈ వాటర్ యూజర్స్ అసోసియేషన్ బిల్లు చాలా ప్రధానమయినది. ముఖ్యమంత్రిగారు వాటిని రైతులకు అప్పజెప్పినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ఒక విషయం క్లారిఫై చేయాలని కోరుతున్నాను. వంద ఎకరాల కంటే తక్కువ వున్న ప్రాంతం ఈ వాటర్ యూజర్స్ అసోసియేషన్ పరిధిలోకి రావడం లేదు. సుమారు 90-80 ఎకరాలున్నప్పటికీ ఆ ఏరియా దాని పరిధిలోకి రావడం లేదు. చాలా గ్రామాలలో చిన్న చిన్న కమతాలున్నాయి. చివరికి రెండు ఎకరాలు తక్కువవున్నా నీటి వినియోగదారుల సంఘం పరిధిలోకి రావడం లేదు. కాబట్టి దీన్ని గురించి క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి (బాన్సువాడ):- అధ్యక్షా, మొట్టమొదటిసారిగా, భారత దేశంలో నీటివినియోగదారుల సంఘాలకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిపి, యింతవరకు రైతే రాజు అన్న పదం కాగితాలకే పరిమితం కాగా, ఈనాడు ఈ సంఘాలకు ఎన్నికలు జరిపి రైతే రాజు అన్న విషయాన్ని ప్రాక్టికల్‌గా చేసినటువంటి ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడుగార్కి దక్కుతుందనే విషయాన్ని మీకు మనవి చేస్తున్నాను. ఇది చాలా ఆదర్శవంతమయిన కార్యక్రమం, ఎందుకంటే ఈ అసోసియేషన్ క్రింద మేజర్ యిరిగేషన్ ప్రాజెక్టులు అనేకం వున్నప్పటికీ, ప్రత్యేకంగా ఈ మేజర్ యిరిగేషన్ ప్రాజెక్టు గురించి త్రిటయర్ సిస్టంను ఏర్పాటు చేసి, గ్రామ స్థాయిలో, ప్రైమరీ స్థాయిలో నీటి వినియోగదారుల సంఘాలను, తర్వాత డిస్ట్రిబ్యూషన్ కమిటీలను, అదేవిధంగా ప్రాజెక్టు కమిటీలన్నవి ఏర్పాటు చేసి వాటికి ప్రత్యేకమయిన అవకాశాలను, అధికారాలను కల్పించి, దాని ద్వారా కాల్వలను, చెరువులను మరమ్మత్తు చేసుకునే అవకాశం ఈనాడు ప్రత్యేకంగా ఈ బిల్లులో కల్పించడం జరిగింది. కాల్వలకు మరమ్మత్తులు చేయకపోవడం వల్ల, గండ్లు పడడం వల్ల, కాల్వలను గత ఎన్నో సంవత్సరాలుగా రిపేర్ చేయకపోవడం వల్ల ప్రతి సంవత్సరం ఆయకట్టు తగ్గిపోతోంది. లక్షలాది టెయిలెండ్ ఎకరాలకు నీరు అందక, పంటలు ఎండిపోయి, బీడులుగా మారిపోతున్నాయి. ఈ పద్ధతి ద్వారా నీటి సంఘాలకు ఎన్నికలు జరిపి, కాల్వలను, చెరువులను మరమ్మత్తు చేసుకునే అవకాశం రైతులకు కలిగింది. ఇది చాలా చక్కని పద్ధతి. మరమ్మత్తుల నిమిత్తం ఎకరాకు రూ. 100 వంతున యివ్వడానికి ప్రభుత్వం నిశ్చయించిందని ముఖ్యమంత్రిగారు చెప్పారు.

అధ్యక్షా, దయచేసి బెల్ కొట్టకండి, యిది చాలా యింపార్టెంట్ విషయం. ఇందాకా రెండు గంటల పాటు సభా సమయం వృథా అయిందే, అప్పుడు ఏమనలేదే. ఒక రైతుగా చెబుతున్నాను. దయచేసి నా సూచనలు పాటించండి. మా ప్రాంతంలో కాల్వలకు, చెరువులకు మరమ్మత్తులు చేయించి, జన్మభూమి కార్యక్రమంలో దీన్ని యింప్లిమెంట్ చేశాం. ఎన్నో సంవత్సరాల నుంచి నీరు అందని భూమికి రైతుల సహకారంతో నీరు అందించడానికి సంఘాల అధ్యక్షులు కృషి చేయడం జరుగుతోంది. రైతే రాజు అన్న పదాన్ని ప్రాక్టికల్‌గా యింప్లిమెంట్ చేసిన ఘనత మన ముఖ్యమంత్రిగార్కి దక్కుతుందని చెబుతూ, మనస్ఫూర్తిగా ఆయనను అభినందిస్తున్నాను.

శ్రీ ఎ.జె.వి. బుచ్చిమహేశ్వరరావు:- అధ్యక్షా, రైతులకు వున్నటువంటి భూములలో, వారు చిన్న చిన్న సిల్టులను కూడా తీసుకోలేని పరిస్థితుల్లో, వారికి వున్నటువంటి లేజీనెస్ పోగొట్టాలనే ఉద్దేశ్యంతో ...

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి:- అధ్యక్షా, నన్ను మాట్లాడనీయండి, రేపు రాబోయే రోజులన్నీ రైతులవే. చాలా ప్రాంతాలలో కాల్వలకు, చెరువులకు గండ్లు పడుతున్నాయి. వాటిని మరమ్మత్తు చేయడం లేదు. ఈ విధంగా గండ్లు పడడం, తెగిపోవడానికి కారణమేమంటే కాల్వలకుగాని, చెరువులకుగాని ప్రక్కన సపోర్టింగ్‌గా వుండే బండ్స్ గాని భూమి గాని యితరులు ఆక్రమించి యూజ్ చేసుకోవడం వల్ల ఆ విధంగా జరుగుతోంది. దాన్ని అరికట్టినట్టయితే కాల్వలు తెగిపోకుండా, చెరువులు గండ్లు పడకుండా చూడవచ్చు. కమాండ్ ఏరియాలోగాని, నాన్ కమాండ్ ఏరియాలోగాని చెరువులున్నాయి. ఎన్నో సంవత్సరాలుగా వాటిల్లో పేరుకపోయిన సిల్టును తీయకపోవడం వల్ల ఆ చెరువుల క్రింద వున్న ఆయకట్టులోని పంటలు నీరందక ఎండిపోతున్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు కెనాల్ సిల్ట్ రిమూవల్‌తోబాటు ట్యాంక్స్ సిల్ట్ రిమూవల్ గురించి కూడా చెప్పారు. ఈ ట్యాంకుల సిల్ట్ విషయం రైతు సంఘాలకు అప్పజెప్పినట్లయితే, వారు సిల్ట్ తీయడం వల్ల ఆయకట్టు ప్రాంతం పెరుగుతుంది అదేవిధంగా చెరువుల్లో సిల్ట్ తీయడం వల్ల వాటి సామర్థ్యం పెరుగుతుందని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

1.20 మ. శ్రీ ఎ.జె.వి. బుచ్చిమహేశ్వరరావు:- అద్యక్షా, రైతుల పరిస్థితిని గురించి శ్రీనివాసరెడ్డిగారు చక్కగా వివరించారు. అయితే అక్కడ వారి పరిస్థితి వేరు, మా దగ్గర పరిస్థితి వేరు. మాది ముంపుకు గురి అయిన ప్రాంతం. రైతులు ఎలా వున్నారంటే చేనుకు వెళ్లి కళ్లం వేయాలన్నా ప్రభుత్వమే వేయాలనే లేజీనెస్ వారితో వుంది. అటువంటి పరిస్థితిలో శ్రీ యన్. చంద్రబాబునాయుడుగారు చక్కటి నిర్ణయం తీసుకున్నారు. దొంగకు పెత్తనం యిస్తే చక్కగా కాపాడతాడు. రైతుల చేతికే పెత్తనం యిచ్చి కాల్వల పరిస్థితిని మెరుగు చేసుకోండి అన్నందుకు ప్రప్రథమంగా వారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా మూడు విషయాలు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకు రాదలచుకున్నాను. ప్రప్రథమంగా వాటర్ యూజర్స్ అసోసియేషన్స్‌లో డైరెక్టర్స్ కొరకు జరిగిన ఎలక్షన్స్‌లో పైసలు యివ్వడం జరగలేదు. ఎలక్షన్స్ జరగని చోట్ల ఎలక్షన్స్ జరిపి

వారికి అధికారాలు యివ్వాలని తమ ద్వారా ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను. మా ఏరియాలో లాకులు వుంటాయి. అక్కడ నాలుగైదు ఎకరాల స్థలం వుంటుంది ఇక్కడ ఒక్క మొక్క కూడా లేని పరిస్థితి వుంది. ఆ స్థలాన్ని వాటర్ యూజర్స్ అసోసియేషన్ వారికి యిచ్చి మొక్కలు నాటిస్తే కొంత ఆదాయం వస్తుందని తమ ద్వారా ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను. వందల ఎకరాల ఆయకట్టు కాల్వల క్రింద వున్న చిన్న ఇరిగేషన్ యూజర్స్ అసోసియేషన్స్ వున్నాయి వందల ఎకరాలు వున్న వారు, పది ఎకరాలు వున్నవారు కూడా వాటర్ యూజర్స్‌గా వున్నారు. వీరందరినీ మెంబర్స్‌గా జాయిన్ చేయాలని కోరుతున్నాను. ఇప్పటికి రెండు దఫాలుగా ఎన్నికలు జరిగాయి మూడవ దఫా కూడా ఎన్నికలు జరిపిస్తే మంచిదని తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. రామకృష్ణ (అనంతపూర్):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారిని ఈ విషయంలో అందరు అభినందించాలి. ముఖ్యమంత్రిగారు స్పష్టంగా ఒక విషయం ప్రకటించాలి. వరల్డ్ బ్యాంక్ నుండి లేదా యితరత్రా ఫండ్స్ తెచ్చి యుస్ఆర్‌ఇపిఎస్, యస్ఆర్‌బిసి మొదలగు మేజర్ ప్రాజెక్ట్సులకు డబ్బు ఖర్చు చేస్తున్నారు సంతోషమే. ఎన్నో వందల సంవత్సరాల నుండి వున్న చెరువులకు గండ్లు పడితే వాటిని పూడ్చే పరిస్థితి లేదు. రూ. 28 కోట్లు వాటర్ యూజర్స్ అసోసియేషన్స్‌కు యిచ్చారు తమిళనాడులో యూరోపియన్ ఎకనమిక్ కమ్యూనిటీ నుండి, వరల్డ్ బ్యాంకు నుండి డబ్బు తెచ్చి, చెరువులకు ప్రాధాన్యం యిస్తున్నారు. కేవలం రూ. 28 కోట్లు యిచ్చినంతమాత్రం చేత లాభం లేదు. తెలంగాణా, రాయలసీమలోని వెనుకబడిన ప్రాంతాలలోగల చెరువుల కోసం కనీసం రూ. 1,000 కోట్లు అయినా ఖర్చు చేయవలసిన అవసరం వుంది అలా చేస్తే దాదాపు 30 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది. వేల గ్రామాలలోని మంచినీటి సమస్య పరిష్కారం అవుతుంది. తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని ఒక విషయం కోరుతున్నాను. పెద్ద పెద్ద ప్రాజెక్టుల కొరకు నిధులు ఖర్చు చేయవలసిందే. అదేవిధంగా చెరువులు, కుంటల కొరకు ఒకేసారి లార్జ్ స్కేల్‌లో ఖర్చు చేస్తే లక్షల ఎకరాల భూమిని సాగు చేయడానికి వీలవుతుంది. లక్షల గ్రామాలకు మంచినీటి సదుపాయం ఏర్పడుతుంది. అందువల్ల ప్రాధాన్యత యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ యస్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి నాది ఒక చిన్న సూచన. ముఖ్యంగా మెట్ట ప్రాంతాలలో చిన్న చిన్న కుంటలు వున్నాయి. వాటిలో రెండు నెలలో, మూడు నెలలో నీరు వుంటుంది. అటువంటి కుంటలు గ్రామాలకు దగ్గరలో వుంటాయి. వాటిని ఊట చెరువులుగా ప్రకటిస్తే గ్రామస్థులు రిపెయిర్స్ చేసుకుంటారు. అవి మంచినీటికి ఉపయోగపడతాయి. వాటిని బాగుచేయించుకోవడానికి గ్రామస్థులు, పంచాయతీ బాధ్యత వహించడానికి అవకాశం వుంటుంది. కొందరు మిత్రులు వేరే కమిటీలు వేయమని అడిగారు. కొన్ని కుంటల క్రింద బావులు త్రవ్వి కరెంట్ తీసుకోవడం జరిగింది వాటిని ఊట చెరువులుగా ప్రకటిస్తే వాటర్ టేబుల్ నిల్వడానికి కూడా ఉపయోగపడతాయి. ఆ పని చేయవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. దయాకరరెడ్డి (అమరచింత):- అధ్యక్షా, రైతుల చేతిలోనే ఆధ్యతలను పెట్టే విధానాన్ని నేను సమర్థిస్తున్నాను. నేను రెండు సూచనలు చేయదలచుకున్నాను. గత ఎన్నో సంవత్సరాలుగా పెత్తనానికి అలవాటుపడ్డ అధికారులు రైతుల చేతికి నిర్వహణకు అప్పగిస్తే సహించే విధానంలో వున్నారా? వారు రైతులకు టెక్నికల్ అసిస్టెన్స్ యిస్తారా? రైతులు తమ యిబ్బందులను అతిక్రమించి సక్రమ నిర్వహణ చేయవలసిన అవసరం వుంది. నిధులను డ్రా చేసే విషయంలో, రూ. 30 వేలు, రూ. 50 వేల చెక్కులను డ్రా చేసే విషయంలో వర్క్స్ క్రింద డ్రా చేసే పరిస్థితి ఉంది. డబ్బు డ్రా చేసే విధానం గాని, ఎస్టిమేట్స్ కానీ గ్రామసభ ద్వారా చేస్తే బాగుంటుంది. నీటితీరువా శాఖ అనేది క్రొత్తగా 5, 10 మందితో ఏర్పడింది. క్రొత్తగా నీటి సంఘాలు ఏర్పడినందున నిర్వహణ తీరు అర్థం గాని పరిస్థితిలో రైతులు వున్నారు ఎస్టిమేట్స్ గ్రామసభ ద్వారా వస్తే రైతుల నిర్వహణా విధానం బాగుంటుందనేది నా సూచన. ఈ విధానం చాలా మంచిది. ఈ దేశంలో ఏ సంస్థను అయినా రెండు రోజుల్లో మూయించాలంటే, ఆ సంస్థ పేరు ప్రక్కన గవర్నమెంట్ అని పెడితే తెల్లవారేసరికి మూతపడుతుంది. రైతుల చేతిలో నిర్వహణ వుంటే వారి బాధ్యత పెరుగుతుంది. గ్రామసభ ద్వారా ఎస్టిమేట్స్ ఎప్రూవ్ కావాలని, నిధులను గ్రామ సభ ద్వారా డ్రా చేయాలని రెండు సూచనలను ప్రభుత్వానికి చేస్తున్నాను.

శ్రీ పి. బ్రహ్మయ్య (రాజంపేట):- అధ్యక్షా, ఇది దేశంలోనే చాలా విప్లవాత్మక మైనటువంటిది. ఇది రైతులకు, ప్రజానీకానికి చాలా ఉపయోగపడేటటువంటిది. ఇదివరకు చెరువులు, కాల్వలు, కమాండ్ ఏరియాలో ఉన్న నీటి తీరువా కాల్వలు, యివన్నీ కూడా సరియగు మేనేజ్‌మెంట్ లేక, అధికారులు తమకు అనుకూలంగా వుండే పద్ధతుల్లో నిధులను దుర్వినియోగం చేసి రైతులకు చివరి ఆయుకట్టు వరకు పొలాలకు నీరు అందించకుండా వుండడం వల్ల లక్షల ఎకరాల భూమి పాడుపడి సాగులేకుండా వుండేది. రెండు, మూడు సంవత్సరాలకు ఒకసారి వర్షాలు అనుకూలిస్తే సాగు అవుతున్నా వున్న సమయంలో ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకొని పది వేల సంఘాలు ఏర్పాటు చేసి, ఆంధ్రప్రదేశ్ రైతాంగాన్ని, ఆయకట్టుదారులను కాపాడడం అనేది హర్షించదగ్గ విషయం. ప్రభుత్వానికి రెండు మూడు రకాలుగా ఉపయోగపడే అంశాలు కొన్ని వున్నాయి. కడప జిల్లాలో ఊట కాల్వల క్రింద వ్యవసాయం వుంది. కృష్ణదేవరాయల కాలం నుండి వున్న ఊట కాల్వలు కొన్ని వున్నాయి. పవర్ ఉపయోగించకుండా 700, 800 ఎకరాల దాకా సాగయ్యే ప్రాంతాలు కూడా కొన్ని వున్నాయి. పాపాగ్ని, చెయ్యేరు క్రింద, ఒక్కొక్క కాలువ క్రింద సుమారు 400 ఎకరాల భూమి సాగవుతుంది. నేచురల్ రిసోర్సెస్‌ను కాపాడడం కోసం నీటి సంఘాలను పెట్టారు. ముఖ్యమంత్రిగారు జన్మభూమి కార్యక్రమం క్రింద నీటి సంఘాలకు రూ. 50 వేలు యిచ్చి మా ఏరియాలో పవర్ ఉపయోగించకుండా, 28 ఊట కాల్వల ద్వారా 8,700 ఎకరాల భూమి సాగు కావడానికి దోహదం చేశారు. నీటి సంఘాల ద్వారా 12 వేల ఎకరాల భూమికి అదనంగా మా ఏరియాలో నీరు లభించింది. నీటి సంఘాల ద్వారా గత 20 సంవత్సరాలుగా పూడుకపోయిన స్వాభావికమైన ఊట చెరువులను బాగుచేయించి వాటి ద్వారా గ్రామాలలో మంచినీరు, వ్యవసాయానికి కావలసిన నీరు అందించడమే కాకుండా ఊట చెరువులు కూడా రక్షించబడతాయని తమ ద్వారా ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను.

1.30 మ. కాని దీనిని స్టాండర్డైజ్ చేసే దానికి స్వల్ప నిధులు కాకుండా, ఏ ప్రపంచ బ్యాంక్ నిధులనో, కనీసం ఒక కాలువకు 7 లక్షల రూ. వరకు ఖర్చు పెడితే, దాదాపు 400 నుండి 600 ఎకరాల వరకు ఆయకట్టు క్రిందకు వచ్చే ఏడెనిమిది గ్రామాల సన్నకారు రైతులకు ఉపయోగపడుతుంది కాబట్టి ముఖ్యమంత్రిగారు దానిని కూడా పరిశీలించ వలసిందిగా కోరుతూ, ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని అభినందిస్తున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, ఈ రోజు ఈ ప్రభుత్వం రైతు సంఘాలకే నిధులు కేటాయించడం, రైతులనే ఇన్‌వాల్వ్ చేయడం సంతోషించదగ్గ విషయం. దానిని మేము కూడ హర్షిస్తున్నాం. అయితే ఇందులో ఉండేటటువంటి లోపాలను గుర్తించి, ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటే బాగుంటుంది

ఉదాహరణకు భారీ ప్రాజెక్టులంటే కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టాలి, అది సంవత్సరం, సంవత్సరానికి వ్యయం పెరగడమే తప్ప, పెట్టుబడి పెట్టినంత ప్రయోజనం సాధించుకొనే పరిస్థితి లేదు. కేంద్రంలో ఎవరు అధికారంలోకి వచ్చినా దానికి సరైన నిధులు కేటాయించలేని పరిస్థితి, ఇబ్బందులున్నాయి. అందువల్ల చిన్న, చిన్న విషయాల ద్వారానే ప్రభుత్వం కొన్ని సమస్యలను సమస్య చిన్నదే, దానిని సాల్వ్ చేసుకొంటే - ఎక్కువ ప్రయోజనం పొందే అవకాశాలున్నాయి. ఉదాహరణకు నా నియోజకవర్గంలో 100 చెరువులున్నాయి. అందులో దాదాపు 50, 60 చెరువులు పూడికతో నిండిపోయాయి. ఒక్కొక్క చెరువు క్రింద 200 ఎకరాలు, కొన్ని చెరువుల క్రింద అయితే రెండు వేల ఎకరాల వరకు సాగుబడి చేసుకొనే పరిస్థితి ఉంది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఫలితాన్ని సాధించ డానికి ఈ చెరువుల్లోని పూడికను తీసివేయించి, వాటిని రైతులకు అనుకూలంగా చేస్తే బాగుంటుంది. అదే విధంగా ఇందులో రైతుల్ని ఇన్‌వాల్వ్ చేయడం చాల సంతోషమే. కాని అమాయకులైన రైతులు, అదేవిధంగా ఎడ్యుకేషన్ లేని రైతులు వాళ్లకు వచ్చే ఫండ్స్‌ను సక్రమంగా వినియోగించుకోవడం తెలియని పరిస్థితిలో ఉన్నారు. కాబట్టి ఇందులో కూడ రాజకీయాలు చోటు చేసుకోవడం, అదేవిధంగా అధికారుల యొక్క జోక్యం, జాప్యం వల్ల రైతులకు అన్యాయం జరిగేటటువంటి పరిస్థితిని నివారించడం కోసం ప్రభుత్వం గట్టి చర్యలు ఏమి తీసుకొంటుందో ఇందులో చెప్పలేదు. అందువల్ల రైతులకు సరిగా న్యాయం జరగాలంటే, ప్రభుత్వం అందించే సహాయం రైతులకు నేరుగా అందాలంటే, కట్టుదిట్ట మైన చర్యలు ప్రభుత్వం తీసుకొంటే బాగుంటుందని మా సలహా, ఉద్దేశ్యం.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ప్రభుత్వం భారీ మధ్యతరహా, చిన్న తరహా అన్ని సాగునీటి పథకాల కోసం 1997 జూన్‌లో 10,292 నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు నిర్వహించింది. అట్లాగే నవంబర్‌లో 173 డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు కూడ ఎన్నికలు పూర్తి చేశారు. అయితే ఈ కమిటీలకు ఇప్పటి వరకు పని లేనందున, పని కల్పిస్తున్నారు. తద్వారా రైతులను ఆదుకొంటామని చెప్పినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అయితే ముందు రైతు సంఘాలకు మొత్తం నిర్వహణ బాధ్యతలను బదిలీ చేయడం కొరకు ప్రాజెక్టు స్థాయి కమిటీలను కూడ ఏర్పాటు చేయడం అవుతుందని

ముఖ్యమంత్రిగారు చెప్పారు. అయితే ఈ ప్రాజెక్టు స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినప్పుడు, గ్రామ స్థాయిలో గ్రామసభ, మండల స్థాయిలో మండల ఆఫీసులుంటాయి; కాబట్టి ప్రాజెక్టు స్థాయిలో కూడా ఆఫీసు ఉంటుందా? ఉండదా? ఆఫీసు తప్పకుండా ఉండాలని మేము కోరుతున్నాం. అదేరకంగా ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు పెద్ద పెద్ద గండ్లు పడటం, చెరువులు కొట్టుకొనిపోవడం, కట్టలు తెగిపోవడం, వాటి మరమ్మతులకు గాను అక్కడి నీటి వినియోగదారుల సంఘాల వాళ్ళు ఎకరానికి 100 రూ.ల చొప్పున కలెక్టు చేసే సొమ్ము సరిపోదు. అటువంటప్పుడు ప్రభుత్వమే ఆదుకొంటుందా అనే విషయాన్ని ఇక్కడ తెలుపవలసిన అవసరం ఉంది. మూడవది, నీటి వినియోగదారుల సంఘాలకు నీటిపారుదల రంగానికి సంబంధించిన ఇంజనీర్ల స్థాయి వరకే సంబంధం ఉంటుంది. కాని రెవెన్యూ వాళ్ళకు ఎంతవరకు సంబంధం ఉంటుందని మీ ద్వారా అడుగుతున్నాను. జిల్లాకలెక్టరు, జిల్లా పరిషత్, మండల పరిషత్ అధ్యక్షులను సమావేశాలకు పిలిచినప్పుడు, ఈ నీటి వినియోగదారుల సంఘాల సభ్యులను కూడా పిలవడానికి అవకాశం ఉంటుందా? కనీసం ప్రాజెక్టు స్థాయి కమిటీ సభ్యులను అయినా పిలుస్తారా?

శ్రీ ఇ. పెద్దిరెడ్డి (హుజూరాబాద్):- భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించని విధంగా మన గౌరవ ముఖ్యమంత్రిగారు రైతుల పట్ల, ఈ రాష్ట్రాభివృద్ధి పట్ల, వ్యవసాయ రంగం పట్ల తీవ్రంగా ఆలోచించి మధ్యదళారీ వ్యవస్థ నుండి, దోపిడీ వ్యవస్థ నుండి, అభివృద్ధి నిరోధక శక్తుల నుండి, రైతులకు స్వేచ్ఛ కల్పించి, ప్రజల ద్వారా సేకరించిన ప్రతి పైసను కూడా సద్వినియోగపరచాలనే ఉద్దేశ్యంతో ఈ రోజు ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేయడం సభ యావత్తు ఆమోదించాలి, అభినందించాలి.

అధ్యక్షా, ప్రధానంగా నేను రెండు సూచనలు చేయదలచుకున్నాను. ఇ.ఎ.ఎస్. ద్వారా మనకు నిధులు వస్తున్నాయి. అందులో 60 శాతం వ్యవసాయరంగానికి, అదే విధంగా ప్రాజెక్టు నిర్మాణాలకు, చెరువుల నిర్మాణాలకు మనం ఉపయోగించుకొనే అవకాశం ఉంది. ఆ డబ్బుల్ని కూడ ఈ వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ ద్వారా ప్రాజెక్టులు కట్టడానికి వీలు కల్పించవలసిందిగా కోరుతున్నాను. అంతేకాకుండా, ఈవేళ మనం వాటర్షెడ్ ప్రోగ్రామ్స్ విస్తృతంగా చేపట్టడం జరుగుతున్నది. అందులో బాగా శిక్షణ పొందిన, బాధ్యులైన వ్యక్తులు, పరిపాలనపరంగా అనుభవం గడించిన వారు ఉంటారు కాబట్టి వారినీ కూడ ఇందులో భాగస్వాముల్ని చేస్తే బాగుంటుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అంతేకాకుండా ఈ నిర్ణయం ద్వారా నూటికి 70 శాతం వ్యవసాయరంగంపైనే ఆధారపడిన ప్రజలందర్నీ ప్రత్యక్షంగా భాగస్వాముల్ని చేయడం ద్వారా రాజ్యాంగానికి సరైన నిర్వచనం ఇచ్చిన వారయ్యారు. ప్రజాస్వామ్యానికి సరైన నిర్వచనం ఇచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. ఇందులో పరిపక్వత రావాలంటే వారందరికీ సాంకేతిక పరంగా ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ పెట్టవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

సంఘాల పని తీరుపై.

శ్రీ పి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, మీ ద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఏజెన్సీ ఏరియాల్లో వాటర్ యూజర్స్ అసోసియేషన్స్‌కు ఎలక్షన్స్ పెట్టలేదు. లోకల్ బాడీస్ ఎలక్షన్స్ విషయంలో కూడ సుప్రీంకోర్టులో స్టే ఉంది. కాబట్టి వాటికి ఏ విధంగా నిర్వహిస్తారు? ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న ట్యాంక్స్ విషయంలో కూడ ఎలక్షన్స్ పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. గాంధీ (వేపంజేరి):- అధ్యక్షా, మన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటు వంటి నీటి వినియోగదారుల సంఘాల విషయమై చేసిన ప్రతిపాదనను అభినందిస్తున్నాను. అయితే ఒక సూచనను మాత్రం చేయదలచుకున్నాను. ఈ రోజు ఇరిగేషన్ డిపార్టుమెంట్‌కు నాబార్డు ద్వారా ఎక్కువ నిధులు వస్తున్నాయి. 100 ఎకరాలపైన ఉన్న ఆయకట్టు గల ఇరిగేషన్ ట్యాంకులకు మాత్రమే నీటి వినియోగదారుల సంఘాల్ని ఏర్పాటు చేయడం జరిగింది మా చిత్తూరు జిల్లాలో ట్యాంకులన్నీ పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌కు చెందినవే. అయితే వీటికి రిపేర్లు చేసేందుకు పంచాయితీరాజ్ డిపార్టుమెంట్ దగ్గర నిధులు లేనందువల్ల మొత్తం చెరువులన్నీ పూడిపోయాయి. అదేవిధంగా త్రాగునీటి సమస్య మా జిల్లాలో ఎక్కువగా ఉంది. ఇంతకుముందే జిల్లా పరిషత్ జనరల్‌బాడీ మీటింగ్‌లోనూ, డి.డి.ఆర్.సి. మీటింగ్‌లోను ఒక తీర్మానం ప్రవేశపెట్టి, దానిని ప్రభుత్వానికి పంపించడం జరిగింది. పంచాయితీరాజ్ డిపార్టుమెంట్‌కు చెందిన 50 ఎకరాలపైన ఆయకట్టు గల చెరువులన్నింటిని కూడ ఇరిగేషన్ ట్యాంక్స్‌గా కన్‌వర్టు చేయాలని ఒక ప్రతిపాదన మేము ప్రభుత్వానికి పంపించడం జరిగింది. కాబట్టి దయచేసి ముఖ్యమంత్రిగారు దాని మీద చర్య తీసుకోవాలని సూచిస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

1.40 మ. శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:- అధ్యక్షా, ఈ చెరువులన్నీ నీటి వినియోగదారుల సంఘాలకు అప్పగించేక, మరి లోకల్ బాడీ ఒకటి వుంది. ఈ నీటి వినియోగదారుల సంఘాలున్నాయి. ఫిషరీస్ డిపార్టుమెంటు వుంది. చెరువులలో ఫిషింగ్ రైట్స్ ఎవరికి వుంటాయో క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అధ్యక్షా, నీటి వినియోగదారుల సంఘాలను స్వయం పోషకం చేయడం కోసం, ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం, రైతుల సంక్షేమం కోసం దీనిని ఏర్పాటు చేయడం జరిగిందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. వచ్చే 3 నెలల కాలంలో చెరువులు, కాల్వలు, తూములు మరమ్మత్తు చేయడానికి అనువైన సమయమని, కాబట్టి వెంటనే ఎకరానికి రూ. 100 నిధులు కేటాయించామని, ఏకగ్రీవంగా ఎన్నికైన సొసైటీకి రూ. 50 వేలు, మిగతా వాటికి రూ. 30 వేలు యిచ్చామని అన్నారు. వంద ఎకరాలున్న చెరువులు, ఐ.బి. ట్యాంకులు నీటి వినియోగదారుల సంఘాల అదుపులోకి వచ్చాయి. ఒక్కొకక్క చెరువుకు 5 ఏళ్లనుంచి, 10 ఏళ్ల నుంచి అదేవిధంగా కాల్వలకు మరమ్మతులు లేక, వాటికి రూ. 2 లేక 3 లక్షలు యిస్తే గాని మరమ్మతు కాని పరిస్థితి వుంది. ఇవి మరమ్మత్తు కావాలంటే ఈ రూ. 50 వేలు సరిపోవు. అదేవిధంగా 100 ఎకరాల ఆయకట్టు ఉన్నచోట రూ. 100 చొప్పున లెక్కవేస్తే రూ. 10 వేలు వస్తాయి. ఈ రోజు 60 వేలతో చెరువులు, కాల్వలు, తూముల మరమ్మతు చేయాలంటే కష్టం.

అందుకోసం ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంటులో – వచ్చే 3 నెలలలో మాత్రమే వర్కింగ్ సీజను అని కాబట్టి వెంటనే చేపడతామని అన్నారు. మరి మిగతా డబ్బు ఈ సంఘాలకు ఎట్లా కల్పిస్తారు? ఏ విధంగా మరమ్మత్తులు అవుతాయి? అదేవిధంగా ఒక్కొక్క నీటి సంఘం యొక్క యాజమాన్యంలో 10 వందలు లేక 15 వందల ఎకరాల ఆయకట్టులున్నాయి ఎకరానికి వంద రూపాయల చొప్పున చూస్తే యింకో లక్ష రూపాయలొస్తాయి. 20 కిలో మీటర్ల పొడవున్న కాల్వల మరమ్మతులు, స్లూయిస్ మరమ్మతులు, సిమెంటు నిర్మాణాలు చేయాల్సినవివున్నాయి. లీకేజ్ మరమ్మతులున్నాయి. వీటికి కనీసం 5 లేక 6 లక్షల రూపాయలతో గాని పనులు కావు. కాబట్టి దానికి కూడా పరిష్కారం మార్గం ప్రభుత్వం చేప్పాల్సిన అవసరం ఉంది.

వీటికి మెంబర్సును, సంఘ అధ్యక్షులను పెట్టారు. నూతనంగా పెట్టారు కాబట్టి కొన్ని లోపాలుంటాయి. ఈ డబ్బు దుర్వినియోగం కాకుండా పకడ్బందీగా వుండేలా రూల్సును ఏర్పాటు చేయాలి. అదేవిధంగా గ్రామసభలు ఉన్నట్లే రైతు సభను కూడా ఆ ఆయకట్టు కింద, లేదా కాలువ కింద వుండే రైతులందరితో పెట్టి, ఏవి రిపేర్లు చేసుకోవాలో వారె సమీక్ష చెసుకునేలా ఆలోచించవలసిన అవసరం వుంది.

అదేవిధంగా పంచాయతీరాజ్ కుంటలకు కూడా యిదే మాదిరిగా ఏర్పాటు చేసి నిధులు యిస్తారా? ఇలా ఏకగ్రీవంగా యిచ్చిన వాటికి, మిగతా వాటికి యిచ్చే రూ. 50 వేలు, 30 వేలు ప్రతి సంవత్సరం యిస్తారా? ఈ ఒక్క సంవత్సరమేనా?

మన రాష్ట్రంలో 200 లకు పైగా లిఫ్టు యిరిగేషను స్కీమ్సు వున్నాయి. రైతులే దీనిని నిర్వహించుకోవాలనే ఆలోచనతో ప్రభుత్వం ఆ బాధ్యతను అప్పగిస్తే మరి యిప్పటికే ఆ స్కీములన్నీ పని చెయకుండా మూలపడి వున్నాయి. కరెంటు బిల్లులు కట్టలేక, మరమ్మత్తులు చేసుకోలేక, ట్రాన్సుఫార్మర్‌లు రిపేరు చేసుకోలేక మూలపడి వున్నాయి. మరి అక్కడ కూడా నీటి తిరువా సంఘాలు ఏర్పాటు చేసి డబ్బు యిస్తారా? వీటిని కొనసాగించ డానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా? ఇది కూడా రైతులకు సంబంధించిందె కాబట్టి ప్రభుత్వం దీని పైన కూడా శ్రార్ధ్ర చేయాలి.

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు):– అధ్యక్షా, ఈ వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ ఏర్పాటు చేయడం అనేది చాలా విప్లవాత్మకమైన నిర్ణయమని మనవి చేస్తున్నాను. దీనివల్ల రైతులకు మేలు జరుగుతుంది. దీనికి ముఖ్యమంత్రిగారిని అభినందించవలసివుంది. యునానిమస్‌గా ఎన్నికైన సంఘాలకు రూ. 50 వేలు యిచ్చారు. మిగిలిన వాటికి రూ. 30 వెలు యిచ్చారు. వీటిలో ఒకరు లేక యిద్దరు మెంబర్ల ఎన్నికలు జరగకపోతే ఆ సంఘాలకు ఒక్క రూపాయి కూడా రాలేదు. దయచేసి, అటువంటి వాటర్ యూజర్స్ అసోసియేషన్సుకు యివ్వవలసిన రూ. 30 వేలు యివ్వవలసిందిగా ఉత్తర్వులు యివ్వాలని కోరుతున్నాను.

రెండవ విషయం, వాటర్ యూజర్సు అసోసియేషన్సుకు సంబంధించిన అధికారులు బాధ్యతాయుతంగా వుండేలా ఏర్పాటు చేయాల్సిన అవసరం వుంది. ఈ అసోసియేషను పరిధిలో ఏ చిన్న పని వచ్చినప్పటికి అధికారులు ఒకటే చెబుతున్నారు. మీకు సంఘాలు ఏర్పాటయ్యాయి. మాకు ఎటువంటి పనీ లేదు. మీ సంఘం ప్రెసిడెంటుగారే చేయాలి; మీరు వెళ్లి ఆయనను అడగండి అని వారు చెబుతున్నారు. అక్కడ వున్న అధికారుల మీద గాని, లష్కర్ల మీద గాని ఆ సంఘాల అధ్యక్షులకు ఎటువంటి అధికారమూ లేకపోవడం వల్ల వారి మాట వినే పరిస్థితి లేదు. క్రిందిస్థాయి అధికారులు వారి మాట వినడం లేదు. కాబట్టి ఈ వాటర్ యూజర్స్ అసోసియేషను అధ్యక్షులకు ఖచ్చితమైన అధికారాలను బదలాయించాల్సిన అవసరం వుంది. అందుకు ఖచ్చితమైన ఉత్తర్వులు యివ్వవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

ఈవేళ ఈ సంఘాల అధ్యక్షులు కాల్వలకు గండ్లు పడితే చేయిస్తున్నారు. దాదాపు రూ. 106 కోట్లతో, 3 నెలల కాలంలో ప్రభుత్వం చేయాలని నిర్దిష్టమైన నిర్ణయంతో ముందుకుపోతున్న సమయంలో, ఆర్థిక భారంతో వున్న ఈ సంఘాల అధ్యక్షులకు ఆర్థికంగా పరిపుష్టం చేయడానికి వారికి అడ్వాన్సులు యిచ్చే పరిస్థితి వుందా? దయచేసి వివరించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. శేషగిరిరావు (బాపట్ల) :– అధ్యక్షా, ఒక చిన్న విన్నపం. ముఖ్యమంత్రిగారు దళారీల బాధనుంచి తప్పించడం కోసం, రైతుల వాటర్‌సెస్సును వారి ద్వారా ఖర్చు పెట్టడానికి ఉద్దేశించినది యిది. ఇది ఒక గ్రాంటూ కాదు, ఎయిడ్ కాదు. అయితే నేను ఒక చిన్న క్లారిఫికేషను అడుగుతున్నాను. మీరు రైతులకు నీళ్లిస్తున్నారు. అందుకు రైతులు పన్ను కడుతున్నారు. అయితే గత సంవత్సరం మనం వాటర్ సెస్సు కింద ఎంత కలెక్టు చేశాము. మీరు చూపించినట్లు గవర్నమెంటు ఆఫ్ ఇండియా రూ.32 కోట్లు యిచ్చారు. మీరు రూ. 40 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. వాటర్ సెస్సు ద్వారా రావలసిన డబ్బు, మిగిలినది గత సంవత్సరంలో ఖర్చు పెట్టనిది కూడా వుంటుంది. మరి ఈ స్కీము చాలా మంచి స్కీము. రైతులకు అవసరమైనది. కాని వర్కింగులోకి వచ్చేసరికి చాలా యిబ్బందులున్నాయి. అవి కాస్తాకూస్తా కావు. ఆఫీసర్సు కోఆపరేట్ చేయడం లేదు. వాటర్ యూజర్స్ అసోసియేషన్సును అడగమని చెబుతున్నారు. ఎవరికి డబ్బు అవసరమో తెలియదు. అన్ని సంఘాలకు 30 వేలో 50 వేలో యిచ్చారు. కొంతమంది బ్యాంకులలో వేసుకున్నారు. కొంతమంది చేసిన పనికి 5 శాతం డబ్బు కూడా సరిపోని పరిస్థితి వుంది. స్కీము సక్సెస్ కావాలంటే ప్రాక్టికల్‌గా ఉన్న యిబ్బందులు గుర్తుంచుకోవాలి. లేకపోతే అనర్థకం అవుతుంది.

రెండవది, రూ. 80, రూ. 240 వాటర్ సెస్సు కడుతున్నాము. సంతోషం. అయితే కాల్వలు త్రవ్వే సీజను వచ్చింది. ఈ ఏప్రిల్, మే నెలల్లో ఆ పని కాకపోతే ఈ సంవత్సరం కూడా గత సంవత్సరం లాగా పంటలు సర్వనాశనం అయిపోయే పరిస్థితి వుంది. మీరు యిప్పటివరకూ డబ్బు రిలీజు చేయలేదు. చేయకపోగా గత సంవత్సరం బకాయిలు వున్నాయి. గత సంవత్సరం ఈ వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఖర్చు చేయాల్సినవి యింకా

మీరు ఎంత పే చేయాల్సిన అవసరం వుంది? నేను వేరే ఉద్దేశంలో అడగటం లేదు. వాళ్ల దగ్గర డబ్బులేని పరిస్థితులలో వాళ్ల కాంట్రాక్టర్లుకు అమ్మిన ఉదంతాలున్నాయి పర్పస్ దీని వల్ల డిఫీట్ అవుతుంది ముఖ్యమంత్రిగారు మంచి ఉద్దేశంతో స్టార్టు చేశారు. వాళ్ల దగ్గర డబ్బు లెక కాంట్రాక్టర్లుకు దాఖలు చేస్తే, వాళ్లు కుమ్మక్కు అయ్యి స్కీము నాశనం అవుతుంది మళ్లీ జన్మభూమిలో 30 శాతం 50 శాతం పెట్టి రూ 80, రూ 240 సెస్సుతో మళ్లీ కాల్వలకు డబ్బు కట్టాల్సిరావడం న్యాయం కాదు కాల్వలు త్రవ్వే దానిలో నీళ్లు యివ్వడానికి 30 శాతం 50 శాతం అని పెట్టి జన్మభూమి కార్యక్రమంలో పెట్టవద్దని మనవిచేస్తున్నాను.

పది వేల ఎకరాలున్న ఈ అసోసియేషనులో ఎకరానికి రూ. 100 చొప్పున లెక్కకడితే రూ 10 లక్షలు రావాలి రూ 30 వేలు 50 వేలు యిచ్చి వాటర్ యూజర్సు అసోసియేషను సక్సెస్ కావాలంటే ఎట్లా సక్సెస్ అవుతుంది? ప్రాక్టికల్‌గా అనుభవం ఉన్న వాళ్లు కాబట్టి జరుగుతున్న విధానాన్ని సమీక్షించవలసిన అవసరం వుంది.

1·50 మ· శ్రీ కాగిత వెంకట రావు - అధ్యక్షా, మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి మనవిచేసేది చిన్న కాలువలను కూడా జన్మభూమిలో లింకప్ చేస్తూ రూ 25 కోట్లు ఇచ్చామని తెలిపారు దీనికి రైతులందరూ జన్మభూమిలో లింకప్ చేయవద్దని కోరుతున్నారు దీనిని సూచనగా వారి దృష్టికి తెస్తున్నాను. అవకాశం ఉంటే దీనిని సవరించాలని కోరుతున్నాను.. మేజర్ డ్రెయిన్సు, మీడియం డ్రెయిన్సు, మేజర్ కెనాల్స్ జన్మభూమిలో లింకప్ చేశారు వాటర్ యూజర్స్ కమిటీలు 3, 4 కలిసి వున్నాయి. ఆ ప్రాంతంలో పని చేయాలంటే ఇబ్బందికరంగా ఉంది. దీనిపైకూడా ఒక నిర్ణయం తీసుకోవాలని తమ ద్వారా ముఖ్యమంత్రిగారికి సూచన చేస్తున్నాను. కెనాల్స్ మెయిన్‌టెనెన్స్‌కు సంబంధించి కూడా ఆయకట్టుదారులకు ఏదో ఒక నిర్ణయం చేసి సంవత్సరానికి ఇంత అని ఇస్తే దానికి కావలసిన రిపేర్లు వారు చేసుకోడానికి అవకాశం ఉంటుంది. దీనిపై కూడా ఒక నిర్ణయం తీసుకొని వాటర్ యూజర్స్ కమిటీ ద్వారా ఇవ్వాలని సూచిస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ టి పండరి (బుక్కాల):- స్పీకర్ సర్, చెరువుల సంఘాలకు అధ్యక్షులను పెట్టారు. రిపేర్లు వస్తే వారే చేయాలని అంటున్నారు. దీనిలో పెరిగే చేపలపై ఎవరి అజమాయిషీ ఉంటుంది? అధ్యక్షులకు ఉంటుందా లేక సంఘానికి ఉంటుందా తెలపాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. కాశిరెడ్డి (కనిగిరి):- అధ్యక్షా, భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని విధంగా ఒక నూతన ప్రక్రియ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారు నీటి వినియోగ దారుల సంఘాల ద్వారా చెరువులను అభివృద్ధి చేసే నాంది పలికారు. ఈ రోజు ముఖ్య మంత్రిగారు ఇచ్చిన వివరణ వల్ల రైతాంగం యొక్క జీవితాలలో ఆశలు చిగురిస్తున్నవి. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రైతులు కాలువలు పూడికలు తీసుకొని, గట్లు పోసుకొని చేసుకొంటే కంట్రాక్టర్లు, ఇంజనీర్లు బిల్స్ చేసుకొన్న సంఘటన ఉంది. నా

నియోజకవర్గంలో 1979లో రిజర్వాయరు కన్‌స్ట్రక్షన్ చేస్తే, స్టైక్లోన్ వస్తే ఇంజనీర్లు ఇంటర్లో పడుకొంటే, కంట్రాక్టర్లు లైన్లు తేశారు. ఫలితంగా ఈ రోజు వరకు 1000 ఎకరాలకు కూడా పారకం కావడంలేదు. ఇటువంటి చెరువులు బాగుచేసుకోడానికి, వారు వాటిని చక్కగా అభివృద్ధి చేసుకోడానికి ఇది చాలా మంచి పథకం. 1996 లో నా నియోజక వర్గంలో ఫ్లడ్స్ వచ్చి 20 చెరువులు తెగిపోయిన పరిస్థితి ఉంది. చాలా మేజర్ డ్యామేజెస్ జరిగాయి. ఇటువంటి నీటి సంఘాల ద్వారా ఆ బ్రీచెస్ క్లోజ్ చేసేదానికి నిధులు మంజూరు చెస్తే పేద రైతాంగం పొలాలు బాగుచేసుకోడానికి పంటలు పండించుకోడానికి అవకాశం ఉంటుంది. ఇప్పటికే 2 పంటలు పోయాయి. చివరిగా బ్రహ్మాండమయిన ఈ పథకాన్ని ప్రవేశ పెట్టినందుకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, సభ్యులందరికీ కేవలం ఈ నోటు మాత్రమే కాకుండా రూల్స్ రెగ్యులేషన్స్‌ను నేను స్పష్టంగా చెప్పడం జరిగింది. ది ఆంధ్రప్రదేశ్ ఫార్మర్స్ మేనేజ్‌మెంట్ ఆఫ్ ఇరిగేషన్ సిస్టం యాక్ట్, యాక్ట్ 11 ఆఫ్ 1997 దాని క్రింద రూల్స్ కాంప్రహెన్సివ్ బుక్ ఉంది. ఇందులో డిటెయిల్డ్‌గా రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఉన్నాయి. వాటర్ యూజర్స్ అసోసియేషన్‌కు ఇచ్చాను. కాాలంటే ఎంఎల్‌ఏలకు కూడా ఒక కాపి ఇస్తాను. ఎక్కడయినా మీరు గైడ్ చేయాల్సివస్తే ఉపయోగించుకోవచ్చు అని తెలియజేస్తున్నాను. ఈ బిల్ తేవడంలో ముఖ్యోద్దేశం ప్రస్తుతం రాష్ట్రంలో ఎస్టిమేట్ ఆయకట్టు 1 కోటి 6 లక్షల 47 ఎకరాలు ఉంది. ఇంతవరకు డెవలప్ చేసింది 87 లక్షల 44 ఎకరాలు. గ్యాప్ చూస్తే 19 లక్షలు ఉంది. దీనికి కారణం టైల్‌ఎండ్‌కు కాలువలు లేకపోవచ్చు, ఇంకా కారణాలు ఉండవచ్చు. వీటిని ఇరిగేట్ చేయ డానికి మనం ప్రయత్నం చేస్తున్నాం. ఈ డిస్కషన్ జరిగేప్పుడు కొన్ని అనుమానాలు చెప్పారు. దీనికి జీ.వో. క్లియర్‌గా వుంది. ఫస్ట్ సింగిల్ వెట్ క్రాప్ క్యాటగిరీ 1 కు రూ. 200 వసూలు చేస్తున్నాము. క్యాటగిరీ 11 కు రూ. 100, సెకండ్, థర్డ్ వెట్ క్రాప్‌కు రూ. 150. ఫస్ట్‌క్రాప్ డ్రై క్యాటగరి 1 కి రూ. 100, 11 కు. రూ. 60 లు వసూలు చేస్తున్నాము. సెకండ్ అండ్ థర్డ్ డ్రైకి రూ. 100, అక్వా కల్చర్‌కు రూ. 500 వసూలు చేస్తున్నారు. చాలామంది మాట్లాడుతూ మొత్తం రైతులు డబ్బులు కట్టారు వాటర్ రేటు ఇవ్వలేదని మాట్లాడారు ఇది వాస్తవం కాదు. రూల్స్ ప్రకారం మనం కలక్ట్ చేసిన వాటర్ రెటు ఒక్క పైసా కూడా ఉంచుకోకుండా మొత్తం డబ్బులు వాటర్ యూజర్స్ అసోసియేషన్ ప్రైమరీస్థాయి పంచాయతీలకు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాము. ఇది ఆటోమ్యాటిక్‌గా జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం డిమాండ్ చూస్తే రూ. 115.9 లక్షలు రావాలి. ఇప్పటి వరకు రూ. 29.39 లక్షలు మాత్రమే వసూలయింది. ఇంకా 86.56 వసూలు కావాలి. ఎరియర్స్ బ్యాక్‌లాగ్ చూస్తే 152.26 రావాలి. ఈ సంవత్సరం రూ. 268.16 లక్షలు అవుతుంది. కలక్షన్ మొత్తం 22.7 లక్షలు చేశారు. ఇంకా బ్యాలెన్స్ 215.95 లక్షలు వసూలు చేయవలసి ఉంది. ఈ మొత్తం వాటర యూజర్స్ అసోసియేషన్‌కు పోతుందని తెలియజేస్తున్నాను. ఇటీవల ఈ అసోసియేషన్ పెట్టిన తరువాత ఎస్.ఆర్.ఎస్.పి.లో బాగా పనిచేశారు. ఇంతకు మునుపు రెవిన్యూ శాఖ ఆయకట్టు ఎస్టాబ్లిష్ రేటు వసూలు చేసేవారు. వారు 80 వేల ఎకరాలకు వసూలు

చేసివారు. ఈ అసోసియేషన్ పెట్టిన తరువాత అదనంగా 2 లక్షల 37 వేల ఎకరాలను ఎస్టాబ్లిష్ చేశారు. అంటే డిఫరెన్స్ చూస్తే 80 వేల నుండి 2 లక్షల 37 వేలకు వెళ్ళింది. 1 లక్ష 57 వేలు దీనివలన అసోసియేషన్‌కు డబ్బు వస్తుంది కాబట్టి ఇన్ని సంవత్సరాలు ఎవరయితే కట్టలేదో వారితో డబ్బులు కట్టించే పరిస్థితికి వచ్చారు. దీనివలన 1 లక్ష 6 వేల ఎకరాల రెవిన్యూ రాబడి పెరిగే అవకాశం ఉందని తెలియజేస్తున్నాను. కొన్ని పాయింట్లు రెయిజ్ చేశారు. వాటిలో కొన్ని ముఖ్యమయిన వాటిని క్లారిఫై చేస్తాను. సురేష్ రెడ్డిగారు మాట్లాడుతూ లోకల్‌బాడీలో ఎవరయితే వున్నారో వారినే మెంబర్స్‌గా పెట్టాలని అన్నారు. దానివలన కొన్ని నష్టాలు వచ్చే అవకాశం ఉంది.

2.00 మ. వీరినే స్వచ్ఛందంగా వారి పనులు చేసుకోమన్నాము, అధికారాలు ఇచ్చాము. ఎంప్లాయీస్‌ను వారి కంట్రోలులో పెట్టాము. నా ఉద్దేశ్యం పూర్తిగా వారి పనులు వారే చేసుకుంటే బాగుంటుంది.

అంతేకాకుండా ఈ రోజు వాటర్ యూజర్స్ అసోసియేషన్‌లు ఏమైతే పెట్టామో, డిస్ట్రిబ్యూషన్ స్థాయిలో ఎన్నికలు పెట్టాము. 137 కంప్లీట్ చేసాము. ప్రాజెక్టు స్థాయిలో కూడా ఎన్నికలు పెట్టి, వారు బాగా చేయగలిగితే వారికే అప్పజెబుతున్నాము. ఆ విధంగా హైరార్కీ ఎస్టాబ్లిష్ అవుతుంది.

ఈ రోజు జిల్లాలలో చూస్తే వాటర్ మేనేజ్‌మెంట్ ఎం.ఎల్.ఏ.లే చేస్తున్నారు. కమిటీల వారికే ఆ అధికారులు పోతాయి. ఏ క్రాప్ వెయ్యాలో, వాటర్ ఎంత వుందో, క్రాప్ ఎట్లా వెయ్యాలో అన్నీ పై నుంచి క్రిందకు వారే అరేన్జ్ చేసుకుంటారు.

నాగేశ్వరరావుగారు మాట్లాడినప్పుడు గవర్నమెంటు సూపర్‌విజన్ వుండాలని కోరారు. నేను చెప్పేది పూర్తి స్థాయిలో అధికారాలు వారికి ఇచ్చాము. మళ్ళీ అధికారాలను పెంచడం అంటే ఈ యాక్ట్ కాని, అసోసియేషన్లు కాని ఫెయిల్ అవుతాయి. ప్రతి 3 నెలలకు కంపల్సరీగా జనరల్ బాడీ మీటింగు వుండాలి. ఫార్మర్స్ అందరితో మీటింగ్ పెట్టాలి, మినిట్స్ రికార్డు చెయ్యాలి. ఏమేమి చేస్తారో మొత్తం చెప్పాలి. చెప్పిన తరువాత సంతకాలు తీసుకోవాలి. గవర్నమెంటు కూడా ప్రతి 3 నెలలకు అసోసియేషను యొక్క పనితీరును అబ్జర్వ్ చేసి ఒక వైట్ పేపర్ ప్రిపేర్ చేసి వారి ముందర చదివి వినిపిస్తాము.

అదేకాకుండా ఎగ్జిక్యూటివ్ మేనేజ్‌మెంట్ కమిటీ వుంది. ప్రతి టెరిటోరియల్ కాన్స్టిట్యుయెన్సీలో ఒక మెంబరు వస్తున్నారు. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ అంతా వీరే ఇస్తున్నారు. ఒక వాటర్ యూజర్స్ అసోసియేషన్‌లో 9 కాని, 6 కాని 12 మంది కాని వుంటే, ఆ 12 మంది కూర్చుని ఏ పని వుందో, ఎంత ఎస్టిమేషన్ వుందో చూసి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ అంతా వారే ఇస్తున్నారు. అయితే ఎస్టిమేట్స్ తయారు చేయడం మాత్రం కన్సెర్న్డ్ అధికారి చేస్తున్నారు. అతనికి పవర్స్ ఇచ్చి ఏ పనులు కావాలో వారికి ఆ పనులను ఇస్తే, ఎస్టిమేట్స్ వారు ఇస్తారు. అది కూడా టైమ్ బౌండ్ ప్రోగ్రామ్

పెడుతున్నాము. ఎవరైనా ఇవ్వకపోతే వారి మీద యాక్షన్ తీసుకుంటాము. ఒకసారి ఎస్టిమేషన్ వచ్చిన తరువాత అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ అంతా వారే ఇస్తారు. ఎగ్జిక్యూషన్ అంతా మేనేజ్‌మెంట్ కమిటీ వారే చేస్తారు.

జక్కా వెంకయ్యగారు మాట్లాడుతూ నేచురల్ కలామిటీస్ వచ్చినప్పుడు కాని, భారీగా వర్షాలు వచ్చినప్పుడు కాని అధికంగా నిధులను ఇవ్వమన్నారు. తప్పకుండా ఆ ప్రొవిజన్ పెట్టుకున్నాము. నిధులను ఇస్తున్నాము. ఇస్తాము కూడా. ఆ డబ్బు కూడా వాటర్ యూజర్స్ అసోసియేషన్ వారికే ఇచ్చి వారినే చెయ్యమంటాము.

ప్రతి ఒక్క ట్యాంకు యొక్క ప్రొటెక్షన్ రైతులే చేసుకోవాలి. ఇది వరకు మనం చూస్తున్నాము, ఆఫీసర్స్ సరిగా లేకుండా చెరువులు తెగిపోవడం మొత్తం అంతా పోయే పరిస్థితి వచ్చింది. రాబోయే రోజులలో ఆ విధంగా కాకుండా వాటర్ యూజర్స్ అసోసియేషనే ప్రొటెక్షన్ చేసుకోవాలి. అవసరమైతే అర్డర్‌లో, రాత్రిళ్ళు పోలీసు పెట్రోలింగ్ ఏ విధంగా పెడుతున్నామో, ఆ విధంగానే పెట్రోలింగు కూడా వారినే పెట్టుకోమని చెబుతాను.

పంచాయతీరాజ్ ట్యాంకుల గురించి చాలామంది ఆవేదన వెలిబుచ్చారు. ఈ రోజు రాష్ట్రం మొత్తం మీద వుండే ఇరిగేషన్ ట్యాంకులు – మైనర్ కాని, మేజర్ కాని, అన్నీ వాటర్ యూజర్స్ అసోసియేషన్‌కు వచ్చాయి. పంచాయితీరాక్‌వి మనం తీసుకోలేదు. ఎందుకంటే ఇవి కొన్ని లక్షలు వున్నాయి. ఇవన్నీ మనం చేయాలంటే, చేయడం కష్టమని ఆ విధంగా చేయడం జరిగింది.

ఇ.ఎ.ఎస్., జన్మభూమి నిధులున్నాయి. ఈ డబ్బులు ఖర్చుపెట్టి చేస్తాము. ఈ ఇరిగేషన్ ట్యాంకులు సెట్ అయితే తరువాత చూసుకోవచ్చు. అదేవిధంగా శ్రీనివాసరెడ్డిగారు కొన్ని విషయాలు చెప్పారు. టెయిల్–ఎండ్ ప్రాబ్లెమ్స్ కాని, ఆయకట్టు గ్యాప్స్ గురించి కాని చెప్పారు. వాటిని గురించి నేను ముందరే చెప్పడం జరిగింది. బౌండరీస్ చూస్తే ఎన్‌క్రోచ్‌మెంట్లు వస్తున్నాయి. మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు అన్నీ ఎన్‌క్రోచ్ చేస్తున్నారు, కాలువలు ఎన్‌క్రోచ్ చేస్తున్నారు. దీనిని కూడా సర్వే చేయించి నెక్స్ట్ ఇయర్‌లో ఇయర్ మార్క్ చేస్తాము. సిల్ట్ క్లియర్ చేయడానికి కూడా ఆర్థిక సహాయం చేస్తాము. అది కూడా వాటర్ యూజర్స్ అసోసియేషన్ ద్వారా ఎంత తక్కువ డబ్బులతో చేయగలిగితే అంత తక్కువ డబ్బులతో సిల్ట్ క్లియర్ చేయగలుగుతాము, ఆ అధికారం కూడా వారికే ఇస్తున్నాము.

ఈ రోజు డబ్బులు ఇస్తున్నామంటే అది మిస్ – యూజ్ చేయడానికి కాదు. అది సక్రమంగా ఖర్చు పెట్టుకోవాలి. ఎవరైనా ఖర్చు పెట్టకపోతే యాక్షన్ తీసుకునే అవకాశం వుంటుంది. అదేకాకుండా రీకాల్ మెథడ్ వుంటుంది. వాటర్ దేవుడు ఇచ్చిన వరప్రసాదం.

అది దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేయాలని, మాగ్జిమమ్ ఉపయోగించు కోవాలని ఈ సొసైటీలను పెట్టాము. ఆ విధంగా ప్రాజెక్ట్ లెవెల్‌లో కాని, డిస్ట్రిబ్యూషన్ లెవెల్‌లో కాని, వాటర్ యూజర్స్ అసోసియేషన్ లెవెల్‌లో కాని మీటర్లు పెడుతున్నాము. ఎంత వాటర్ ఇస్తున్నామో దానిని మెజర్ చేయమన్నాము. ఎవాపరేషన్ ఎంత పోతుందో అవన్నీ చూసుకుని, తగిన మెజర్స్ చేసుకుని రైతులలో ఒక అవగాహన తీసుకుని వస్తాము. ఈ కార్యక్రమం కూడా స్టార్ట్ చేసాము.

ఒక్క వాటర్ రేటులోనే కాకుండా ఇంకా కాలువ ప్రక్కన వుండే భూములలో చెట్లు పెట్టుకోమనడంలో చాలా మందికి అనుమానం వుంది. ఇప్పటికే చెట్లు వున్నాయి. ఆ చెట్ల రైట్స్ అన్నీ పేదవారు ఎవరైతే రైట్స్ కలిగి వున్నారో వారికే ఇస్తున్నాము. ఆ కట్టే డబ్బు వాటర్ యూజర్స్ అసోసియేషను వారికే కడతారు. మిగిలిన ఖాళీ భూమంతా చెట్లు వేసుకునే అవకాశం వాటర్ యూజర్స్ అసోసియేషన్ వారికే ఇస్తున్నాము. వచ్చే ఆదాయం అంతా వారికే వస్తుంది.

ఈ రోజు రాష్ట్రంలో ఎక్కడైతే మైనర్ ఇరిగేషన్, ఇంకా ఇతర ఇరిగేషన్ సోర్సెస్ వున్నాయో ఎక్కడ చేపలు వేసుకుంటామంటే, ఫిషర్‌మెన్‌ను డిస్టర్బ్ చేయడం లేదు. ఆ అధికారం వారికే వుంటుంది. ప్రొసీజర్ ప్రకారం వారే చేస్తారు. పంచాయతీలకు వుండే అధికారాన్ని తీసి వాటర్ యూజర్స్ అసోసియేషన్ వారికే ఇస్తున్నాము. ఫిషర్‌మెన్‌కు వుండే అధికారం వారికే ఉంటుంది. ఎక్కడైతే ఫిషర్‌మెన్ లేరో అక్కడ మాత్రం వీరికి అధికారం ఇచ్చి వారినే అభివృద్ధి చేసుకోమన్నాము. ఆ డబ్బులు కూడా వారికే వస్తాయి.

రామకృష్ణగారు మాట్లాడుతూ మైనర్ ఇరిగేషన్‌లో రూ. 1,000 కోట్లు అడిగారు. లక్షల గ్రామాలున్నాయని అన్నారు. లక్షలు లేవు కాని వేల గ్రామాలున్నాయి. వేల కోట్ల రూపాయలు అడుగుతున్నారు. ఈ రోజు మనమందరమూ మైనర్ ఇరిగేషన్‌కు ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం వుంది. మనం ఇప్పుడు రూ. 400.00 కోట్ల ప్రాజెక్ట్ తయారు చేసాము. అదేవిధంగా ఎక్స్‌టర్నల్ ఎయిడ్‌తో ప్రాజెక్ట్ చేస్తున్నాము. అది కూడా వస్తే మైనర్ ఇరిగేషన్ పూర్తవుతుంది.

రాష్ట్రంలో చాలా మంది పెర్కొలేషన్ ట్యాంకులుగా కన్వర్ట్ చేయమంటున్నారు. కొన్ని జిల్లాలలో నీళ్ళు వస్తున్నాయి, మధ్యలో నీళ్ళు వెళ్ళిపోతున్నాయి, పెర్కొలేషన్ ట్యాంకులుగా కన్వర్ట్ చేస్తే బాగుంటుందని అన్నారు. ఫార్మర్స్ ఒప్పుకుంటే, ఆ జిల్లాలలో వుండే ఎం.ఐ. ట్యాంకులు, చిన్న చిన్న ట్యాంకులు అన్నీ పెర్కొలేషన్ ట్యాంకుల క్రింద కన్వర్ట్ చేస్తాము. ఈ రోజు రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు అన్ని జిల్లాలలో జరుగు తున్నాయి. 10,000 స్ట్రక్చర్స్‌ను చిన్న చిన్న సోర్సెస్ క్రింద డెవలప్ చేస్తున్నాము. రూ. 100.00 కోట్లు ఖర్చు పెడుతున్నాము, రేపు వర్షాకాలం ముందే ఇవన్నీ కన్వర్ట్ అవుతాయి.

ఈ రోజు దయాకరరెడ్డిగారు చెప్పారు, మనీ అంతా మిస్-యూజ్ అవుతుందని, జాగ్రత్తలు తీసుకోమని. నేను క్లియర్‌గా చెప్పాను. మేనేజ్‌మెంట్ కమిటీ మొత్తం శాంక్షన్ చేస్తారు. టెక్నికల్ కమిటీ కూడా అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇస్తుంది. అదేవిధంగా జనరల్ బాడీలో పెడతారు. అప్పటికి ఎవరైనా మిస్ యూజ్ చేస్తే రెవిన్యూ రికవరి వుంది, రెవిన్యూ రికవరి చెస్తాము. ప్రాసిక్యూషన్ వుంటుంది. ఎవ్వరినీ ఒదిలిపెట్టే సమస్య లేదు.

కొంతమంది ఇన్నోసెంట్ ఫార్మర్స్ వున్నారు, ట్రైనింగు పెట్టమని, డబ్బులు దుర్వినియోగం కాకూడదని లక్ష్మీపార్వతిగారు చెప్పారు. కాన్‌స్టెంట్‌గా ట్రైనింగు ప్రోగ్రామ్ పెడుతున్నాము. 15 రోజులకు ఒకసారి ఇంటరాక్టు అవుతున్నాము. ఏమేమి సమస్యలున్నాయో చూసి ఎక్కడికక్కడ పరిష్కారం చేయడం కోసం అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నాము.

బద్దం బాల్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఆఫీసులు వుంటాయా అని అడిగారు. ఆఫీసులు తప్పకుండా వుంటాయి. ఉద్యోగ వ్యవస్థ మాదిరిగా కొన్ని వేల మంది కాకుండా స్కెలిటిన స్టాఫ్ వుంటారు. కొంతమంది స్టాఫ్ వుండి వారే మేనెజ్ చేసుకుంటారు. ఇప్పుడు వుండె అధికార యంత్రాంగం ఏ స్థాయిలో వుంటే ఆ స్థాయిలో వారి కంట్రోలులో పెడతాము.

ప్రాజెక్టు లెవెల్‌లో కాని, డిస్ట్రిబ్యూషన్ లెవెల్‌లో కాని వాటర యూజర్స్ అసోసియేషన్‌లు పెడతాము. అదేమాదిరిగా పెద్దిరెడ్డిగారు ఇ.ఎ.ఎస్., ట్రైనింగ్ ప్రోగ్రామ్ కావాలని చెప్పారు. అది కూడా పెడుతున్నాము. పురుషోత్తమరావుగారు మాట్లాడుతూ ట్రైబల్ ఏరియాలలో ఎన్నికలు జరగలేదు. దీనికి ఏమి చేస్తారని అడిగారు. ఆయకట్టుదారులు, అక్కడుంటే రైతులందరితో ఒక కమిటీ వేసి ఆ కమిటీకి అధికారాలను ఇస్తున్నాము. వారికే డబ్బులను ఇస్తున్నాము, వారే ఆ డబ్బులను ఖర్చు పెడతారు.

మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల గురించి ఇంకా కొన్ని చిన్న విషయాలను అడిగారు. అదేమాదిరిగా ఇంకా కొంతమంది డబ్బులు ఎక్కువ కావాలని అడిగారు. డబ్బులు ఎక్కువగా కావాలంటే, మొదటిసారిగా రూ. 200 కోట్లు ఇచ్చాము. అవి బ్యాంకులో వేసుకున్నారని చెబుతున్నాను. నేను మీ ద్వారా రాష్ట్రంలో వుండే వాటర్ యూజర్స్ అసోసియేషన్స్‌కు విజ్ఞప్తి చేస్తున్నాను. ఎవరు డబ్బులను బ్యాంకులలో వేసుకున్నా ఒదిలిపెట్టే సమస్య లేదు. ఒకవేళ బ్యాంకులలో డబ్బులు పెట్టుకుంటే వారికి ఫర్దర్‌గా డబ్బులను రిలీజ్ చేసే సమస్య
2.10 మ. లేదు. మూడు నెలల్లో రూ. 200 కోట్లు ఖర్చు పెట్టాలి. అవసరమయితే ఇంకా స్ట్రక్చర్ డెవలప్ చేయడానికి, స్లూయిస్, మేజర్ వర్క్సు ఉన్నట్లయితే వాటికి ఎస్టిమేట్స్ తయారు చేసి ఫర్దర్‌గా డబ్బులు ఇవ్వడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

నరేంద్రగారు మాట్లాడుతూ ఎలక్షన్స్ గురించి అన్నారు. ఒకటి, రెండుచోట్ల డబ్బులు ఇవ్వలేదని అన్నారు. అది కరెక్టు కాదు. మొదట అనుకున్నాము. తరువాత

రూ. 50,000/- రిలీజు చేశాము. ఆ విధంగా ఒకటి రెండు టెరిటోరియల్ కాన్స్టిట్యుయన్సీస్ ఎలక్షన్స్ జరగలేకున్నా మొత్తం ఫండ్స్ రిలీజు చేశామని చెబుతున్నాను. డబ్బులు ఎప్పుడు రిలీజు చేస్తారు, సమస్యలు ఉంటాయని అడిగారు. 50 శాతం రిబేటు రిలీజు చేస్తున్నాము. వారికి పని పూర్తిగా అయితే మిగిలిన 50 శాతం ఇస్తాము. అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ ఇచ్చుకోవచ్చు.

ప్రతి 15 రోజులకు ఒకసారి జిల్లాలో ఉండే వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ అన్నీ కూడ కలెక్టర్ వద్ద సమావేశం పెడుతున్నాము. సమస్యలు ఉంటే అవన్నీ పరిష్కారం చేస్తాము. జన్మభూమిని లింక్ చేయవద్దని కాగిత వెంకట్రావుగారు అన్నారు. ఇందులో జన్మభూమిని లింక్ చేయడం లేదు. ఫార్మర్స్‌కి సర్వాధికారాలు ఇస్తున్నాము. ఎంత పని చేసుకుంటే అంత అవకాశం ఉంటుంది. అయితే ఈ డబ్బులు సద్వినియోగం చేసుకోకపోతే రేపు రాబోయే ఇన్సెంటివ్స్ ఇవ్వడంలో ఆలోచిస్తామని తెలియజేస్తున్నాను.

ఈ విధంగా మొత్తం అందరూ చెప్పిన పాయింట్స్‌కి క్లారిఫికేషన్ ఇవ్వడం జరిగింది. రోజు రోజుకూ ఇంకిపోతున్న భూగర్భ జలాల విషయం లక్ష్మీపార్వతిగారు మాట్లాడారు. ఇందుకుగాను వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ చేయాలని అనుకుంటున్నాము. ప్రతి సంవత్సరం 10 శాతం పూర్తి చేసి రాబోయే 10 సంవత్సరాలలో 4,000 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి రాష్ట్రం మొత్తం కవర్ చేయాలని అనుకొన్నాము. అలా అయితే గ్రౌండ్ వాటర్ ప్రాబ్లమ్, కరువు కాటకాలు ఉండవు. ఆ స్కీమ్ సెపరేట్‌గా ఉంది. స్టేట్‌మెంట్ అతి త్వరలో ఇస్తాను అని తెలియజేస్తున్నాను. ఇది ఒక వినూత్నమయిన పథకం. మూడు నెలలకు ఒకసారి మేము రెవ్యూ చేసుకుంటున్నాము. ప్రతి 15 రోజులకు ఆలోచిస్తున్నాము. ఫీడ్‌బ్యాక్ బాగా తీసుకుంటూ ఇన్‌వాల్వ్ అవ్వండి. దీనిని ఒక మంచి కార్యక్రమంగా తయారు చేద్దాము. ఈ విధంగా మళ్లీ సమావేశంలో అయినా, ఏమయినా సమస్యలు ఉంటే అవన్నీ చెబితే పరిష్కారం చేస్తామని తెలియజేస్తున్నాను. రైతుల కోసం పెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

## ప్రకటన :
## లేబర్ పద్దుల గురించి

Chairman:- I am to announce to the House that the Labour and Industries group of Demands fixed on 4th April will be taken up on 15th April along with Irrigation group Demands. Discussion on Revenue group and Medical and Health group will be continued on 4th April, 1998.

## సభా సమక్షంలో పెట్టిన పత్రములు

Chairman:- All the papers are deemed to have been placed on the Table of the House.

A copy of the Report of the decisions of the Business Advisory Committee taken at its meeting held on 1st April, 1998.

Chairman:- Now the House is adjourned to meet again at 9.00 a.m. tomorrow.

(Then the House adjourned at 2.12 p.m. to meet again at 9.00 a.m. on Friday, the 3rd April, 1998.)

*Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad.*